కవిరాజ్ ఎన్. ఎన్. సేన్‌వారి
బసంతకుసుమాకర రస
యూ త్రిశ్యానాను. వాతజ్వర సంబంధమైన వ్యాధులను నశింపచేయును.
కవిరాజ్ ఎన్. ఎన్. సేన్ & కంపెనీ,
ప్రైవేట్ లిమిటెడ్.
19/1, & 19, లోయర్ చిత్పూర్ రోడ్డు, కలకత్తా - 1.

Regd. No. M 1118

సంపుటం 46 సంచిక 222

ఆంధ్రపత్రిక

FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO

THE ANDHRA PATRIKA - MADRAS

బుధవారం 11-11-1959

6 పుటలు 7 నయాపైసలు

RESEARCH CHEMICAL LABORATORIES MADRAS-4 BANGALORE
ఐరిస్ సిరాలు
చాలా ఖరీదు కలములకు చాలా మంచివి
రిసర్చ్ కెమికల్ లేబరేటరీస్, మద్రాసు-4, బెంగుళూరు.

చైనా దురాక్రమణను సహించనివిధంగా సరిహద్దు సంఘర్షణల నివారణ

చౌ ఎన్ లై రాజీ ప్రతిపాదనపై కాంగ్రెస్ అధిష్ఠానవర్గ తీర్మానం

భారతప్రభుత్వం అనుసరిస్తున్న విధానానికి కార్యవర్గ సంపూర్ణామోదం

న్యూఢిల్లీ, నవంబరు 10: చైనా భారతదేశాల సరిహద్దు వివాదం విషయంలో భారతప్రభుత్వం అనుసరించ నిశ్చయించిన విధానాలను, "ఈ పరిస్థితిని ఎదుర్కొనడానికి జరుగుతున్న చర్యలను" కాంగ్రెసు అధిష్ఠానవర్గం నేడు 'హృదయ పూర్వకంగా' బలపరిచినది.

కాంగ్రెసు కార్యనిర్వాహక వర్గం నేడు ఇక్కడ సమావేశమై భారత ప్రధాని శ్రీ నెహ్రూకు చైనా ప్రధాని శ్రీ చౌ ఎన్ లై జనవరి పంపిన లేఖను పరిశీలించినది. ఈ సందర్భంలో కార్యవర్గం ఆమోదించిన తీర్మానంలో "సరిహద్దు సంఘర్షణలను నిరోధించడానికి తగిన చర్యలను జరపాలని అయితే అలాంటి చర్యలవల్ల భారతదేశపు అఖండత్వానికి భంగం కలగరాదని, ఏవిధంగాను దురాక్రమణాన్ని అంగీకరించినట్లు కాకూడ"దని ఉన్నది.

"అగ్రరాజ్య కూటములలోకాని, ఏదికసంధి సంపలలోకాని చేరకుండా వుండడం భారతదేశం విధానానికి పట్టుగొమ్మ అయిన ప్రధాన సిద్ధాంతం. కార్యవర్గం ఈ విధానాన్ని సంపూర్ణంగా ఆమోదించి బలపరుచుతున్నట్లు స్పష్టపరచ గోరుతు" కూడా తీర్మానంలో ఉన్నది.

"ప్రపంచదేశాలు అన్నిటితోను, ముఖ్యంగా ఇరుగుపొరుగు దేశాలతోను శాంతియుతమైన సంబంధాలు నెలకొల్పడం, వివాదగ్రస్తమైన వ్యవహారాలు అన్నిటిని రాయబారాలద్వారా శాంతియుతమైన పద్ధతుల ద్వారా పరిష్కరించుకోవడం భారతప్రభుత్వ విధానమై ఉన్నది. ఈ విధానంపట్ల విశ్వాసం ఉన్న"దని కార్యవర్గం పునరుద్ఘాటించినది.

కార్యవర్గ తీర్మానంలో ఇలా ఉంది.

అన్ని దేశాలతోనూ, ముఖ్యంగా పొరుగుదేశాలతో శాంతియుతమైన సంబంధాలు కలిగి ఉండటం, ఏవైనా తగాదాలు వస్తే సామరస్య పద్ధతులలో పరిష్కరించుకోవడం భారతప్రభుత్వం దృఢవిధానమై ఉంది. అయితే సుస్థిరమైన తనసరిహద్దులపై గురాక్రమణ జరిగితే ప్రభుత్వంగాని ప్రజలుగాని సహించరు. భారత ప్రాదేశిక సుస్థిరతకాపాడుకోడానికి విధిగా సమస్త చర్యలు తీసుకోవలసి ఉంటుంది. భారతదేశరక్షణ కేవలం సైనికబలంపైనా, ఆర్థిక సమీకృతిపైనా ప్రజలపైనే ఎక్కువగా ఆధారపడి ఉంటుంది."

భారతదేశ సుస్థిరతకు స్వాతంత్ర్యానికి ఉపద్రవం కలిగే సమయంలో ప్రజా విభేదాలు విస్మరించి ఎప్పటికన్నా ఎక్కువ సమైక్యతతో వ్యవహరించాలి ఇప్పుడేర్పడిన పరిస్థితిని కృతనిశ్చయంతో ఐకమత్యంతో, ధైర్యంగా ఎదుర్కొనవలసి ప్రజలకు కార్యవర్గం విజ్ఞప్తిచేస్తుంది.

శ్రీ నెహ్రూ వివరణ

న్యూఢిల్లీ, నవంబరు 9: అఖిల భారత కాంగ్రెస్ కార్యవర్గం నేటి సమావేశంలోదాదాపు రెండున్నర గంటలసేపు చైనా ప్రధాని చౌ-ఎన్-లై వ్రాసిన క్రొత్త లేఖను గురించి చర్చ జరిపింది.

చైనా ప్రధాని వ్రాసిన లేఖ ఆశాజనకంగా లేదు కాని అయిన చెప్పినట్లుగా సరిహద్దులలో సైన్యాల ఉపసంహరణ విషయం సంబంధించిన చిక్కులు కొన్ని వున్నాయని. సైనికనిష్పత్తులు వానిని జాగ్రత్తగా పరిశీలించవలసి వుంటుందని ప్రధాని శ్రీ నెహ్రూ కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులకు చెప్పినట్లుగా అభిజ్ఞవర్గాలద్వారా తెలుస్తున్నది.

సరిహద్దులలో పన్నెండున్నర మైళ్ళకు ఉభయుల సైన్యాలను ఉపసంహరించాలనే ప్రతిపాదన, సరిహద్దులలోని భౌగోళిక, సైనిక పరిస్థితుల దృష్ట్యా చైనాకు అనుకూలమైనదిగా వున్నా, భారతదేశానికి అలాంటి అనుకూలం కూడా లేదన్నారట, వినికోడు పరిపాలనా సంబంధమైన చిక్కులు కూడా భారత ప్రభుత్వానికి వుండవచ్చునని శ్రీ నెహ్రూ సూచించారట.

ఉభయదేశాల ప్రధానులు సమావేశం కావాలనే సూచన మీద శ్రీ నెహ్రూ ఎలాంటి అభిప్రాయాన్ని ప్రకటించలేదని అభిజ్ఞవర్గాల ద్వారా తెలుస్తున్నది. వివాదాంశాలన్నింటిని ముందుగా సైనిక సాయిలోను పరిపాలనా పరమైన దృష్ట్యా అధికారుల స్థాయిలోను జాగ్రత్తగా పరిశీలింపజేయవలసి వుంటుందని మాత్రం అన్నారట.

(5 వ పేజీ చూడుడు)



నల్గొండజిల్లా తుప్పట్లలో ఈ నెల 7 వ తేదిన హైదరాబాద్ ముఖ్యమంత్రి శ్రీ జగజీవనరామ్ అస్పృశ్యత నివారణ సభలకు ప్రారంభోత్సవం జరిపారు.

బట్టల మిల్లులు

ఆధునికం చేయడానికి ప్రభుత్వ సన్నాహం

కోయంబత్తూరు, నవంబరు 10: దేశములో బట్టల పరిశ్రమను సంపూర్ణంగా ఆధునికం చేయడానికి భారత ప్రభుత్వం ప్లానులు తయారు చేస్తున్నదని పరిశ్రమల శాఖలో మంత్రి శ్రీ మనుభాయ్ షా నేడిక్కడ చెప్పారు.

ఆంధ్ర యువజన సంక్షేమ మండలి

విద్యామంత్రి అధ్యక్షతన ఏర్పాటు

హైదరాబాద్, నవంబరు 10: ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం విద్యామంత్రి అధ్యక్షుడుగా 'ఆంధ్ర ప్రదేశ్ యువజన సంక్షేమ మండలిని, ఉన్నత పాఠశాలలకు 'యువజన సంక్షేమ సంఘాన్ని' ఏర్పాటు చేశారు.

రాజధాని నగరంలోను, ప్రధానమైన విద్యా కేంద్రాలలోనూ యువజన కేంద్రాల ఏర్పాటును మండలి చూస్తుంది. ప్రతి సంవత్సరం రాష్ట్ర యువజనోత్సవాలను కూడా నిర్వహిస్తారు. ఉన్నత పాఠశాలల సంఘం వారు పాఠశాలలస్థాయి యువజనోత్సవాలను జరుపుతారు. ఉన్నత పాఠశాలకు జిల్లా స్థాయిలో కూడా యువజన సంక్షేమ సంఘాలు వుంటాయి.

రాష్ట్ర యువజన సంక్షేమ మండలి: అధ్యక్షుడు—విద్యామంత్రి, ఉపాధ్యక్షులు: ఆర్థిక మంత్రి, ఆంధ్ర, శ్రీ వెంకటేశ్వర విశ్వ విద్యాలయాల ఉపాధ్యక్షులు. సభ్యులు శ్రీమతి మనూనూబీగం, శ్రీయుతులు యం. ఆర్. అప్పారావు, గుంటూరు మహిళా కళాశాల ప్రిన్సిపాల్, ఇంకో కళాశాల ప్రిన్సిపాల్ (తరువాత నియమిస్తారు) వెస్లీ హైస్కూల్ ప్రిన్సిపాల్ పికింద్రాబాద్ శ్రీ కె. ఎ. జోరాధన్, హైదరాబాద్ వ్యాయామ కళాశాల లెక్చరర్ శ్రీ మీర్ అహమ్మద్ హుస్సేన్, సైఫాబాద్ కళాశాలలు వ్యాయామ శిక్షకుడు శ్రీ యం. వెంకటాచలం, యువజన నాయక శిక్షణ కేంద్రాలలో శిక్షణ పొందిన వారొకరు భారతస్కౌట్లు, గైడులకు మనవారు. విద్యాశాఖ డైరెక్టరు, రాష్ట్ర యువజన సంక్షేమ మండలి అర్గ సైజరు (కార్యదర్శి)

ఉన్నత పాఠశాలలు యువజన సంక్షేమ సంఘం అధ్యక్షుడు విద్యామంత్రి, సభ్యులు హైదరాబాద్ ప్రభుత్వ విట్ కళాశాల ప్రిన్సిపాల్, దరిమిలా నియమించే కళాశాల ప్రిన్సిపాల్ గాని ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, రాజమండ్రి ప్రభుత్వ మోడల్ హైస్కూల్ హెడ్ మాస్టరు, హైదరాబాద్ ఆర్ సెయింట్స్ హైస్కూల్ ప్రిన్సిపాల్ కుమారి యం. మండీ శ్రీమతి యం. యం. జేడెల్, చాదర్ ఘాట్ హైస్కూల్ టీచరు శ్రీ మహమ్మద్ అంజద్ అలీఖాన్, హైదరాబాద్ సిటీ కాలేజి హైస్కూల్ వ్యాయామ శిక్షకుడు శ్రీ ఆర్. ఈశ్వర్ సింగ్, లాలీ గూడా రైల్వే హైస్కూల్ శ్రీ ఎ. ఫ్రాన్సిస్, విద్యాశాఖ డైరెక్టరు, రాష్ట్ర యువజన సంక్షేమం అర్గ సైజరు (కార్యదర్శి).

భా యీ సాబ్

"జాగ్రత్తగా చూస్తుండండి! మీకాషియర్ డిటెక్టివ్ నవలలు తెగచదివేస్తున్నాడు!"

చైనాప్రతిపాదన ఆమోదిస్తే భారత్ కు దెబ్బ

మెక్ మాహాన్ వద్ద సైనికస్థావరాలు, లడక్ లో విమానాశ్రయం కోల్పోయే ప్రమాదం

చౌ లేఖపట్ల ఢిల్లీవర్గాల ఆశాభంగం: ఢిల్లీకి రమ్మని పెకింగ్‌లో మన రాయబారికి పిలుపు

న్యూఢిల్లీ, నవంబరు 10: "ఉభయపక్షాల సేనలను సరిహద్దులనుంచి 12½ మైళ్లు వెనుకకు మళ్లించాలని చైనా ప్రధాని చేసిన సూచనను ఆమోదించినట్లయితే, మెక్ మాహాన్ శ్రేణివద్ద మన సేనలు ఎంతో ప్రయాసపడి నెలకొల్పుకున్న కాపలా స్థావరాలన్నీ పూర్తిగా ఎత్తివేసుకోవలసిన ప్రమాదం వుంది. 8400 చదరపు మైళ్ల ప్రాంతం నిస్సైనికం చేసుకోవలసి వస్తుంది. అటు లడక్ ప్రాంతంలో మనకు వున్న ఒకే ఒక విమానాశ్రయం మామూలే మనకు కాకుండా పోతుంది. చౌ సూచన ఎటు చూచినా చైనాకే ఎక్కువ ప్రయోజనకారిగా వుంది" అని ఢిల్లీలోని అభిజ్ఞవర్గాలవారు అభిప్రాయపడుతున్నారు.

అంతేగాకుండా చౌ ప్రతిపాదనను ఆమోదించినట్లయితే చైనా ఇంతమటుకు చేసిన దురాక్రమణ చర్యలను మనం దిగమ్రింగి ఊరుకున్నట్లు అవుతుంది.

ఇలా భారతి తీశాన్య పరిహద్దుల నుంచి భారతి సైన్యాలను ఉపసంహరించినప్పుడు, సరిహద్దులలో ఏర్పాటు చేసుకున్న రక్షణ స్థావరాలను పూర్తిగా వదులుకోవలసి వస్తుంది. ఈ ప్రాంతం భౌగోళికంగా సమతలంలో లేదు. అయినప్పటికి అనువైన ప్రాంతాలలో, కీలకమైన భాగాలలో మెక్ మాహన్ రేఖ వెంట పెక్కుచోట్ల ఈ రక్షణ స్థావరాలు కట్టుదిట్టమైన ఏర్పాట్లతో వున్నాయి. అందువల్ల ఈ స్థావరాలను ఉపసంహరించడము నేటి చైనా ప్రధాని సూచించినట్లు మెళ్ళ తెక్కడం జరగడానికి వీలుపడదు. ఆచరణలో పన్నెండున్నర మైళ్ళకు మించిన భాగాలకు భారతి సైన్యాలను ఉపసంహరించవలసిన అవసరం ఏర్పడవచ్చు.

అయితే ఇలా సరిహద్దులనుంచి సైన్యాలను తరలించవలసిన సూచనను కొనాలంటే పెంచుకోవచ్చునని కూడా చైనా ప్రధాని సూచించారు. మెక్ మాహన్ రేఖకు ఆవలవున్న చైనా భూభాగం సమతలంగా వున్నందున సైన్యాల ఉపసంహరణ వారికి సులభం. సైనిక ప్రాముఖ్యం కలిగిన ఇంగువల్ల వారికి రాగల ఇబ్బంది కూడా వుండదు.

ఇలా సరిహద్దులలో 25 మైళ్ళు వెనక్కువున్న విస్తృత నిస్సైనిక ప్రాంతంలో సివిల్ పోలీసులు, ఆయుధాలు లేని పోలీసులు మాత్రమే వుండాలని చైనా ప్రధాని సూచిస్తున్నారు. ఇలా చైనావారు లడక్ లో ఆక్రమించిన వేలకొలది మైళ్ళ భూభాగంలో కూడ జరగాలంటున్నారు.

చైనాప్రధాని చేసిన ఈ ప్రతిపాదనను అంగీకరించినప్పుడు లడక్ లో దౌర్జన్యంగా చైనావేసిన గురాక్రమణను విస్మరించినట్లూ కాగలదు. తాత్కాలికంగా వారి గురాక్రమణ భాగాలను ఆమోదించినట్లు కాగలదు. అంతేకాదు. చైనావారు గురాక్రమించిన భాగాలను ఏమాత్రం వత్తిడి లేకుండా వున్న పూర్తి విస్తీర్ణాన్ని కూడా భారతి సైన్యాలు వినియోగించుకొనడానికి వీలుపడదు కూడా.

సైనిక వ్యూహం రీత్యా వున్న ఈ చిక్కులవల్లనే చైనా ప్రధాని ప్రతిపాదనలు భారత్ కు ఆమోదయోగ్యంగా లేవు. చైనా సరిహద్దులలో యథాస్థితిని కొనసాగించడానికి చైనా ప్రధానిచేయుతున్న ఈ క్రొత్త వ్యాఖ్యానాన్ని ఆమోదించడం ద్వారా మెక్ మాహన్ రేఖ సమాజసరిహద్దుగా పరిగణించాలనే తన వాదనకు భారతదేశం భంగం కలిగించుకొనలేదని అభిజ్ఞవర్గాలు చెబుతున్నాయి.

రాయబారికి పిలుపు

చైనాప్రధాని శ్రీ చౌ-ఎన్-లై ఇప్పుడు చేసిన క్రొత్త ప్రతిపాదనల వివరాల సంగతి అలా వుంచి, చైనావారి ధోరణి, వారి యోచనలు ఎలా వున్నాయనేది భారతప్రభుత్వం అవగాహనం చేసుకోవలేకుండా వుంది. ఈ సమాచారాన్ని తెలుసుకోవడానికిగాను పెకింగ్ లోని భారతి రాయబారి శ్రీ జి. పార్థసారథిని వెంటనే ఢిల్లీకి రావలసిందిగా భారతప్రభుత్వం కబురు పంపించింది. ఆయన ఈ సెలమధ్యలో భారతి రాజధానికి చేరగలరని తలంచబడుతున్నది.

చైనాప్రధాని శ్రీ చౌ-ఎన్-లై భారతి ప్రధాని శ్రీ నెహ్రూకు వ్రాసిన క్రొత్త లేఖ 'అశాభంగం'కలిగించిందనే తొలి వ్యాఖ్యానం పరిశీలకుల నుంచి వినవస్తున్నది. అయితే చైనా ప్రధానినుంచి వచ్చిన ఈ లేఖ అత్యంత ప్రధానమైనదని, దానిని సమగ్రంగా పరిశీలించి తగు నిర్ణయానికి రావడానికి భారతప్రభుత్వానికి కొంత వ్యవధి సమంజసంగా అవసరమని చెబుతున్నారు.

పశ్చిమ టిబెట్ లోను సింకియాంగ్ లోను చైనావారికి రహదారి సౌకర్యాలు, వారా సౌకర్యాలు చిమాను విమానప్రయాణాలు విస్తరించి కూడా లడక్ లోని భారతి ప్రాంతాలలోకంటే పెరుగుతూ వున్నందున శాంతి, ఒంటి

(5 వ పేజీ చూడుడు)

చౌకు జవాబు

పర్యటన నుంచి వచ్చాక పంపుతామని నెహ్రూ

న్యూఢిల్లీ, నవంబరు 10: ప్రధాన మంత్రిశ్రీ నెహ్రూ నేటి మధ్యాహ్నం ఆగ్రా బయలుదేరి వెళ్లారు.

పాలంవిమానాశ్రయంలో పత్రికా విలేఖరులువెళ్ళి కలుసుకోగా, చైనా ప్రధానివద్దనుంచి క్రొత్తగా వచ్చిన వుత్తరాన్ని ప్రభుత్వం పరిశీలించుతుందనీ, తాము పర్యటననుంచి తిరిగివచ్చిన తర్వాత దానికి జవాబు పంపిస్తారని చెప్పారు.

చౌ ఎన్ లై ఈ వుత్తరం అమెరికా అధ్యక్షుడు ఐక్యదేశాలకు రాసుండటాన్ని పురస్కరించుకొని వచ్చినట్లు లేదా అనీ, తెలివిగా వ్రాసినట్లు లేదా అనీ విలేఖరులు అడిగారు. 'తెలివిగా వున్నట్లు అనిపిస్తే మీరు అనుకోవచ్చు' అనీ, ఈ వ్యవహారం పదిమందిముందు పడ్డప్పుడు అలా న్యాయం ఎందుకని వారు (చైనావారు) తలిచినట్లు కనిపిస్తుందనీ అన్నారు.

రు 50 వేలకు మించకుండా స్థిర, చరాస్తులపై పరిమితి

లోక్ సభకు అనధికార తీర్మానం

("ఆంధ్రపత్రిక" విలేఖరి)

న్యూఢిల్లీ, నవంబరు 10: స్థిర, చర ఆస్తులు 50 వేల రూపాయల విలువకు మించకుండా వుండేటట్లు పరిమితి పెట్టాలని కోరే అనధికార తీర్మానం ఒకటి పార్లమెంటు శీతాకాల సమావేశంలో చర్చకు అందచేయబడింది.

పార్లమెంటు సమావేశం వచ్చే సోమవారం ప్రారంభం అయి 27 రోజులు జరుగుతుంది. 19 క్రొత్త బిల్లులూ, 7 పాత బిల్లులూ చర్చకు రానున్నాయి.

పరిశ్రమ గురాక్రమణ గురాయతం ప్రధానంగా చర్చకు వస్తుందనేది వేరే చెప్పక్కర్లేదేగు.

సభ్యులు చర్చకై అందచేసిన తీర్మానాలు అనేక విషయాలపై వున్నాయి. ముఖ్యమయినవి: (1) బ్యాంకులను జాతీయం చేయటం. (2) గరిష్ఠ కనిష్ఠ ఆదాయాల మధ్య వ్యత్యాసం 10:1 నిష్పత్తిలో వుండేటట్లు చేయటం (3) స్థిర, చర ఆస్తులు 50 వేల రూపాయల విలువకు మించకుండా వుండేటట్లు పరిమితి పెటటం. (4) ప్రభుత్వోద్యోగుల కనిష్ఠ వేతనం మాసానికి వెయ్యి రూపాయలకు మించకుండా నిర్ణయించటం. ఈ తీర్మానాలన్నింటినీ కాంగ్రెసు సభ్యులే అందజేశారు.

పరిపాలనావ్యవస్థ పునర్వ్యవస్థీకరణ

బాటల్ లో వచ్చిన మొదటి తీర్మానం, పరిపాలనా వ్యవస్థను శ్రేయోరాజ్య స్థాపనాలక్ష్యాన్ని సాధించేందుకు తోడ్పడేటట్లు పునర్వ్యవస్థీకరించటానికి సాధనవిధానాలను సూచించేందుకు ఒక సంఘాన్ని నియమించాలని కోరుతున్నది. ఈ సంఘంలో పరిపాలనా నిపుణులు ఇతర ప్రముఖులు, ఎంపిక పొందిన శాసనసభ్యులు వుండాలని కూడా ఆ తీర్మానంలో వుంది.

విశాఖజిల్లాకు అనువైన 8 రకాల చిన్న పరిశ్రమలు

ప్రభుత్వానికి జిల్లా ప్రణాళికాసంఘం సిఫార్సు

నాగాలేరు, నవంబరు 9: తృతీయ ప్రణాళిక కాలంలో ప్రభుత్వాన్ని ఏయే చిన్నరకం పరిశ్రమలు పెట్టాలనడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఈ జిల్లాలో ఏవి ప్రారంభిస్తే ప్రయోజనకరమో సిఫార్సు చేయవలసిందిగా జిల్లా ప్రణాళికా సంఘాన్ని ఆదేశించింది.

వాణిజ్య పరిశ్రమలు శాఖ అసిస్టెంటు డైరెక్టరు శ్రీ పి. జగన్నోహనరావు పలహాంపై జిల్లా ప్రణాళిక, అభివృద్ధి సంఘం ఎనిమిది పరిశ్రమలను సూచించింది. వీటిలో ఐదింటిని నిర్ణయించాల్సిందిగా కోరింది. ఇవి సెలకొల్పాక ప్రభుత్వ, వ్యక్తి స్వామిక, రంగాలలోని పరిశ్రమలకు సహాయకారిగా వుంటాయి.

ప్రభుత్వానికి సూచించిన ఎనిమిది పరిశ్రమలు ఇవి.

(1) బంకమట్టిని శుద్ధిచేసే యంత్రం పెట్టుబడి ఖర్చు రు 324000 నిర్వహణ ఖర్చు రు 22800 (2) గ్రానైట్ ను శుద్ధిచేసే కర్మాగారం పెట్టుబడి రు 220 వేలు నిర్వహణ రు 150 వేలు; (3) విశాఖ కోస్తా వెంటనల్ల ఇసుకనుంచి ఒక నిర్మలమైన ఖనిజం తయారు, పెట్టుబడి రు 650 వేలు నిర్వహణ రు 325 వేలు (4) ఉప్పును శుద్ధిచేసి కొన్ని ఇతర పదార్థాలు తయారు చేయడం (5) "భ్రాస్ట్ర" కుమాల పద్దతుల సున్నపురాతి క్వారీలనుంచి స్మృతి చిహ్నాలకు, ఇతర గృహ అలంకరణలకు కావలసినకర్షణీయమైన రకాలు పెక్కుడం పెట్టుబడి రు 2 లక్షలు (6) ప్లాస్టిక్ రంగులు పెట్టుబడి రు 175 వేలు, నిర్వహణ రు 1 లక్ష (7) సెంట్రిఫ్యూగల్ పంపులు తయారుచేసే పౌండ్రీ పెట్టుబడి రు 120 వేలు నిర్వహణ రు 1 లక్ష (8) రంపపు మిల్లు కొయ్య సామగ్రికి సంబంధించిన యంత్రం పెట్టుబడి రు 1 లక్ష నిర్వహణ రు 35 వేలు.

ఈ పరిశ్రమలన్నిటికి జిల్లాలో మార్కెట్ ఉన్నది.

భూటాన్ పై చైనా వత్తిడి

లండన్, నవంబరు 10: న్యూఢిల్లీకు చైనా వత్తిడి భూటాన్ మీద హెచ్చుగావుందని, ఈ హిమాలయ పర్వత రాజ్యం ప్రధాని శ్రీ జిగ్మీదోర్జీ తన్‌తో చెప్పినట్లుగా "డైలీ ఎక్స్" పత్రిక విలేకరి పంపినవార్తను ఆ పత్రిక చేసుప్రచురించింది. భూటాన్ ప్రధాని చెప్పినదిది:

"ఇక్కడ జరుగుతున్న నాటకంలో మాపాత్ర చిన్నది. భారతదేశంతో చైనా రాజీపడినప్పుడు మాకు భిన్నత్వం వుందనుకుంటాను. అలాకాక చైనీయులు లడక్, సిక్కిం, వాయవ్య సరిహద్దు ప్రాంతాల విషయానికి ఉపక్రమిస్తే, ఆ వానితోపాటు మేమూ జతకావలసి వస్తుంది."



ఫారెస్టు డిపార్టుమెంటు
ఆంధ్రప్రదేశ్

తునికి (బీడి)ఆకుల వేలంనోటీసు

అప్పరు గోదావరి ఫారెస్టు డివిజను తాలూకు రిజర్వు, అన్‌రిజర్వుల లోని (తూర్పుగోదావరి జిల్లా, భద్రాచలం తాలూకా ఎస్టేటు ఫారెస్టు అధికారులతో సహా) తునికి ఆకులు జమచేసి తీసుకొనిపోయెడి హక్కు మూడుసంవత్సరములకుగాను (1959-60 నుండి 1961-62 వరకు) బహిరంగముగా ది. 18-11-59 ఉదయం 11 గం॥ కు అప్పరు గోదావరిజిల్లా ఫారెస్టు ఆఫీసువారిచే, రాజమండ్రిలో తిరిగి వేలం జేయబడును. వేలం పరతుంకు, జిల్లా ఫారెస్టు ఆఫీసరు, అప్పరు గోదావరి డివిజను, రాజమండ్రి వారికి వ్రాయవలెను.

రాజమండ్రి ఎ. కె. మాథుర్.
6-10-59. జిల్లా ఫారెస్టు ఆఫీసరు.

చిట్ టెండరు నోటీసు
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
హైవేస్ డిపార్టుమెంటు

తూర్పు గోదావరిజిల్లా, అలమూరు వద్ద నేపనల్ హైవే నెం. 5 లో గోదావరినది తాలూకు గౌతమీశాఖకు అడ్డముగా 1671-0 నుండి 1641-311 (సెంటర్ టు సెంటర్) వరకు నిడింగల 48 గరండాల వంతెనయొక్క పైకట్టడమును, ఆర్. పి. సి. కెడ్ బ్రాకెట్‌తో సహా అందుకు తగిన పోతువుక్కు చేరుగులతో "కట్టుటకు" పిలువేసిన టెండర్లను ఎల్. ఎస్. ఫారములో చీఫ్ ఇంజనీరు (హైవేస్) ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్ వారిచే, హైదరాబాద్, పీరంచేట మండలివారి ఆఫీసులో 1959 డిసెంబరు 9 వ తేదీ బుధవారము సాయంత్రము 5 గంటలవరకు (ఐ.ఎస్.టి) దాఖలు చేసికొనబడి, 1959 డిసెంబరు 10 వ తేదీ గురువారము ఉదయము 10-00 గంటలకు (ఐ. ఎస్. టి.) తెరవబడును. టెండర్లు దాఖలు చేసికొనుటకు ఆఖరు తేదీని యే పరిస్థితులలోగాని పొడిగింపబడదు. ఆలస్యముగా వచ్చిన టెండర్లు అంగీకరింపబడవు.

టెండర్లు పెట్టదలచినవారికి, ప్లానులు స్పెసిఫికేషనులు షెడ్యూళ్లుగల టెండరు ఫారములు, 11-11-59 తేదీ నుండి 7-12-59 తేదీవరకు ఆఫీసు గంటలలో, మరు ఫారముల సెటు ఒకరీరు క్రింద రు 75 మరియు రు 1-50 అమ్మకపన్ను కలిసిన మొత్తమును "డివిజనల్ ఇంజనీరు (హైవేస్), గౌతమీ బ్రిడ్జి డివిజన్, అలమూరు తూర్పు గోదావరిజిల్లా "III - అదరీ రెమిటెన్‌సెస్" అను ఖాతాకు జమకట్టి పొందిన చలానాతో సహా దరఖాస్తుచేసి, పొందవచ్చును.

టెండర్లు, ఆర్. సి. సి. ఉక్కు, లేక ఆర్. ఎస్. సి లలో యేవద్ధతి మీద నైన తమస్వంతి నమూనాలమీద ఆధారపడిన లంప్‌సమ్ విలువలు మొత్తమునకు ఒకటిగా తెలుపగోరడమైనది. టెండర్లు తమ డిసైనులు, డ్రాయింగులు, ఐ.ఆర్.సి. బ్రిడ్జి కోడ్‌కు, పి.ఎస్.సి. డ్రాఫ్ట్‌స్మెన్‌రీయాకు, దిట్టమైన ఇంజనీరింగు పద్ధతులకు అనుగుణముగా నున్నవి ఖచ్చితమైన ఖరీదునామా వ్రాసి యివ్వవలెను. మరియు తమ టెండర్లు 6 నెలల వాడుక అమలులో నుండగలవనియు తెలియపర్చవలెను.

(పతి టెండరును, 50,000 (యాభై వేల రూపాయలు) స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచీలలోగాని, ప్రభుత్వ ఖజానాలలోగాని, ఆంధ్రప్రదేశ్ సబ్ ట్రెజరీలలోగాని, రిజిస్ట్రేషన్ డిపాజిట్సుకు డివిజనల్ ఇంజనీరు, హైవేస్, గౌతమీబ్రిడ్జి డివిజన్, అలమూరు తూర్పు గోదావరిజిల్లావారి పేర చెల్లించి పొందిన ధరావత్తు చలానా తమ టెండరుతో జతపర్చి పంపవలెను. ఇతర విధములుగా చెల్లించిన ధరావతు మొత్తములు, అనగా ఇన్సురెన్సు స్యూరిటీ బాండు, లేక పేనల్ సేవింగ్స్ సర్టిఫికేట్లు వగైరాలాంటివి అంగీకరింపబడవు పైన తెలిపిన విధముగానే డిపాజిట్టు చెల్లించవలెను.

కట్టడము స్థలము స్వాధీనపర్చిన తేదీ నుండి పని ని రెండు యేండ్లలోగా పూర్తిచేసి యివ్వవలెను.

ఎన్. దురాని,
చీఫ్ ఇంజనీరు, హైవేస్,
ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్.

టెండరు నోటీసు
పబ్లిక్ వర్కు డిపార్టుమెంటు, ఆంధ్రప్రదేశ్

1. ఈ దిగువ ఉదహరించిన పనులకుగాను పిలువేసిన టెండర్లు శ్రీ నాగార్జున సాగర్ కుడికాలువ సర్కిల్ సూపరింటెండింగు ఇంజనీరువారిచే (హిల్ కాలనీ - విజయపురి నార్తు) వారి ఆఫీసునందు తేది 28-11-59 సాయంత్రము 4 గంటలవరకు తీసుకొనబడును.

క్రమ సం.	పని పేరు.	ఎర్నెస్టుమని డిపాజిట్టు.	సెక్యూరిటీ డిపాజిట్టు.	కాల పరిమితి.
	నాగార్జునసాగరు కుడికాలువ త్రవ్వులు.			
1.	మై 46/4నుండి48/6 వరకు	రు. 4000	రు. 4000	12 నెలలు
2.	మై 46/6నుండి47/0 వరకు	రు. 4000	రు. 4000	12 నెలలు
3.	మై 48/2నుండి4 /4 వరకు	రు 2480	రు 2480	12 నెలలు
4.	మై 48/4నుండి48/6 వరకు	రు. 2480	రు. 2480	12 నెలలు

2. ఒక్కొక్క పనికి టెండరు ఫారము ఖరీదు సేల్సుటాక్సుతో సహా రు. 8-16 (ఎనిమిదిరూపాయల పదునారు నయా పైసలు.)

3. టెండరు ఫారములకు దరఖాస్తు తేది 16-11-59 లోపుగా పంపవలెను.

4. టెండరు ఫారములు తేది 18-11-59 తరువాత యివ్వబడును.

5. కంట్రాక్టు ఫారము - లంప్‌సమ్.

6. టెండరు ఫారములు ఖరీదు శ్రీ పే - అండ్ అకౌంటు ఆఫీసరు సూపరింటెండెంటు వారికి చెల్లించి పదరు డ్రాఫ్టు టెండరుఫారముల దరఖాస్తులతో పంపవలయును.

(సం) ఎం. ఎ. రహమాన్,
సూపరింటెండింగు ఇంజనీరు.

(టి. సి. యస్.) నాగార్జున సాగరు కుడికాల్వ సర్కిలు, విజయపురి నార్తు.

ఎయిర్ కండిషన్ గదులలో వినియోగించండి.
అంబిస్ కఫే
6, బ్రాడ్వే, మద్రాసు-1.
(o)
లాడ్జింగ్‌లో ఎ. సి. గదులు. స్నానపు వసతితో కూడిన గదులు ఉన్న హోటల్ ఇది ఒకటే.

ఆగ్నేయ రైల్వే
టెండరు నోటీసు

CON/COS/97/P&M/110/EMP/59

(ఎ) 5/8" వ్యాసముగల తీగ పగ్గము 14000 Rft సప్లయి చేయుటకు; (బి) 3/4" వ్యాసముగల తీగ పగ్గము 8000 Rft సప్లయి చేయుటకు (సి) 1/2" వ్యాసముగల తీగ పగ్గము 5000 Rft టెండర్లలో తెలిపిన స్పెసిఫికేషను ప్రకారం సప్లయి చేయుటకు పిలువబడిన టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లు 27-11-59 తేదీన మధ్యాహ్నం 12 గంటలకు తెరువబడును.

టెండరు ఫారములు క్రింది సంతకము దారుగా ఆఫీసు (ఐ టి స్టెన్) గార్డన్ రీచ్, కలకత్తా-23 నుండి ఫారము 1 టికెట్ రు 2 (తిరుగు జమురాదు) వంతున పుచ్చుకొనగలరు ఫారములు వారు స్వయముగా చెల్లించియు పెలవూరు ఫారములవారు మనియార్డరు ద్వారా చెల్లించియు, ఈ రైల్వే చీఫ్ క్యాషియరు, గార్డన్ రీచ్, కలకత్తా-23 వారినుండి పొందవ రశీదు దాఖలు పొందవలెను.

టెండరువెంట బయానా సొమ్ము క్రింద రు. 600 యీ రైల్వే చీఫ్ క్యాషియరు పక్షాన చెల్లించి పొందిన రశీదు జతపర్చవలెను. లేనంతట టెండర్లు నిరాకరింపబడును. రైల్వేవారు ప్రయోదించియున్న కాంట్రాక్టర్లు క్రింది సంతకము దారుగల్గి రు 1000 జమకట్టియున్నయెడల, వారు తిరుగు డిపాజిట్టు కట్టనవసరములేదు. ఈ రైల్వేవారు ఆమోదించిన కంట్రాక్టర్ల పట్టీలో లేని టెండర్లు, తమ టెండరులో ఇన్‌కంటాక్సు చెల్లించి పొందిన క్రమమైన పరిఫికేటు కూడా జతపర్చి పంపవలెను.

కంట్రోలర్ ఆఫ్ స్టోర్సు.

స్పిన్నింగు మిల్లుల అమ్మకము

లిక్విడేటర్ లోన్నున్నపుడుకోట యందలి శ్రీ మహాగణపతి స్పిన్నింగ్ మిల్స్ (ప్రైవేట్) లిమిటెడ్ వారి గుడ్ విల్‌తోను, 87 ఎకరములవి స్థిరముగా భూమితోను, అందులోని 100000 చ॥ అడుగుల॥ కట్టడపు నిస్థిరముగల భవనములతోను, పవరు, నీటి సప్లయి వగైరా వసతులతోను అందులో నెలకొల్పియున్న విలువగల యంత్రసామగ్రితోను, స్టోర్సుతోను, ఆఫీసు ఫర్నిచరు, ఎక్విప్‌మెంట్సు వగైరా వసతు లన్నింటితోను విక్రయింపబడును. ఈ వేలము, మద్రాసు హైకోర్టు O.P.No.123/58 లోని వైడింగు ఉత్తర్వుల మేరకు మద్రాసు హైకోర్టు అఫీషియల్ లిక్విడేటరుగారిచే, పురుకొట-తిరుచిరాపల్లి మెయిన్‌రోడ్డుమీద, పురుకొట టౌనునుండి 3 మైళ్ళ దూరములోగల, మిల్లు ఆవరణములో 1959 నవంబరు 21 వ తేదీ శనివారము ఉదయం 11 గంటలకు మెసర్సు రైట్ & కంపెనీ, ఇంజనీర్లు, హైకోర్టు అండీ గవర్నమెంటు ఆక్షనర్లు, పార్కుటౌన్, మద్రాసు-3 వారి ద్వారా జరుపబడును. మిల్లు వగైరా తనిఖీ చేసికొనగోరువారు 1959 నవంబరు 16 వ తేదీనుండి 20 వ తేదీ వరకు ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 4 గంటలవరకు చూచుకొనవచ్చును.

మహాపోడ
సర్వమహా వ్యాధులకు గ్యారంటీచికిత్స
కొబ్బాగుసలహాఉచితం
జి.వి.రెడ్డికో రిజిస్టర్డ్
గోపాలపురం తూ.గో.జిల్లా.

కాలెండరు పతమములు

మీకు కావలసిన రంగుల పటములగల అఫ్ సెట్ కాలెండర్లకు మాకు వ్రాయండి: Ajanta Art Calendar Mfg.Co., P.B.No. 255, 17, Godown St, Madras.1.

హోమియోపతి వైద్యం

హోమియోపతి వైద్యుల రిజిస్ట్రేషను కొరకు ఈ దిగువ స్థలములలో రిజిస్ట్రేషన్ బోర్డులు జరుపబడును. వివరములకు డా॥ S.V. రావు. (మటన్ మార్కెటు ఎదురుగా) కొత్తపేట, కర్నూలు లేక డా॥ M. పద్మనాభాచార్లు (ప్రజావైద్యశాల ఆత్మకూరు P.O కర్నూలు జిల్లావారికి వ్రాయవలెను.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలెక్ట్రిసిటీ బోర్డు
టెండరు నోటీసు

నెం. SE. C/Purchases/59.

ఈ క్రింద సంతకముదారుచే క్రింద తెలిపిన సామగ్రి సప్లయి చేయుటకు 1 నుండి 6 అయిటములకు 27-11-59 తేదీన మధ్యాహ్నం 12 గంటల వరకున్ను, 7 నుండి 12 అయిటములకు 28-11-59 తేదీన మధ్యాహ్నం 12 గంటల వరకున్ను బాక్సు నందు సప్లయి చేయుటకు వేగ పేరుగా సీలు వేసిన టెండర్లు కోరబడుచున్నవి.

1. జి.ఐ.పైప్ నెం. 8 ఎస్.డబ్ల్యు.జి.
2. జి.ఐ.స్టాండర్డు పైప్ (అనేక పరిమాణములస్టీ పైపు)
3. ఎం. ఎస్. సీ పెట్లు
4. ఎం. ఎస్. బోల్టులు, నట్లు
5. డిస్ట్రిబ్యూషన్ బాక్సులు
6. స్ట్రీట్ లైట్ ఫిక్చర్లు 'ఏ' టైపు
7. ఫ్యూజ్ యూనిట్లు
8. రెడ్ లెడ్ పెయింట్
9. అల్యూమినియం పెయింటు
10. ఎల్. టి. ఫ్రాసిలన్ పిన్సులేటర్లు
11. ఎల్. టి. పాకెట్స్ - జి. ఐ. మెటల్ ఫిట్టింగుతో
12. జి. ఐ. పైపులు - పలురకాలు

టెండర్లు అదేదినము మధ్యాహ్నం 1 గంటకు తెరువబడును. టెండరు పెట్టకోటీలు కావలసినవారు క్రింది సంతకం దారు వారి ఆఫీసులో చెటు 1 టికెట్ ఒక్కొక్క అయిటమునకు వేగ పేరుగా రు. 1-12 (తిరుగు జమురాదు) మనియార్డరుద్వారాగాని లేక డిమాండ్ డ్రాఫ్టుద్వారాగాని ఆఫీస్ అకౌంటెంట్ కన్‌స్ట్రక్షన్ సర్కిల్ - విశాఖపట్నం - 4" వారి పేర చెల్లించి, పొందవలెను.

టి. నారాయణరావు,
సూపరింటెండింగ్ ఇంజనీరు.
కన్‌స్ట్రక్షన్.
5/110, డాబాగార్డన్సు, విశాఖపట్నం-4

ఆగ్నేయ రైల్వే
వేలము అమ్మకము నోటీసు

ఈ క్రింద తెలిపిన కన్‌డెమ్‌డ్ మెంటు, వాని కెదురుగా చూపిన తేదీలలో విశాఖపట్నం టౌన్ స్టేషన్‌నందు బహిరంగ వేలము జరుపబడును. అదేరోజున సాయంత్రం 4 గంటలకు వేలము పాడినవారు వెంటనే వేలపాటదారు వారు తమ పేరు, చిరునామా, వేలపాట మొత్తము, వేలపాట ఖరీదులో 10 శాతం డిపాజిట్టు వగైరా వివరములతో ఆఫీసు సమయములో ఆఫీసు సూపరింటెండెంటు వారికి వ్రాసి తెలుపుకొనవచ్చును.

(1) 7-5.57 తేదీన 932/28/1 పైపెటు గుర్తుతో పాలిమార్ నుండి ER. 15471 నెంబరు గల వాగనులో దిగిన 2 మణుగుల 14 సేర్ల తూకముగల 1 మూట ఇ.ఆర్ గోనెలు. (2) 3-8-57 తేదీన 249/3 రైల్వే గుర్తులతో పాలిమార్ నుండి ER 800?4 నెంబరు వాగనులో దిగిన 4 మణుగుల 15 సేర్ల తూకము గల 2 మూటల జి. ఐ తీగ (3) 5-9-59 తేదీన 524/1 రైల్వే గుర్తులతో పాలిమార్ నుండి ER 16084 వాగనులో దిగిన 14 సేర్ల తూకముగల 1 బస్తా రాగి గొట్టము (4) 6 11-57 తేదీన BAI/LKO/1827/1 పైపెటు గుర్తులతోను 919/1 రైల్వే గుర్తులతోను లక్నో నుండి SE 24569 నెంబరు వాగనులో దిగిన 1 మణుగు 22 సేర్ల తూకము గల ఒక కేసు సైకిలు సామానులు (5) 12-12-57 తేదీన 1513/8/3 రైల్వే గుర్తులతో CR 6003 నెంబరు వాగనులో దిగిన 1 మణుగు 37 సేర్ల తూకము గల 3 డ్రమ్ముల పెయింటు (6) 3-8-58 తేదీన 44/5 రైల్వే గుర్తులతో రాయఘడ నుండి SE 25936 నెంబరు వాగనులో దిగిన 26 మణుగుల తూకము గలకలప మెద్దులు 5 నెంబర్లు. (7) 23-6-58 తేదీన అర్మినియస్ ఘట్ నుండి దిగిన 1 మణుగు 14 సేర్ల తూకము గల B షీటు కటింగులు 60 విడి నెంబర్లు (8) 12-9-57 తేదీన 7118981/52/1 పైపెటు గుర్తులతోను 711898 రైల్వే గుర్తులతోను వాడీ బందరు నుండి 44038 నెంబరు వాగనులో దిగిన 1 కేసు (9) 9-10-58 తేదీన 8/RB/VZP పైపెటు గుర్తులతోను 5/3/1 రైల్వే గుర్తులతో గల కలావార్ నుండి ER 29258 నెంబరు వాగనులో దిగిన 21 సేర్ల తూకముగల I. G. బండిలు.

వేలము లో పాల్గొనవలచినవారు సకాలములో పాటకు హాజరుకాగోరడమైనది. వేలము షరతులు, నిబంధనలు కావలసినవారు విశాఖపట్నం - టౌన్ స్టేషన్ సూపరింటెండెంటు వారికి వ్రాసి తెలుసుకొనవచ్చును.

చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు.

రష్యా సాంస్కృతిక ప్రతినిధి వర్గాలు
గూఢచారుల విభాగమని అమెరికా సంఘం వివరణ

వాషింగ్టన్, నవం 8: సోవియట్ సాంస్కృతిక ప్రతినిధివర్గాలలోని ప్రతి ఒక్క సభ్యుడు రష్యా సైనిక విభాగానికి చెందిన రహస్యాల పరిశీలకులుగా వుంటున్నారు. ప్రతి ప్రతినిధి వర్గంలోనూ కనీసం ఒక్కరైనా సి. ఐ. డి. అధికారి వుంటున్నాడు.

ఈ అభిప్రాయాన్ని అమెరికా సెనెట్‌కు చెందిన దేశభద్రతాసంఘం వారు తమ నివేదికలో నూచించారు. అమెరికాను అవమరిపించాలని అమెరికా రష్యాల మధ్య సాంస్కృతిక ప్రతినిధివర్గాల పర్యటనలకు ప్రతిపాదనలు చేస్తున్నదనికూడా వివరించారు.

రష్యాప్రభుత్వం తాను విదేశాలకు పంపించే ప్రతిడ్యాన్సరును, శాస్త్రజ్ఞుణ్ణి, నిపుణుణ్ణి ముందుగా వారి వారి రాజకీయ స్వభావాలను పూర్తిగా తెలుసుకున్న పిమ్మటనే ప్రయాణానికి అనుమతిస్తున్నారనికూడా చెప్పారు. ఈనివేదికను రహస్య ప్రధాని శ్రీ కృష్ణచేవ్ అమెరికా పర్యటనకుముందు సిద్ధంచేశారు.

కర్నూలందోళ్లినేరం
ముద్దాయిలందరినీ విడుదల చేస్తూ హైకోర్టు తీర్పు

హైదరాబాదు, నవంబరు 9:— కర్నూలు దోళ్లి కేసులోని ఆరుగురు ముద్దాయిలను పైనటనే విడుదల చేస్తూ ఇవాళ హైకోర్టులో న్యాయమూర్తులు శ్రీ కందాళ్ళ భిమశంకరం, న్యా॥ జస్. డి. కృష్ణారావులు తుత్తీర్పు చేశారు.

ఈ కేసులో బోయకొండ పుల్లన్న, మరో అయిదుగురికి కర్నూలు అసిస్టెంటు సెషన్సుజడ్జి యావజ్జీవ శిక్షయు, మూడు సంవత్సరాలు కఠినపరకం విధించి వున్నారు. దిగువకోర్టు శిక్షను రద్దుచేస్తూ న్యాయమూర్తులు ఇవాళ తుత్తీర్పులు ఇచ్చారు.

ది ఈస్ట్రన్ మైనింగ్ కార్పొరేషన్ లిమిటెడ్.
అండమాన్స్/మద్రాసు సర్వీసు
m. v. "అండమాన్స్"

పైనాక పోర్టుబ్లయర్‌నుండి మద్రాసునకు 12-11-59 నేదిన ఉదయం 10 గంటలకు ప్రయాణీకులతో రాగలదు. నౌకకు పేరుగానే, పడమటి రేవులో ప్రయాణీకులను దింపుటకు యేర్పాటు చేసుబడును.

ఏజంట్లు:
కే.పి.వి. పేక్ మహమ్మద్
కాదర్ & కంపెనీ,
41, లింగి శెట్టివీధి, మద్రాసు-1.
ఫోన్ : 4972. తంతి "Eastshipco"

ఆంధ్ర యూనివర్సిటీ రిజిస్ట్రర్ గ్రాడ్యుయేట్సుకు నన్ను తిరిగి పనిచేయుటకు ఎన్నుకున్నందులకు నా కృతజ్ఞత.

టి. కనకరాజు,
F.R.C.S.(E)F.I.C.S.

శ్రీ ముల్లపూడి వెంకట్రాయ మెమోరియల్ పాలిటెక్నిక్
తిమ్మరాజపురం, తణుకు.

తగిన అర్హతలుగల అభ్యర్థుల నుండి పైపాలిటెక్నిక్‌లో క్రింది ఉద్యోగములలో పనిచేయుటకు దరఖాస్తులు కోరబడుచున్నవి.

1. మెకానికల్, ఎలెక్ట్రికల్, సివిల్ ఇంజనీరింగులో అసిస్టెంటు లెక్చరర్లు—ఒక్కొక్కరు.
2. అర్హతలు: టి. డి. ఇ. బోర్డు డిప్లొమా లేక ఆయా సబ్జెక్టులలో పైచదువు డిప్లొమాకు సమానమైన అర్హతతోబాటు పుండవలెను. (మెకానికల్ (మెయింటినెంసు పొందినవారు మరియు లేక బోధనానుభవముగలవారు ముందుగా గమనింపబడుగురు.

జీతము స్కేలు రు. 150-5-200-10-250.

2. ఫిజికల్ డైరెక్టర్

అర్హతలు: (గ్రాడ్యుయేటు, వై. ఎం. సి. ఎ. డిప్లొమా ఫిజికల్ ఎడ్యుకేషనులో పొందియుండవలెను.

జీతము స్కేలు: రు. 100-5/A-190.

పై ఉద్యోగము లన్నియు భూయామైనవి కానీ రెండుయేండ్లు, అభ్యర్థులు ప్రొబేషనులో వుండవలెను. ఈ ఉద్యోగముల కన్నింటికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ రూల్సు ప్రకారము కరువుభత్యము యివ్వబడును.

దరఖాస్తులు మూడు కాపీలుగా పంపుమా, అందులో వయస్సు, స్థలము, కులము, అర్హతలు, అనుభవము, ప్రస్తుతం చేయు పని, నెలకు తీసికొనుచున్న జీతము, ఎగువచూచు జీతము, ఉద్యోగములో చేరుటకు కావలసిన కొల్యవధి వగైరా వివరములతో కనీసము మూడు కాపీని అర్హతపత్రములు, యితర పత్రికీ ఫీజు జతపర్చిన దరఖాస్తులను ప్రిన్సిపాల్ గారికి 30-11-59 తేదీనగాని, అంతకుముందుగా గాని చేరునట్లు పంపవలెను.

అభ్యర్థులు, తమ స్వంత ఖర్చుతో ఇంటర్వ్యూకు వచ్చుటకు సిద్ధముగా నుండవలెను.

అదనపు అర్హతలు అనుభవము గలవారికి పెంచ్చు ప్రాధాన్యత వేతనము యిచ్చు విషయమై ఆలోచించబడును.

ప్రిన్సిపాల్.

క్రీడారంగం

ఇన్నింగ్స్ తేడాతో మద్రాస్‌పై హైదరాబాదు విజయం

మహేందర్ బౌలింగు నైపుణ్యం: 68 పరుగులకు 8 వికెట్లు

హైదరాబాదు, నవంబరు 10: అంతరసంఘ జూనియర్ క్రికెట్ టూర్నమెంటులో ఇక్కడి ఫతే మైదాన్‌లో సాగిన మూడురోజుల పోటీలో నిన్న హైదరాబాదు జట్టు ఒక ఇన్నింగ్సు 16 పరుగుల తేడాతో మద్రాసును అవలీలగా ఓడించినది.

మద్రాసు జట్టు రెండవ ఇన్నింగ్సులో 185 పరుగులకు అవుటు అయినది. పి. కె. కృష్ణమూర్తి సమర్థంగా బాట్ చేసి 68 పరుగులు చేశారు. కృష్ణమూర్తి అయిగు బౌండరీలు కొట్టినారు.

ఉస్మానియా విశ్వవిద్యాలయం విద్యార్థి మహేందర్ విశేషమైన ప్రతిభ ప్రదర్శించి 32.4 ఓవర్లలో 68 పరుగులకు ఎనిమిది వికెట్లు తీసుకొని హైదరాబాదుకు విజయం చేకూర్చినారు.

స్కోరు వివరాలు: హైదరాబాదు మొదటి ఇన్నింగ్సు-346 (అమీద్ అలి 80, లలిత్ మోహన్ 78, ఆసిఫ్ ఇక్బాల్ -జ్జీ 74, ఖుర్షీద్ అమిన్ 48. ఖాదర్ హుస్సేన్ 42, జవాద్ హుస్సేన్ 49 పరుగులకు మూడు).

మద్రాసు మొదటి ఇన్నింగ్సు-145 (జి. మోహనరావు 25, సుబాబాబ్ ఖాన్ 69, కలీమ్ ఉల్ హక్ 33 పరుగులకు నాలుగు).

మద్రాసు రెండవ ఇన్నింగ్సు-రాధాకృష్ణన్ 30, వెంకటేశన్ 22, పి. కె. కృష్ణమూర్తి 69, బి. ఆర్. శేఖర్ 15, వి. డీక్రుజ్ 6, మోహనరావు 11, సుబాబాబ్ ఖాన్ 15, జవాద్ హుస్సేన్ 10, వి. రాజారాం (నాట్ అవుటు) 1, పి. సుబ్రహ్మణ్యం 0, పి. ఆర్. సుందరం-0 ఎక్స్‌ట్రా 6. మొత్తం 185.

బౌలింగు వివరాలు:

ఖుర్షీద్ అమిన్	5-2-4-0
అసిఫ్ ఇక్బాల్ జ్జీ	18 8-24-0
ప్రేమ్ కుమార్	6-1-18-1
కలీమ్ ఉల్ హక్	25-7 66-1
మహేందర్	32 4-4-68 8
ఖలీల్ ఉర్ రహమాన్	2-0-4-0

ఈ టూర్నమెంటులో తొలుతలి సారి హైదరాబాదు, మద్రాసు జట్లను ఓడించి మైసూరు జట్టు పి. రామచంద్రరావు మెమోరియల్ ట్రోఫీ ఈ ఏడాది కూడా గెలుపొందినది. హైదరాబాదుకు ద్వితీయస్థానం లభించినది.

రోవర్స్‌కప్ పోటీ డ్రా

బొంబాయి, నవంబరు 9: రోవర్స్ కప్ ఫుట్‌బాల్ టూర్నమెంటు రెండవ రౌండులో నేడు మరుగా ఎర్రటికక్ జట్టుకు, భారతి నౌకాబలం జట్టుకు జరిగిన పోటీ డ్రా అయినది. ఉభయపక్షాలవారు చెరొక గోలు చేశారు. ఈ రెండు జట్లు కూడా బొంబాయి సీనియర్ డివిజన్‌కు చెందినవి.

ఆసియాకప్ పోటీలు

ఎర్నాకులమ్, నవంబరు 9: ఆసియా కప్ ఫుట్‌బాల్ టూర్నమెంటు పశ్చిమ మండలం పోటీలు ఇక్కడ డిసెంబరు 15వ తేదీని ప్రారంభం అవుతుందని టూర్నమెంటు సంఘం నేడు ప్రకటించినది. మొదటి రోజున పర్షియా, ఇరాక్ జట్లకు పోటీ జరుగుతుంది. ఈ టూర్నమెంటులో పాల్గొనే తతిమ్మా దేశాలు భారత, పాకిస్తానులు.

ఆసియా కప్ తూర్పు, కేంద్ర మండలాల పోటీలు సమాప్తమైనవి. ఇక్కడ పశ్చిమ మండలం పోటీలు ముగిసిన పిదప అంతిమమండలం ఫైనల్ పోటీలు కొరియాలో జరుగుతవి. కొరియా క్రిందటి ఏడాది ఈ కప్ గెలిచినది.

ఈ పోటీలకొరకు ఇక్కడి తాత్కాలికంగా స్టేడియం నిర్మిస్తున్నట్లు, కనీసం 25 వేలమంది హాజరు కావడానికి అవకాశం వుంటుందని టూర్నమెంటు సంఘం అధ్యక్షుడు చెప్పాగు.

క్వార్టర్ ఫైనల్‌లో విమానబలం జట్టు
డి. సి. ఎమ్. ఫుట్‌బాల్

న్యూఢిల్లీ, నవంబరు 9 ఢిల్లీ క్లాత్ మిల్స్ ఫుట్‌బాల్ టూర్నమెంటులో ఈ వేళ భారత విమానబలం జట్టు 3-0 గోల్సుతో జమ్‌షెడ్‌పూర్ టెల్కో రిక్రియేషన్ క్లబ్బును ఓడించి క్వార్టర్ ఫైనల్ రౌండు చేరుకొన్నది.

విమానబలం తరఫున ప్రథమార్థంలో జవార్దన్ ఒక గోలు, ఉత్తరార్థంలో విలియమ్స్ రెండు గోల్సు చేశారు.

సికిందరాబాద్ జట్టు విజయం

మద్రాసు, నవంబరు 10: సికిందరాబాదు కేంద్రం జట్టు గతిసాయంకాలం ఇక్కడి లయోలా కళాశాల మైదానంలో 81-56 పాయింట్లతో పూనా సబ్ ఏరియా జట్టును ఓడించి దక్షిణకమాండ్ బాస్కెట్ బాల్ ఛాంపియన్ షిప్ గెలిచినది.

భారతదేశములో మొదటివాడుగా పరిగణింపబడుతున్న సర్దార్ జీత్ సింగ్ జ్ఞాపకార్థం పూనా సబ్ ఏరియా జట్టుకు ఇచ్చుటకు సిద్ధముగా నుండవలెను.

అదనపు అర్హతలు అనుభవము గలవారికి పెంచ్చు ప్రాధాన్యత వేతనము యిచ్చు విషయమై ఆలోచించబడును.

ప్రిన్సిపాల్.

ఆకాశవాణి

గురువారం, నవంబరు 12

హైదరాబాదు (ఎ)
(405.4 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాత 6-35 కార్యక్రమ వివరణ 6-40 భక్తిరంజని (విజయవాడనుండి రిలే) 7 తె. వా. 7-15 కె. మస్తానయ్య: నాదస్వరం (విజయవాడనుండి రిలే) 7-45 సంగీత శిక్షణ 8 అం. వా. 8-15 హిం. వా. 8-30 హిందూస్తానీ సంగీతపాఠం.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమం I స్త్రీల కార్యక్రమం (ఉర్దూ), 1-30 ఫుజల 1-50 తె. వా. 2 శాస్త్రీయ సంగీత 2-10 ఉ. వా. 2-20 మాధ్యమిక పాఠశాలలకు (ఉర్దూ) 2-40 వాతావరణ సూచన, 3-45 మాధ్యమిక పాఠశాలలకు.

సా॥ 6 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వా. 6-15 మరాటీ శ్రోతలకు 7 తె. వా. 7-15 ఉర్దూ పద్యపఠనము 7-30 విజ్ఞానశాస్త్ర పరిశోధనా సమీక్ష 7-45 రాగం, తానం, పల్లవి 8-30 ఢిల్లీ నుంచి రిలే 8-40 విరామ సంగీతం 8-45 సుగమ సంగీత 9 అం. వా. 9-15 ఉ. వా. 9-30 అఖిల భారతీ సారస్వత కార్యక్రమము 10 జె. ఎమ్. డోమింగో: వయోలిన్ 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్ (బి)
(42.02 మీటర్లు)

ఉ॥ 6-30 (ఎ) వలె
(30.86 మీటర్లు)

మ॥ 12-30 (ఎ) వలె 1 పాఠకాల సావి (తీ దేవి 1.30 (ఎ) వలె 2-10 శాస్త్రీయ సంగీత 2 20 పాఠకాల సావి (తీ. వి 2-50 వాతావరణ సూచన 3-45 (ఎ) వలె
(60.14 మీటర్లు)

సా॥ 6 (ఎ) వలె 6-15 గ్రామస్థుల కార్యక్రమము 7 తె వా 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 (ఎ) వలె 8-15 లలిత్ సంగీత: కె. రాజలక్ష్మి 9-30 (ఎ) వలె 10-30 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

విజయవాడ
(357.1 మీటర్లు)

ఉ॥ 6 30 సుభోదయం, 6-40 భక్తి రంజని, 7-15 కె. మస్తానయ్య: నాదస్వరం, 7-45 సంగీత శిక్షణ, 8-00 అం.వా. 8-15 హిం. వా.

మ॥ 12 30 కార్మికుల కార్యక్రమము (హైదరాబాద్ నుండి రిలే) 1-00 చీరాల వెంకటేశ్వర్లు, 1-30 లలిత సంగీతం, 1-50 తె. వా. 3 30 వేణువు. 3.45 మాధ్యమిక పాఠశాలలకు, 4-15 వాతావరణ సూచన.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు. 6-05 ప్రాంతీయ వా. 6 15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె. వా. 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 విజ్ఞాన శాస్త్ర పరిశోధనా సమీక్ష (హైదరాబాద్ నుండి రిలే) 7-45 రాగం, తానం, పల్లవి (మద్రాసు నుండి రిలే) 8 30 ఢిల్లీ నుంచి రిలే 8-40 విరామ సంగీతం 8-45 సుగమ సంగీత 9 అం. వా. 9-15 ఉ. వా. 9-30 అఖిల భారతీ సారస్వత కార్యక్రమము 10 జె. ఎమ్. డోమింగో: వయోలిన్ 10.30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాస్ (ఎ)
(319.1 మీటర్లు)

6.55 మంగళ గానం 7 తుదిప్పాడల్ గళీ 7-10 కార్యక్రమ వివరణ (తమిళము) 7-15 తి. వా. 7.30 జి. ఎస్. రాజకోకిలం 8 సుధురగీతం.

మ॥ 12.30 మాధ్యమిక పాఠశాలలకు (తమిళము) 1 స్త్రీల కార్యక్రమము 1-30 గానమంజరి 1-40 హిం. వా. 1-50 గీతమంజరి 2 తి. వా. 2-10 ఉన్నత పాఠశాల విద్యార్థ

ప్రదేశ్ కాంగ్రెసు ప్రతినిధుల ఎన్నికలు

శ్రీకాకుళం జిల్లా

శ్రీకాకుళం, నవంబరు 9: శ్రీకాకుళం జిల్లా నుంచి ప్రదేశ్ కాంగ్రెసు సభ్యులుగా యీ క్రింది వారు ఎన్నికైనారు. జిల్లాలో ప్రదేశ్ కాంగ్రెసు నియోజక వర్గాలు మొత్తం 23. ప్రదేశ్ కాంగ్రెసుకూ జిల్లా కాంగ్రెసుకూ తగినంత మంది సభ్యులు లేనందున వారన్న పేట, మక్కువ, పార్వతీపురం నియోజక వర్గాలనుంచి ప్రదేశ్ కాంగ్రెసు సభ్యుల ఎన్నిక కాలేదు. మిగతా 20 నియోజక వర్గాలలో ఏక గ్రీవంగా ఎన్నికైన వారి పేర్లు:

1. పాతపట్నం: శ్రీ యల్. యల్. దాసు, 2. ఘనసా: శ్రీ పరిన భాస్కరారాయణరావు. 3. సోంపేట: శ్రీ గన్ని పద్మనాభరావు. 4. బొబ్బిలి: శ్రీ కోటగిరి సీతారామస్వామి, 5. పాలకొండ: శ్రీ గెంబలి మన్మథరావు. 6. కురుపాం: శ్రీ కరిం సంగం నాయుడు, 7. పార్వతీపురం: శ్రీ గుంట రామన్న, 8. పిఠాపురం: శ్రీ పెద్దింటి రామస్వామినాయుడు 9. పాలకొండ: శ్రీ కూని పెట్టి వెంకటనారాయణ, 10. కాకినాడ: శ్రీ పోలాకి సూర్యనారాయణ, 11. ఇచ్ఛాపురం: శ్రీ అంబటి తవిటయ్య, 12. నర్సాపురం: శ్రీ బిళ్లా వెంకటప్పారావు పాత్రుడు. 13. పిఠాపురం మండలం: శ్రీ బలరేకు జగన్నాథం, 14. అమలాపురం: శ్రీ బొడ్డేపల్లి రాజగోపాలరావు. 15. పాలకొండ: శ్రీ పైడి నర్సింహప్పారావు 16. చీపురుపల్లి: శ్రీ అప్పిక్కి వెంకట హనుమంతరావు, 17. తోగరాం: శ్రీ తిమ్మిరెడ్డి చిరంజీవరావు, 18 తాడేపల్లి: శ్రీ వి. యస్. యన్. పట్టాభి, 19 శ్రీకాకుళం: శ్రీ ఇప్పిలి జోగారావు. 20 బూర్జ: శ్రీ బి. రామజోగి నాయుడు.

విశాఖపట్టణం జిలా

విజయనగరం, నవంబరు 9: విశాఖ జిల్లా నుంచి ప్రదేశ్ కాంగ్రెసు సభ్యులుగా 18 మంది పోటీలేకుండా ఎన్నికైనారు: వారి పేర్లివి.

1 నెల్లిమర్ల: శ్రీ పెమ్మరాజు వెంకటరావు 2. డెంకాడ: శ్రీ వేమలరామునాయుడు 3. భోగాపురం: శ్రీ లింగంశెట్టి సత్యన్నారాయణ 4 చోడవరం: శ్రీ కసిరెడ్డి పాపయ్య. 5. కొత్తూరు: శ్రీ కె. చంద్రశేఖరరావు 6. శృంగవరపుకోట: శ్రీ ఇనపకుర్తి సత్యన్నారాయణ 7. భీమునిపట్నం: శ్రీ కొప్పుల ఆదినారాయణ 8. బోడవరం: శ్రీ సభ్రి చేటి అప్పలరాజు 9 కూడుసుల: శ్రీ బడ్డాది గోపాల భూపతి దేవవర్మ 10. అనకాపల్లి: శ్రీ పి. యస్. యన్. శర్మ 11. కొండకర్ల: శ్రీ మిక్కిలి మన్యానారాయణమూర్తి ఎమ్. పి. 12. పరవాడ: డాక్టరు బి. వి. సంజీవరావు 13. కసింకోట: శ్రీ బులుసు నారాయణమూర్తి 14. యెలమంచిలి: శ్రీ దంకు రామమూర్తిరాజు 15. పాయకరావుపేట: శ్రీ దేవవరపు బుల్లిగోర 16. నర్సీపట్నం: రాజాసాగి సూర్యనారాయణరాజు 17. గొలుగొండ: రాజాసాగి సీతారామరాజు 18. గూడెం: మద్దాల రామనాయుడు. (స్వ. వి.)

గుంటూరు జిలా

తెనాలి, నవంబరు 8: గుంటూరు జిలా నుంచి ప్రదేశ్ కాంగ్రెసు సభ్యులుగా ఈకింద పేర్కొనబడినవారు ఎన్నికైనారని జిల్లా కాంగ్రెసు ఎన్నికల ఉద్యోగి శ్రీ జి. ఉగ్రనరసింహం ప్రకటించారు.

మంగళగిరి: శ్రీ గుజ్జుల గంగాధరరెడ్డి.

గుంటూరుపట్టణం: శ్రీ పడి సుబ్రహ్మణ్యం.

తెనాలి: శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య.

ఇంటూరు: శ్రీ రావిపాటి అంజనేయులు.

గుర్లగాల: శ్రీ వెనిగళ్ళ సత్యనారాయణరావు.

పెదనందిపాడు: శ్రీ భీవనం కోటిరెడ్డి.

పొన్నూరు: శ్రీ అప్పారావుపురపు శేషగిరిరావు.

బాపట్ల: శ్రీ మంతెన వెంకట్రాజు.

సురజాల: శ్రీ బొజ్జా అదినారాయణరావు.

పిడుగురాళ్ళ: శ్రీ సంద్యాల అంజనేయులు రెడ్డి.

రేపల్లె: శ్రీ ఉన్నవ చింతయ్య.

కూచిపూడి: శ్రీ పసకొల్లి కోటయ్య

పసారావుపేట: శ్రీ సంద్యాల కోటిరెడ్డి.

యల్లమంద: శ్రీ కపిలనాయి కోటిరామారావు

రాజాపేట: శ్రీ నూతి వెంకటేశ్వర్లు

నరసరావుపేట: శ్రీ కోడూరు బ్రహ్మానందరెడ్డి

అద్దంకి: శ్రీ నిండు రామకృష్ణారెడ్డి.

అమృతలూరు: శ్రీ పాగిడి జయరామరాజు.

ఒంగోలు: శ్రీ తాటిపర్తి చంద్రారెడ్డి.

పర్చూరు: శ్రీ చెరుకూరి శ్రీరామరెడ్డి.

కారంచేడు: శ్రీ వెంకటరమణారెడ్డి.

రాజమండ్రి నియోజకవర్గం

రాజమండ్రి, నవం 7: రాజమండ్రి నగరి నియోజక వర్గం నుంచి ప్రదేశ్ కాంగ్రెసు సభ్యులుగా డాక్టరు కె. ఎల్. నరసింహారావు ఎన్నికైనారు. వీరికి 59 వోట్లు - విరితో పోటీచేసిన శ్రీ ఉండవల్లి కొండగోటేశ్వరరావు (భారతీయ సేవక సమాజం) 27 వోట్లు వచ్చాయి.

జిల్లా కాంగ్రెసు సంఘ సభ్యులుగా యువజన కాంగ్రెసు కార్యదర్శి శ్రీ ఎర్రా మల్లన్న పోటీ లేకుండా ఎన్నికైనారు. (స్వ. వి.)

కాకినాడ పటణకాంగ్రెసు

కాకినాడ, నవంబరు 8: శ్రీ ఎమ్. తిరుమలరావు అధ్యక్షతన పట్టణ కాంగ్రెసు సభ్యుల సమావేశం మొన్న జరిగింది. శ్రీ యుతులు పి. రామసోమయాజులు, తిల్లాప్రగడ రామచంద్రరావుగారలు ప్రసంగించారు. యీ నియోజకవర్గాలనుంచి ఈ కిందివారు ప్రదేశ్ కాంగ్రెసు సభ్యులుగా ఎన్నికైనట్లు ప్రకటితమైంది.

వి. పోలవరం— శ్రీ పర్వి వెంకటరావు, తొండంగి— శ్రీ నల్లరెడ్డి నాయుడు, అనులూరు-శ్రీ ఎ వెంకటరావు, అంతర్వేదిపాలెం-శ్రీ దుదరాజు రామలింగరాజు, నరేంద్రపురం— శ్రీ నంతెన వెంకటనారాయణసుబ్బరాజు, తాతిపేట— శ్రీ పి. సత్యనారాయణరాజు. (స్వ. వి.)

పాలకొల్లు, నర్సాపురం జిన్నూరు నియోజకవర్గాలు

పాలకొల్లు, నవంబరు 7: పాలకొల్లు నియోజకవర్గంనుంచి శ్రీ అద్దేపల్లి సత్యనారాయణమూర్తి ప్రదేశ్ కాంగ్రెసు సభ్యుడుగా ఎన్నికయినారు. దీనికి 126 వోట్లూ విరితో పోటీచేసిన శ్రీ రాజా కొక్కర్లపూడి కుమారకృష్ణ నర్సింహరాజా బహదూర్ కు 88 ఓటూ వచ్చినవి. జిల్లా కాంగ్రెసుకు శ్రీ ముప్పె వెంకటనారాయణ ఎన్నిక అయినారు. వీరికి 129 ఓట్లు, విరితో పోటీచేసిన వుప్పుపాటి నరసింహవర్మకు 55 ఓటూ వచ్చినవి.

నర్సాపురం నియోజక వర్గంనుంచి పరకాల శేషావుతెలంగాణ ప్రదేశ్ కాంగ్రెసు సభ్యుడుగానూ, శ్రీ పెన్మెత్స జానకిరామరాజు జిల్లా కాంగ్రెసు సభ్యుడుగానూ పోటీలేకుండా ఎన్నికయినారు.

జిన్నూరు నియోజకవర్గంనుంచి శ్రీ దేవళ్ళ చిన పుల్లయ్య ప్రదేశ్ కాంగ్రెసు సభ్యుడుగానూ, శ్రీ గొడవర్తి రామచంద్రరావు జిలాకాంగ్రెసు సభ్యుడుగాను పోటీ లేకుండా ఎన్నికయినారు. (స్వ. వి.)

ప్రదేశ్ కాంగ్రెస్ తెలంగాణా ప్రతినిధులు

హైదరాబాదు, నవంబరు 7: వివిధ జిల్లాలనుంచి రాష్ట్రకాంగ్రెసు సంఘానికి పోటీలేకుండా ఎన్నికైనవారి జాబితా:

నల్లగొండ జిల్లా

శ్రీయుతులు: కె. రామకృష్ణారెడ్డి (నల్లగొండ-మునుగోలు) కె. వెంకటరామారావు (నల్లగొండ) ఎ. వాసుదేవరావు (మేళ్లచెరువు—మునగాల), పట్నాల రంగారెడ్డి (నందికొండ- హుజూరనగర్) రైనా నరసింహులు (దేవరకొండ). డి. నరసింహారెడ్డి (రామన్నపేట) యం. వాసేశ్వరరావు (హుజూరునగరు) పి. తిరుమలరావు (మార్యాపేట-గోరంట).

మహబూబ్ నగరుజిల్లా

శ్రీమతి టి. శాంతాబాయి—కల్వకుర్తి, యం. దామోదరరెడ్డి—షాద్ నగర్, కె. రంగదాసు-కొల్లాపూరు, పి. మాసుమంతిరావు—అడ్డాకుల్, రాజా రామేశ్వరరావు—వనపర్తి, ఆర్. రఘుపతిరెడ్డి-అత్మకూరు, పి. రాజమల్లయ్య—నారాయణపేట, కె. అచ్చుతరెడ్డి—మహబూబ్ నగరు, కె. సిద్దలింగప్ప—కొడంగల్, కె రామచంద్రారెడ్డి—నాగర్ కర్నూల్.

విజయనగరం కాలేజీలో సమ్మె

జరిమానా విధింపుకు ఆక్షేపణ

విజయనగరం, నవంబరు 7 ఒక్కొక్కరికి రు 2 చొప్పున 48 మంది విద్యార్థులు, విద్యార్థినులు జరిమానా విధించినందుకు నిరసనగా విశ్వవిద్యాలయ కళాశాల విద్యార్థులందరు నిన్న అకస్మాత్తుగా సమ్మె చేశారు.

కళాశాల విద్యార్థులలో కొందరు కొంతకాలంగా బాలికలపై ఉపాధ్యాయుల వివరాలు ఫిర్యాదులు పంపించినట. ఫిర్యాదులను పరిశీలించి అసభ్యంగా వ్యవహరించిన విద్యార్థులలో ఒక్కొక్కరికి రు 2 జరిమానా విధించుతూ ఈ గుర్తులు నిన్న వెలువడినవి. దానిమీదట ఈ సమ్మె జరిగిందని తెలిసింది. అయితే నిన్న సాయంకాలానికల్లా గజేపతి రాజు ఇచ్చిన హామీపై విద్యార్థులు తమ సమ్మెను విరమించారు. అధ్యాపకులు ఇచ్చిన ఫిర్యాదులు, 6 ప్రముఖ లు గుర్తులు కుట్రకుంద్రం. పనిముట్లు పెట్టుకున్నాయి

ఈ 'డాన్సు జాబ్లీ బృందం' మద్రాసులో రేపటినుండి రాత్రి 7 గంటలకు అన్నామలైహాల్లో ప్రదర్శనలు ఇస్తారు.

హైదరాబాదులో ప్రాంతీయ పరిశోధనా సంస్థ జరుపుతున్నదానికి శ్రీ నీలం సంజీవరెడ్డి ఈ నెల 7 వ తేదీన ప్రారంభించారు.

రాజ్యసభలో నిమ్న జాతుల ప్రాతినిధ్యం

ఆంధ్రప్రదేశ్ కార్యకర్తల తీర్మానం

హైదరాబాద్, నవంబరు 8: నిమ్న జాతుల లీగులో చేరి సంస్థను బలపర్చవలసిందిగా హరిజనులందరికీ కేంద్రగ్రామీణ శాఖ మంత్రి శ్రీ జగ్ జీవన్ రాం విజ్ఞప్తి చేశారు.

నేడు ఇక్కడ సమావేశమైన హరిజన, గిరిజన కార్యకర్తల పార్టీ మెంటులోనూ, రాష్ట్రశాసనసభలోనూ స్థానముల ప్రత్యేకంపు గడువును పొడిగించినందుకు, ఏకసభ్య నియోజకవర్గములను ఏర్పాటు చేయవలసినందుకు కేంద్ర ప్రభుత్వాన్ని అభినందించి అదేవిధంగా హరిజనులకు, గిరిజనులకు రాజ్యసభలో కూడా స్థానాలను ప్రత్యేకంగా వలసిందిగా కోరారు.

కులరహిత వర్గరహిత సంఘనిర్మాణమునకు విలువగా హరిజనులు, గిరిజనుల పట్ల కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానములు మారవలసిన ఆవశ్యకతనుకూడా తీర్మానంలో ఉదహరించారు.

శ్రీకాకుళం జిలా చేనేతవారి సమస్యలు

రెవెన్యూ బోర్డు సభ్యునికి విజ్ఞప్తి

శ్రీకాకుళం, నవంబరు 7: శ్రీకాకుళం జిల్లాలో 18000 చేనేత మగాలపై జీవిస్తున్న కొమటి చేనేత పారిశ్రామికుల దుస్థితినీ, ప్రస్తుత సమస్యలనూ వివరించనుకూ ఆం - ప్రదేశ్ చేనేత కార్మికుల అభివృద్ధికు - శ్రీ కాకిక బదరీనాథ్ నాయక్ రూ. 200 మంది చేనేత పారిశ్రామికులు రెవెన్యూబోర్డు సభ్యులు శ్రీ వి. వి. సుబ్బారావుగారికు, జిల్లా కలెక్టరు శ్రీ అవన్ అలీ ఖాన్‌కు శ్రీకాకుళం ఇం 24-వ తేదీన విజ్ఞప్తి సమర్పించారు.

చేనేత పారిశ్రామికులు ఎక్కువగా ఉన్న ప్రాంతాలలో చౌకగా కొనుగోళ్లను ఏర్పాటు చేయించవలసినదిగానూ, నష్టదీనేని అప్పుగా పెట్టుబడి ఇప్పించవలసినదిగానూ చేనేత పరిశ్రమకు పెట్టుబడి సమకూర్చేందుకు ప్రత్యేకముగా సహకార బ్యాంకును ఏర్పాటు చేయవలసినదిగానూ విజ్ఞప్తిలో కోరారు. చీరెలూ, ధోవతులు ఉత్పత్తిని శాస్త్రీయంగా చేనేత పరిశ్రమకు కేటాయించడం అవసరమన్నారు. (స్వ. వి.)

మద్రాస్‌కు 'డాన్సు' జూబ్లీబృందం రాక

మద్రాసు, నవంబరు 9: ఈ మెరికన్ 'డాన్సు జూబ్లీ బృందం' లెంగుబీచ్ నుంచి నిన్న ఇక్కడికివచ్చారు. 16 మంది సభ్యులుగల ఈ బృందం బెంగుళూరులో 5, 6 తేదీలలో రెండు ప్రదర్శనలు ఇచ్చారు.

డాన్సు జూబ్లీ కార్యక్రమం డైరెక్టరు శ్రీ రిండీ అలెగ్జాండర్ మీనాక్షీకాంతిమా నాన్ శ్రీయంలో పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ తమ ప్రదర్శనలు జయప్రదమైనాయనీ భారతీయ ప్రేక్షకులకు కళలను అర్థంచేసుకొని ఆనందించే తాహతు మెండుగా వుందనీ అన్నారు.

అదేమండి కేటిలరకు అమెరికన్ నృత్య పరివర్తనమును తిలకించ ప్రదర్శిస్తుందనీ, జానపద నృత్యానికి కార్యక్రమంలో ప్రాధాన్యత ఇవ్వనున్నదని శ్రీ రిండీ అలెగ్జాండర్ చెప్పారు.

మనమ్మలు ప్రత్యేక విమానంలో వచ్చారు కాని నందిలాది పొలాల బగుళుల వీరి సామానాలు, పరికరాలు బెంగుళూరునుండి లారీలో ఇక్కడికి చేర్చారు. వీరి నృత్యాన్ని ప్రదర్శన సామానులతో అల్యూమినియం కోటాలు కర్రనులు, 6 ప్రముఖ లు గుర్తులు కుట్రకుంద్రం. పనిముట్లు పెట్టుకున్నాయి

ఈ 'డాన్సు జూబ్లీ బృందం' మద్రాసులో రేపటినుండి రాత్రి 7 గంటలకు అన్నామలైహాల్లో ప్రదర్శనలు ఇస్తారు.

ఏలూరులో మురుగు పారుదల పథకం

5.84 లక్షలు అప్పు ఇప్పించాలని ప్రభుత్వానికి పురపాలక సంఘం విజ్ఞప్తి

(ఆంధ్రప్ర. తో' విలేఖరి)

ఏలూరు, నవంబరు 9 ఏలూరులో ప్రస్తుతం అనేక బజారుగుండ్లు పారుతున్న మురికినీటి కాలువల నిర్మాణం (డ్రెయినేజి) పథకానికి 2 పద్దుల క్రింద రు. 5.84 లక్షలు అప్పుగా ఇవ్వవలసినదిగా ప్రభుత్వానికి పురపాలక సంఘం విజ్ఞప్తి చేసింది. ఈ నెల 7వ తేదీనజరిగిన అసాధారణ సమావేశంలో ఇట్లా విజ్ఞప్తిచేసే తీర్మానం ఆమోదించారు. ఈ పథకం కింద ఇంతకు పూర్వం ఖర్చు అయినది రు 20 లక్షలలో రు 12 లక్షలు ప్రభుత్వం ఇచ్చిందని అధ్యక్షుడు చెప్పారు.

పురపాలక సంఘం తరఫున నగర్నకు సమర్పించే విజ్ఞప్తిని మరునాడు కూడా అసాధారణ సమావేశంలో పురపాలకులు ఆమోదించారు.

ఉద్యోగ నియామక మండలి సంఘం. కంటాకుల సంఘం సభ్యులను ఎన్నుకోవడంకు ఈ నెల 6 తేదీన ఏలూరు పురపాలక సంఘం సమావేశాలు రెండు జరిగినవి.

ఉద్యోగ నియామక మండలి సంఘం ఎన్నికల సమావేశానికి ప్రతిపక్ష సభ్యులు 14 మంది హాజరుకాలేదు. అధికారంలో ఉన్న పార్టీ అభ్యర్థి శ్రీరాజ వీరయ్య ఆధ్యక్షతనే సంఘానికి ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

కంటాకుల నిర్మాణ సంఘ సభ్యులత్వానికి అధికార పక్షం తరఫున శ్రీ చింతలపాటి సుబ్బారావు ప్రతిపక్షం తరఫున శ్రీ నరసారావు పేట సూర్యనారాయణ పోటీచేశారు. శ్రీ సుబ్బారావుకు 17, సూర్యనారాయణకు 18 వోట్లు వచ్చినవి. శ్రీ సుబ్బారావు ఎన్నికైనారు.

చేనేతకు రక్షణ కలెక్టరుకు విజ్ఞప్తి

ఏలూరు, నవంబరు 9 చీరలూ, నేతలు ఉత్పత్తిని చేనేత పరిశ్రమకు ప్రత్యేకించాలి. మిల్లులు తయారు చేయవలసిన వస్త్రాలను 40 అంగుళాల గజాలకు పరిమితం చేయడంద్వారా చేనేత పరిశ్రమకు రక్షణ కలుగజేయవలసిన అవసరాన్ని వివరించుతూ జిలా కలెక్టరుకు ఒక విజ్ఞప్తి పశ్చిమగోదావరి జిల్లా చేనేత కార్మికులు తరఫున ఒక రాయబారవర్గం సమర్పించారు.

చేనేత కార్మికుల ప్రతినిధులు శ్రీయుతులు ప్రగడ కోటయ్య అక్కిరాజు ఎన్. రాజారావయ్య, నీలి రామారావు గారలు ఈ రాయబార వర్గంలో ఉన్నారు. చేనేత పరిశ్రమకు పెట్టుబడినీ సమకూర్చేందుకు సహకార పద్ధతిలో కేంద్రబ్యాంకును ఏర్పాటు చేయడం అవసరమనీ, ప్రాథమిక సహకారసంఘాల వద్ద నిలవ ఉన్న వస్త్రాలను రాష్ట్ర చేనేత సహకార సంఘం కొని అమ్మకం చేయించేందుకు వీలుగా పడీలేని అప్పుగా రు 25 లక్షలు రాష్ట్ర చేనేత సహకార సంఘానికి ఇప్పించవలసినదని కూడా విజ్ఞప్తిలో సూచించారు. (స్వ. వి.)

నల్గొండజిలాలో సమితుల ఎన్నికలు

సగం కమ్యూనిస్టుల వశం

హైదరాబాద్, నవంబరు 9 నల్గొండ, చింతపల్లి బ్లాకు పంచాయతీ సమితులు కమ్యూనిస్టులు బలపరచిన స్వతంత్రులువశం అయ్యాయి. దీనితో నల్గొండజిల్లాలోని పది సమితులలో అయిదు కమ్యూనిస్టులవశం అయ్యాయి. మిగిలిన అయిదింటిలో కాంగ్రెసు గెలిచింది.

నల్గొండ పంచాయతీ సమితికి శ్రీ యం. రంగారెడ్డి అధ్యక్షుడుగా, శ్రీ కె. రామశిర్మ ఉపాధ్యక్షుడుగా ఎన్నికైనారు.

చింతపల్లి బ్లాకుకు శ్రీ కె. వాసుదేవరెడ్డిని అధ్యక్షుడుగా, వి. లక్ష్మయ్యనుఉపాధ్యక్షుడుగ ఎన్నుకున్నారు.

సుప్రీంకోర్టుకు అప్పీలు

దోనేపూడి దేవుళ్లకు హైకోర్టు అనుమతి

హైదరాబాదు, నవంబరు 9:— భాము ఇచ్చినతీర్పుపైసుప్రీంకోర్టుకు అప్పీలుచేసుకొనుటకు ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో ప్రధాన న్యాయమూర్తి శ్రీ చంద్రారెడ్డి, న్యా॥ మహమ్మద్ అహమ్మద్ అన్సారీలు. గుంటూరు జిల్లా, దోనేపూడిలోని ఆదినారాయణస్వామి, ఆంజనేయ స్వామి దేవుళ్లకు అనుమతి ఇచ్చారు. ఈ విషయంలో సుప్రీంకోర్టువారు పరిశీలించదగిన న్యాయసంబంధమైన అంశాలు కొన్ని ఉన్నవని న్యాయమూర్తులు అభిప్రాయపడారు.

చలమ సమీపాన వాన్‌కు ప్రమాదం

డ్రైవర్ మరణం

ఒంగోలు, నవంబరు 8: విజయవాడ నుంచి ఒంగోలు మీదుగా కర్నూలుకు 'ఇండియన్ ఎక్స్‌ప్రెస్', 'ఆంధ్ర' పత్రికలను తీసుకుపోతున్న వాన్‌కు ఒంగోలు-కర్నూలు రోడ్డుమీద దామచర్ల ఈ నెల 6 వ తేదీన ప్రమాదం జరిగిందని వార్త వచ్చింది. గాయపడిన వారిని నంద్యాల ఆసుపత్రిలో చేర్చారు. వాన్ డ్రైవరు ఆసుపత్రిలో మరణించాడు. (స్వ. వి.)

నంద్యాల పురపాలక సంఘం

ఉపాధ్యక్షుని ఎన్నిక

నంద్యాల, నవంబరు 9: ఈ నెల 6వ తేదీన జరిగిన నంద్యాల పురపాలక సంఘ సమావేశంలో ఉపాధ్యక్షుడుగా శ్రీ జి. నరసింహులు ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

తూ॥ గోదావరి జి॥ కాంగ్రెసు

కాకినాడ, నవంబరు 6: — అధ్యక్షుణ్ణి, కార్యవర్గాన్ని ఎన్నుకునేందుకు తూర్పుగోదావరి జిల్లా కాంగ్రెసు స్వాతంత్ర్య సమావేశం ఈ నెల 14 వ తేదీన జరుగుతుందని జిల్లా కాంగ్రెసు ఎన్నికోద్యోగి శ్రీ కె. సూర్యనారాయణ ప్రకటిస్తున్నారు (స్వ. వి.)

తోళ్ల పరిశ్రమలో కనీస మజూరీలు

ప్రభుత్వానికి రావుసంఘం నివేదిక

హైదరాబాద్, నవంబరు 9. తోళ్ల పరిశ్రమలో కార్మికులకు కనీస మజూరీలు నిర్ణయించేనిమిత్తం ఏర్పాటైన సలహా సంఘంవారు ప్రభుత్వానికి తమ నివేదికను అందజేసినట్లు తెలుస్తోంది. ఈ సంఘానికి పరిశ్రమల జాయింటు డైరెక్టరు శ్రీ జి. వి. రావు అధ్యక్షులు. మజూరీలను నిర్ణయించటమేగాక ఈ సలహా సంఘం తమ నివేదికలో తోళ్ల పరిశ్రమ అభివృద్ధికికూడా అనేక సిఫార్సులు చేసినట్లు తెలుస్తోంది.

అఖిలభారత చేతి పరిశ్రమల సప్తాహం

ఆంధ్రప్రదేశ్‌లో కార్యక్రమం

హైదరాబాదు, నవంబరు 8: అఖిలభారత చేతిపరిశ్రమల వారపు సప్తాహం డిసెంబరు నుండి 18 వరకు దేశవ్యాప్తముగా జరుగుతుంది.

ఆంధ్రప్రదేశ్‌లో ఈ సప్తాహం విజయవాడ, విశాఖపట్నం, రాజమండ్రి, ఏలూరు, కర్నూలు, నెల్లూరు మహబూబ్ నగర్, అదిలాబాద్, శ్రీకాకుళము. హైదరాబాద్‌లలో జరుగుతుంది. వుత్పత్తిశాలలకు కళాకారుల సమావేశాలు. వ్యాపారచావడి పోటీలు, సమావేశాల పోటీలు, ఉపన్యాస ప్రదానాలు జరుగుతాయి.

ఇందులకు కార్యక్రమ వివరాలను తయారుచేసే నిమిత్తం దక్షిణాంధ్ర ప్రతినిధులు నవంబరు 18 తేదీన హైదరాబాద్‌లో సమావేశం అవుతారు. ఈ సమావేశంలో శ్రీ జి. వెంకటాచలం, శ్రీమతి మంజుభాషిణీకూడా పాల్గొంటారు.

భమిడిపాటి రామసోమయాజి షష్టిపూర్తి

బొబ్బిలిరాజు, నవంబరు 7: కవి, చిత్రకారుడు నాటకకర్త, గాయకుడు రాధకుడు అయిన శ్రీ భమిడిపాటి రామసోమయాజి షష్టిపూర్తి ఉత్సవం ఈ నెల 18, 19, 20 తేదీలలో వైభవంగా జరపాలని ఏర్పాటు సంఘం నిశ్చయించినట్లు కార్యదర్శి శ్రీ కేశవప్రసాదు విశ్వేశ్వరావు తెలుపుతున్నారు. ఈ ఉత్సవానికి అంధ్ర ప్రజలు, అభిమానులు కవి మిత్రులు, సర్వ విధములా సహకరించాలని కోరినట్లు శ్రీయుతులు విశ్వనాథ సత్యనారాయణ, కొవ్వలపల్లి కృష్ణశాస్త్రి, పిలకా గణపతిశాస్త్రి, నుబిమాణిక్యం. స్థానం, సభ్యులు విజ్ఞప్తి చేస్తున్నారు.

కాకినాడలో తారాజువ్వల కాల్పులవల్ల 26 ఇళ్లు దగ్ధం

బాధితులకు పురపాలక సంఘ సహాయం

కాకినాడ, నవంబరు 8: తారాజువ్వల కాల్పుల కారణంగా బుధవారం 26 ఇండ్లు ఈ నెల 5 వ తేదీన పరకుర మంటలు అయినవి. నాదాపు రు 28000 నష్టం సంభవించింది.

6 వ తేదీన జగన్నాథపురం లంకా వారవీధిలో 6 ఇండ్లూ పాక్షికంగా కాలిపోయినవి. సుమారు రు 2 వేల నష్టం సంభవించిందనిఅంచనా. అగ్నిప్రమాద నివారణ దళం వెళ్ళి మంటలను ఆర్పివేశారు.

కాలిపోయిన ఇండ్ల యజమానులకు రు 50 లూ మూడేసి తాత్కాలికంగా ఆర్థికపరమైన ప్రమాదానికి లోబడి పునాదుల సంఘం సంతాపం వెలిబుచ్చింది. సమావేశంలో ఈ తీర్మానాన్ని శ్రీ పులా వెంకటరమణ ప్రతిపాదించారు. (స్వ. వి.)

దేవరకొండ సమితి

శ్రీ కె. కేశవులు దేవరకొండ పంచాయతీ సమితి అధ్యక్షుడుగా ఎన్నికయినారు. శ్రీ నారాయణరెడ్డి ఉపాధ్యక్షుడుగా ఎన్నికైనారు.

బస్వాపూర్ పంచాయతీ సమితి

హైదరాబాద్, నవంబరు 8: బస్వాపూర్ పంచాయతీ సమితి న్యాయవాది శ్రీ యస్. లింగయ్యరెడ్డి ఏకగ్రీవముగా అధ్యక్షులుగా ఎన్నికైనారు. శ్రీ బి. విఠల్ రెడ్డిని ఉపాధ్యక్షుడుగా ఎన్నుకున్నారు.

పూడూరు గ్రామపంచాయతీ

పాలకొల్లు, నవంబరు 7: పూడూరు పంచాయతీ అధ్యక్షుడుగా శ్రీ వెగ్గుకూరి వెంకట లక్ష్మీనరసింహరాజు ఏకగ్రీవముగా ఎన్నికయినారు.

దక్షిణ రైల్వే

స్టేషనులవద్ద పార్సిళ్లు వసూలు చేయుట, డెలివరీ యిచ్చుట

ప్రజల సౌకర్యముకొఱకు అనుబంధ రవాణాసౌకర్యాలు యీ రైల్వేలో అనేక స్టేషనులకు సంబంధించిన ప్రదేశములలో కిరుగుల సంబంధ పార్సిళ్ళు వసూలు చేయుటకున్ను, డెలివరీ యిచ్చుటకున్ను రాయితీలు ప్రారంభించుట ఒక పద్ధతి మరి ప్రదేశములలోనైనా ప్రజల సౌకర్యముకొఱకు సమయానికి పార్సిళ్లు అందజేయుటకు తగిన కిరాణాకొట్లు యీ పనిని చేయుటకు పూనుకొన్నచోట్ల చోట్ల యీ పద్ధతి యేర్పాటు చేయుటకు రైల్వే ప్రభుత్వము సర్వసిద్ధముగా నున్నది. కొత్త స్థలములకు యీ పద్ధతి ప్రవేశపెట్టు విషయమై రాగల సలహాలు సంతోషముగా అంగీకరించి అమలు జరపబడును.

చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు.

70 ఏండ్ల నుండి ప్రసిద్ధిగాంచినది.
అందరు కెమిస్టులవద్దను అంగడ్లలోను దొరకును
బాట్లీవాలా ఎగ్ మిక్సర్ మరియు మాత్రలు.
చలిజ్వరము ఇన్ఫ్లుయెంజా జ్వరములకు
Dr. H. L. Batliwalla Sons & Co.,
93-B, Portugeese Church Street, Dadar, Bombay-28.

అరవింద్
శ్రేష్ఠమైన వస్త్రములు
పర్టింగులు
పాప్లినులు
కోటింగులు
పలు రంగుల ప్రింటులు
బుటాలు
SANFORIZED
REGISTERED TRADE MARK of CLUETT PEABODY & CO. INC. U.S.A.
అరవింద్ మిల్స్ లిమిటెడ్.
అహమదాబాద్ - 2
"శాన్‌ఫరైజ్‌డ్" ట్రేడ్‌మార్కు రిజిస్టర్డ్‌యూసర్.

ఇది చాక్‌లెట్ వేళ....
CADBURY'S Drinking Chocolate
1 LB. NET 454 GRAMMES
ఏవేళైనా చాక్‌లెట్ వేళే,
క్యాడ్‌బరీస్ డ్రింకింగ్ చాక్‌లెట్ కోసం.
అది చాలా చిక్కనైనది....ఎంతో రుచిమైనది.
నేడే డ్రింకింగ్ చాక్‌లెట్‌ను రుచి చూడండి!
క్యాడ్‌బరీ అనగా శ్రేష్ఠమైనది!

గంటల పంచాంగం

విశ్వావసు సం॥ కార్తీక మాసం ఏకాదశి 1959 నం॥ నవంబరు 11 బుధవారం
మ॥ ఏకాదశి 7-31 ఉ॥ తా॥ రా॥ 8-1 వర్జ్యం 11-31 ల 13-14 కు.
మ॥ ద్వాదశి నవంబరు 12 గురువారం
ఉ॥ ద్వాదశి 8-57 దేవతి రా॥ 8-15 వర్జ్యం 16-8 ల 17-53 కు.

ఆంధ్రపత్రిక

ఒకటి లేయని యుపయోగిని
పరమపర యుపయోగము తన మనవళ్లకు కగుట
పౌనరుక్తి పని పీయనివికి
పరాయణము పరమదర పత్రముల కెల్లన్
(ఏపోళారతము)

ఏకాదశి మాసం సం॥ కార్తీక మాసం ఏకాదశి
బుధవారం

చైనా ప్రతిపాదన

సైనికబలం దురహంకారంతో మన దేశంపై దుర్రాక్రమణ సాగిస్తున్న కమ్యూనిస్టు చైనా సరిహద్దు వివాదపరిష్కారానికి ఒక "పద్ధతి"సూచిస్తూ భారత ప్రభుత్వానికి మొన్ననంపిన లేఖ గమనార్హమైనది. చైనా ప్రధాని చౌ ఎన్ లై నెహ్రూ పేర్వ్రాసిన ఈ లేఖ భారత ప్రధాని సెప్టెంబరు 26 న పంపిన లేఖకు ఒక విధంగా సమధానమనే భావించవచ్చు. భారతప్రభుత్వ అధిక్షేపణలకు ఇప్పటివరకు బలదర్పంతో, అసత్య ప్రతివాదనలతో మాత్రమే సమాధానాలు పంపుతూ వచ్చిన పెకింగ్ ప్రభుత్వం ఆకస్మికంగా ఎందుకిప్పుడు సరిహద్దు వివాదాల పరిష్కారాన్ని కోరుతున్నదో ఊహించలేము. లడక్ ప్రాంతమంతా తనదేనని, ఉభయ దేశాలకు మెక్‌మాహన్ రేఖ పరిహద్దే కాదని అనింబద్ధ వాదనలు చేయడమేగాక, అక్టోబరు 21 వ తేదీ ఏపాద సంఘటన (తొమ్మిదిమంది భారత పహరా పోలీసుల దారుణవధ) తన భూభాగంలోనే జరిగిందనికూడా చెప్పి తప్పు కప్పిపుచ్చుకోడానికి ప్రయత్నించిన చైనా హృదయ పరివర్తనం ఏర్పడే నందువల్లగాని, భారతదేశంలో తరతరాలనుంచి వస్తున్న గాఢ మైత్రిని చెడగొట్టుకోకూడదన్న సన్నాంకల్పంతోగాని ఇప్పుడు హఠాత్తుగా పరిష్కారప్రతిపాదన చేయడంలేదనే విషయం ప్రధాని చౌ ఎన్ లై లేఖవల్ల నే ఎవరికైనా సులభంగా స్పష్టపడుతుంది. ప్రధాని నెహ్రూ ఇప్పటివరకు చైనాకు వ్రాసిన ప్రతి లేఖలోనూ సరిహద్దుల విషయంలో ఏవైనా చిన్న తేడాలుగాని, అభిప్రాయ భేదాలుగాని వుంటే వాటిని స్నేహభావంతో పరస్పర సమాలోచనలద్వారా సద్దుబాటు చేసుకోవచ్చునని అతి సౌమ్యమైన భాషలో చెబుతూ వచ్చారు; అయితే భారతదేశానికి చెందిన విశాల భూభాగాలు (చైనా దేశపటాలలో చూపినట్లు 42 వేల చదరపు మైళ్లు) తమకు రావాలనే వికృత వాదనలను భారత ప్రభుత్వం ఎంతమాత్రం అంగీకరించడమేకూడా వారు ప్రతి లేఖలోను అసందిగ్ధమైన భాషలో స్పష్టపరిచి వున్నారు; ఇంతేకాదు; కొంత ఆస్వరంగానే అయినప్పటికీ మేలుకొని ముందు ముందు ఏర్పడగల క్షేమదాయాలను గమనించి సరిహద్దులలో పోలీసు కాపలాకు బదులు సైనిక రక్షణతో కూడిన కట్టుదిట్టాలను సైతం భారత ప్రభుత్వం ఇంకవలే చేసింది. ఈ నెల 4-వ తేదీన కొత్త అధిక్షేపణ పంపుతూ ఇక దుర్రాక్రమణను ప్రతిఘటించక తప్పదని కూడా పెకింగ్‌కు గట్టి హెచ్చరిక చేసింది; అవసరమైన మగుడ్రణంలో సైనిక ప్రయోగానికి సైతం సంకోచించేదిలేదని స్పష్టపరిచింది. లడక్ ప్రాంతములో భారతప్రభుత్వం ఏమాత్రం దూకుడుగా ప్రవర్తించినా, ఈశాన్య సరిహద్దున తిరిగి దెబ్బ తిస్తామని ఈ మధ్య హెచ్చరిక చేసిన చైనా, చైనా-భారత దేశాల నూగుకోట్ల మంది ప్రజల మైత్రిపట్ల ప్రేమ ఒలికిస్తూ ఈ రాజీ ప్రతిపాదన చేస్తున్నదంటే దాని అంతర్యమేమిటో అత్యంత శ్రద్ధతో పరిశీలించవలసి వుంటుంది. మన ఏమరుపాటు కనిపెట్టి సరిహద్దులపై దుర్రాక్రమణకు ఉపక్రమించిన నాడే చైనా భారతదేశాల చిరకాల మైత్రి దెబ్బతిన్నదనే విషయం మరువకూడదు; ఒకసారి మనస్సులు విరిగిపోయిన తర్వాత మైత్రి ఎంత వరకు సాధ్యమో ఆలోచించవలసి వుంటుంది.

ప్రధాని నెహ్రూ సెప్టెంబరు 26-న వ్రాసిన లేఖలోని అనేక అభిప్రాయాలతో తాము ఏకీభవించలేకపోతున్నామని చైనా ప్రధాని ఈ లేఖలో స్పష్టపరిచారు; అయితే యథాస్థితికి భంగంరాని ధోరణిలో సరిహద్దు సమస్యలు తేల్చుకోవలసి వుంటుందని సూచనలు పెడుతున్నారు. ఈశాన్య సరిహద్దులో మెక్‌మాహన్ రేఖకు పన్నెండు నార మైళ్ళు తమ సేనలు, అంతేదూరం భారత సేనలు ఖాళీచేసి సైన్యరహితమండలం సృష్టించి ఉభయులు సంభాషణలకు ఉపక్రమించాలనీ, పశ్చిమ దిశన ఇప్పుడు ఆక్రమించిన స్థానాలనుంచి కూడా అంతే దూరం ఖాళీ చేయాలనీ చైనా ప్రధాని అంటున్నారు. దీని పర్యవసానంగా మన ప్రాంతం నుంచే మన సేనలు తప్పుకోవలసి వస్తుంది; లడక్‌లో చొచ్చుకు వచ్చిన చైనా సేనలు లడక్‌లోనే వుండిపోవడం జరుగుతుంది. మన సరిహద్దులనుంచి మన సేనలను వెళ్ళిపొమ్మనేహక్కు చైనాకు ఎక్కడవున్నదో! అక్రమంగా ఆక్రమించిన స్థానాలనుంచి ఖాళీచేయవలసిన తక్షణబాధ్యత చైనా వారిమీదే వున్నది. చైనా ప్రధాని చౌ ఎన్ లై అనేక ద్వంద్వార్థాలకు తావిచ్చే ఈ లేఖ పంపడంలో నిజోద్దేశమే మిటో తేల్చుకోవాలి. సరిహద్దు వివాదపరిష్కారానికి ఏసమాలోచనైనా తానా క్రమించిన భారతప్రాంత మంతటినీ ఖాళీచేసినప్పుడే సాధ్యమని చైనాకు స్పష్టపరిచాలి. ప్రధాని చౌ ఎన్ లై లేఖను క్షుణ్ణంగా పరిశీలిస్తున్న భారతప్రభుత్వం తిరిగి ఏమరుపాటుకు స్థానమివ్వని ధోరణిలో దృఢంగా వ్యవహరిస్తుందనే ఆశించవచ్చు.

పార్లమెంటు సభ్యులకు వైద్య పసతులు

న్యూఢిల్లీ, నవంబరు 6: పార్లమెంటు సభ్యులకు ఈ 16 వ తేదీనుంచి ఆరోగ్య సేవా పథకం అమలుపరిచేస్తారు. ఆరోజునే లోక్‌సభ కొత్త కార్యాలయం సమావేశం ప్రారంభమవుతుంది.

ఇంగుకోసం రాజ్యాంగ భవనంలో మూడు చికిత్సా కేంద్రాలు ఏర్పాటు చేస్తారు. ప్రభుత్వోద్యోగులకు వలెనే పార్లమెంటు సభ్యులకూడా ప్రతినెల కొంతడబ్బు చెల్లించి వీటలో చికిత్స పొందవచ్చు.

జీవితభీమా వాణిజ్యసంస్థ శాఖలు

కాలికట్, నవంబరు 8: దక్షిణ భారతంలో జీవిత భీమా వాణిజ్యసంస్థ డివిజనల్ కార్యాలయాలు మూడింటిని త్వరలో కాలికట్, తిరుచిరాపల్లి, విశాఖపట్నంలో యేర్పాటు చేస్తారని తెలిసింది. కాలికట్ శాఖా కార్యాలయాన్ని డివిజనల్ కార్యాలయంగా మార్చేందుకు అధిక ప్రాముఖ్యం ఇస్తారట.

సరిహద్దు సమస్యపై నెహ్రూతో చర్చలకు చౌ సంసిద్ధత

ఉభయపక్షాల సేనలు 12½ మైళ్లు వెనుకకు మళ్లించి శాంతి మండలాలు నిర్మించాలని చైనా ప్రధాని ప్రతిపాదన

న్యూఢిల్లి, నవంబర్ 9: చైనా - భారత్ సరిహద్దు గురించి, ఉభయదేశాలకు సంబంధించిన ఇతర సమస్యలు గురించి భారత ప్రధాని నెహ్రూ, తానూ త్వరలో చర్చలు జరపాలని చైనా ప్రధాని శ్రీ చౌ ఎన్ లై ప్రతిపాదించారు.

ఆదివారంనాడు శ్రీ నెహ్రూకు ఒక లేఖ వ్రాస్తూ ఉభయదేశాల సాయుధదళాలు తూర్పు సరిహద్దులో మెక్‌మాహన్ రేఖకు 20 కిలోమీటర్లు (12½ మైళ్లు). పశ్చిమ సరిహద్దులో తమకు పూర్తి అధికారం, అజమాయిషీకల ప్రాంతంవరకు వెనుకకు తరలిపోవాలని శ్రీ చౌ సూచించారు.

భారతి-చైనాల తూర్పు హద్దులో మెక్‌మాహన్ రేఖవరకున్న భూభాగాలన్నింటిమీద భారతి ప్రభుత్వం పరిపాలనా యంత్రం పనిచేస్తున్నది. మెక్‌మాహన్ రేఖ అనేది భారతీయుల అంతర్జాతీయ సరిహద్దుగా వుంది. అలాంటిదానికి ఎసరును పన్నెండున్నర మైళ్ళవరకు తిన బలాను ఉపసంహరించవలసిన కమ్యూనిస్టు చైనా ప్రభుత్వం సూచించినప్పటికి, ఆరేళ్లకు దక్కుగా పన్నెండున్నర మైళ్ళవరకు భారతి సైన్యాల ఉపసంహరణ జరగాలనికోరడానికి వీలుకుదరని పరిస్థితులు కలుతున్నాయి: ఈ సరిహద్దులను చైనా దురాక్రమణ చేసిందని, లాంగ్జూ వద్ద సరిహద్దు రేఖనుదాటి ముందుకు వచ్చారని, మెక్‌మాహన్ రేఖవెంట ఇరువైపుల చోట్లకూడా సైనికులను వుంచారని, భారతి సరిహద్దు రక్షణ కేంద్రాలలోని కాపలావారిని చెదరిస్తున్నారని భారతి ప్రభుత్వం వాదనగా వుండనే విషయాన్ని ఈ సందర్భంలో వివరిస్తున్నారు.

ఇక ఉత్తరాన లడక్‌లోని సరిహద్దుల విషయంలో చైనాప్రధాని సూచన ప్రతిపాదించడానికి ఎంతమాత్రం వీలుపడనిదిగా వుందనికూడా కొట్టుతున్నారు. ప్రస్తుతం చైనావారు ఖైదాయించి వున్న ప్రాంతాలలోను, తమకుమక్కువందని చెబుతున్న భాగాలలోను పూర్వంనుంచి చైనావారు ఉన్నారనే వాదనను భారతిప్రభుత్వం నిరాకరిస్తున్నది. చైనావారు తమవిగా చెబుతున్న ప్రాంతాలమీద కొత్తగా ప్రభుత్వానికి దాని ద్వారా భారతిప్రభుత్వానికి పరిపాలనాధికారం చిరకాలంగా ఉంటున్నదని నూరు సంవత్సరాల క్రిందటి చిత్రపటాలలో కూడా ఈ భాగాలు భారతి భూభాగాలుగా చూపబడుతున్నవని వివరించారు. ఈ సరిహద్దులను 1847-48 లో సర్వే చేశారని, ఈ విషయాలను వివిధ కలిగిన వివాదమే లేదనుకూడా ఉదాహరిస్తున్నారు.

ప్రధాన మంత్రుల సమావేశం

చైనా-భారత ప్రధానులు వంటల సమావేశం కావాలనే ప్రతిపాదనకు సంబంధించినంతవరకు, అలాంటి సమావేశానికి ప్రాధాన్యం ఎప్పుడూ వుంటుందని, నేటి క్లిష్టపరిస్థితులలో దీనికి మరింత విలువవుందని, కనక నే దీనికి భారతిప్రభుత్వం హర్షిస్తున్నదని అంటున్నారు: ఎలాంటి వివాదాల పరిష్కారానికైనా, ఎప్పుడోనో చైనా శాంతియుతంగా చర్చలు కొనసాగించడానికి తాను వ్యక్తిగతంగా ప్రకటిస్తున్నారు కూడా. అయితే ఇలాంటి చర్చలకు ప్రాతిపదికగా, చైనా ప్రధాని సూచిస్తున్నట్లుగా తమకు పరిపాలనాధికారం వున్న మెక్‌మాహన్ రేఖ దక్షిణాంశాలోని ప్రాంతాలలో పన్నెండున్నర మైళ్ళ భారతి సేనలు ఉపసంహరించబడాలనడం, లడక్‌లోని చైనా ఆక్రమిత ప్రాంతాలను నిశేషంగా వదులుకోవాలనడం జరిగితే, అలాగకు అంగీకరించి, భారతి ప్రభుత్వం చర్చలకు సిద్ధపడడం అసంభవం కొనలదని స్పష్టం చేస్తున్నారు.

భారతి ప్రధాని సెప్టెంబరు 26 వ తేదీన చైనా ప్రధాని వ్రాసిన లేఖలో సూచించినట్లుగా చైనాతో స్నేహసంబంధాలకు భారతదేశం అత్యధిక ప్రాధాన్యమిస్తున్నది. అలా అని భారతదేశంలో అంతర్భాగంగా వున్న ప్రాంతాల భవిష్యత్తును గురించి చర్చించడానికి ఏ ప్రభుత్వం ఎన్నడూ అంగీకరించదు.

సైనిక ఉపసంహారంలోని అంతరార్థ

మెక్‌మాహన్ రేఖలోని లాంగ్జూకు సంబంధించినంతవరకు ఆ ప్రాంతాన్ని గురించి స్వల్పమైన సరిహద్దు తగాదా వున్నంగున, ఆ ప్రాంతంలో ఈమధ్యను వుంచిన చైనా సైన్యాలను పూర్తిగా ఉపసంహరించాలని, అలాచేసినప్పుడు దక్కడికి భారతి ప్రభుత్వం తన సైన్యాలను తిరిగి పంపబోవని ఇది వివరాలు సూచించింది.

ఇక ఇప్పుడు చైనా ప్రధానిచేస్తున్న ప్రతిపాదనల్లో, మెక్‌మాహన్ రేఖకు దినుకగా పన్నెండున్నర మైళ్ళ వరకు భారతి సైన్యాల ఉపసంహరణ అంటే, తన పరిపాలనా భాగ్యతలు ఉన్న 400 చదరపు మైళ్ళను సైన్యాలు లేకుండా చేయాలన్నమాట. ఇంగుకు భారతి ప్రభుత్వం అంగీకరించే అవకాశాలు ఎంతమాత్రం వుండవట.

అక్టోబరు 21 నే తూర్పు లడక్‌లో భారతి రక్షణ పోలీసులను చైనా సైనికులు హతంచేసిన ప్రాంతం కోంగ్ కా నుంచి 12½ మైళ్ళు, అటు పశ్చిమ సరిహద్దులో ఎగిరా తమకు ఏ ప్రాంతాలు పూర్తి అధీనంలో నవ్వుపోయినప్పటికీ తిరిగి పోవాలని చైనా ప్రభుత్వం ప్రతిపాదిస్తున్నది. ఖాళీ చేసిన ప్రాంతాలకు ఉభయపక్షాలు సాయుధదళాలను స్థావరాల నిర్మాణానికిని, గస్తీపనులకిని తిరిగి పంపరాదు. పరిపాలనా విధులకు శాంతి భద్రతల సంరక్షణకు పౌర పోలీసులనే మాత్రం అయా ప్రాంతాలలో వుంచవచ్చు.

సెప్టెంబరు 10 వ తేదీన భారతి ప్రభుత్వం వ్రాసిన లేఖలోకూడ ఇటువంటి ప్రతిపాదనఉన్నది. లాంగ్జూకు సరిహద్దులో మరొక్క పిటకు భారతి, చైనా సాయుధసేనలను పంపరాదని ఉభయపక్షాలదళాలు 40 కిలో మీటర్ల దూరంలో వుండాలని అప్పుడు ఢిల్లీ సూచించి వున్నది. ఈ దూరాన్ని యింకా పెంచవలసినదే చైనా ప్రభుత్వంకూడా ఆ విషయమే ఆలోచించగలదు. ఒక్కమాటలో చెప్పాలంటే, సంప్రతింపులద్వారా సరిహద్దులను అధికారపూర్వకంగాను, ఖచ్చితంగాను నిర్ణయించేవిధిదట కూడా పరిహద్దులలో శాంతిమండలాలు ఏర్పాటు చేయ్యడానికి పెకింగ్ సిద్ధంగా వున్నదన్నమాట. సరిహద్దు సమస్య కొరకుగా మనసేనలు ఏ పరిస్థితిలోను సంఘర్షణకు దిగకుండా చెయ్యడమే మాత్రమే వున్నది. మాయా సూచనకు భారతిప్రభుత్వం అంగీకరించే పక్షంలో దీని అమలుగురించి దౌత్య ప్రతినిధులు చర్చించవచ్చు. శాంతి మండలాల నిర్మాణానికి తీసుకొనదగు చర్యలను ఉభయప్రభుత్వాలు నిర్ణయించవచ్చు.

సరిహద్దులో పరిస్థితిని విషమంచేసే ఉద్దేశంకాస్త, చైనా-భారత స్నేహసంబంధాలను విచ్ఛిన్నంచేసే తీరంలో కాని చైనా ప్రభుత్వానికి ఎన్నడూ లేదు. ఉద్రిక్తతలను తగ్గించడమే మీ అభివృద్ధిమూలనని నేను విశ్వసిస్తున్నాను. 100 కోట్ల ప్రజల చిరకాల మైత్రికి ప్రతిపాదన అధారంగా శ్రేయస్కరమైన ఈ సమాధానానికి రావడానికి ఉభయప్రభుత్వాలు పక్కకృషి జరపగలవని ఆశిస్తున్నాను.

సరిహద్దు వివాదం గురించి, ఉభయ దేశాలకు సంబంధించిన ఇతర సమస్యలు గురించి చర్చలు జరిపే నిమిత్తం అనతి కాలంలో నే చైనా, భారత ప్రధానులు చర్చలు జరపాలని చైనా ప్రభుత్వం ప్రతిపాదిస్తున్నది.

మనం సకాలంలో సముచితంగా కార్యక్రమాలను కావాలని చైనా-భారత ప్రజలు ఆశిస్తున్నారు. మనం విరి ఆశయాన్ని నెరవేర్చాలని మన మైత్రిని భగ్నం చెయ్యడమే ప్రధానలక్ష్యంగా కలవారికి ఎట్టి అవకాశమివ్వరాదని కోరుతున్నాను. మీనుంచి త్వరలోనే సమాధానం రాగలదనిఆశిస్తున్నానుకూడా.

మీపట్ల నాకుగల సహృద్భావాన్ని గౌరవాభిమానాలను మరోసారు ప్రకటిస్తున్నాను.

ఇట్లు
(సం) చౌఎన్ లై
(చైనా ప్రధాని)

"అవకాశం జారవిడవరాదు"

చౌ ఎన్ లై లేఖపై కమ్యూనిస్టుల వ్యాఖ్య

న్యూఢిల్లి, నవంబరు 9; భారత కమ్యూనిస్టుపార్టీ నాయకుడు శ్రీ ఎస్. ఎ. డాంగే. చైనా ప్రధానినుంచి భారతిప్రధానికి కొత్తి లేఖ రావడాన్ని "శుంచిది"గా వర్ణించారు. మీటింగులో రెపటనుంచి సమావేశంకొనున్న పార్టీ జాతీయ సంఘం ఈ లేఖనుగురించి కూడా చర్చించనలదన్నారు.

పార్టీ కేంద్ర కార్యవర్గం సభ్యులు శ్రీ మాకినేని బసవపున్నయ్యగారు, చైనా ప్రధాని లేఖ "అయిడం ధైర్యంతో చేసిన సూచన" అన్నారు. ఉభయ దేశాల సైన్యాలను పన్నెండున్నర మైళ్ళ దూరం వెనక్కు ఉపసంహరించాలని సూచించడంద్వారా ఇక ముందు పాయుధసంఘర్షణకు అవకాశం లేకుండా చేయడానికి ప్రయత్నించారన్నారు. ఉభయ దేశాల ప్రధానులు వ్యక్తిగతంగా సమావేశమై చర్చలు జరపాలనే ప్రతిపాదన "హర్షనీయం"గా వుందని అంటూ "సమస్యను తేల్చివేయడానికిగాను ఈ అవకాశాన్ని భారతిప్రభుత్వం ఉపయోగించుకోవాలి" అని కూడా చెప్పారు.

భారతి కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కార్యవర్గం నేడు చౌ-ఎన్-లై కొత్తి లేఖనుగురించి క్లుప్తంగా చర్చించింది. మీటింగు సమావేశంలో వివరం గా చర్చలు జరుపుతాయి కార్యవర్గం అగు నాటికి సమావేశాలు పేటితో సమాప్తమైనాయి. పార్టీ నాయకుల చర్చలు ఇక మీటింగులో జరుగుతాయి. కార్యవర్గంలోని 25 మంది సభ్యులలో నూ శ్రీ ఎ. కె. గోపాలన్ మినహా మిగిలిన వారంతా సమావేశాలకు హాజరైనారు. శ్రీ గోపాలన్ ఆరోగ్యం సరిగా లేదని తెలుస్తున్నది.

నేటి సమావేశంలో దేశంలోని రాజకీయ పరిస్థితులనుగురించి చర్చలు జరిగాయి. "దేశంలో "మితవాద శక్తుల ప్రాబల్యం పెరుగుతున్నదనే" అభిప్రాయం ఈ చర్చలలో కొనసాగించిందట: ఏ అగ్రరాజ్యకూటంలోను చేరకుండా శ్రీ నెహ్రూ అనుసరిస్తున్న స్వతంత్ర నీతిమీదను, ప్రభుత్వం జరుపుతున్న అభ్యుదయ సంస్కరణల మీదను దేశంలో పెరుగుతున్న విమర్శలను "అరికట్టడానికి" కృషిచేయవలసివుంటుందని భావించారట. ప్రజల కష్టసుఖాలను ఆదరాగా తీసుకొని స్వప్రయోజనాలు కలిగిన వర్గాలు ప్రభుత్వం తీసుకొనే అభ్యుదయకరమైన చర్యలన్నింటినీ ప్రతిఘటిస్తున్నవని పార్టీ కార్యవర్గం తెలుంచి, ఈ పరిస్థితులలో కమ్యూనిస్టుపార్టీ నిర్వహించవలసిన పాత్రనుగురించి కొన్ని సూచనలు చేసిన పెక్కు సూచనలను పరిశీలించారట.

భారత యువ డాక్టర్ నైపుణ్యం

చిన్న చాకుతో హఠాత్తుగా చేసిన పెద్ద ఆపరేషన్

న్యూయార్క్, నవంబరు 8: ప్రసిద్ధ బ్రిటిష్ నటుని దెబ్బ తిన్న కాలును తెగనొట్టడానికి ఒక చిన్నబాకును, రక్తప్రవాహాన్ని అరికట్టడానికి ఒకపాత తాడును, పోలీసులారిని తాను ఎలా వినియోగించింది ఒక భారతీయ యువకడాక్టరు నేడిచ్చిన వివరించాడు.

ఈ డాక్టర్ పేరు శ్రీ పి. డి. శ్యాసుద్దీన్. వయస్సు 25. ఈ బ్రిటిష్ నటుని పేరు మార్టిన్ గ్రిన్. శనివారంనాడు శ్రీ గ్రీన్ కొనుగోలుపై అంతిమలోనిమోటారు గ్యారేజీలోకి పాతిలిప్తీసుకు వెళుతూవుండగా, ఆయన కాలుదాని తిలుపురెక్కకు, ఫుట్ ఫారానికి మధ్య ఇరుక్కపోయింది. అంబ్యులెన్సు డాక్టర్ శ్రీ శ్యాసుద్దీన్ ఈ కాలును పరీక్షించి, కాలును తెగగొట్టవలసి వుంటుందని చెప్పగా, నాకు నే ఆపని చేయమని శ్రీ గ్రీన్ చెప్పాడట. ఆవెంటనే యువకుడైన ఈ భారతీయ డాక్టర్, చిన్న చాకు, పాత తాడు, పోలీసులారితోనూ ఆపరేషన్ పూర్తి చేశాడట. బాధ లేకుండా చేయడానికి మార్ఫియిన్ ఇంజెక్షనులు యిచ్చినందుగా శ్రీ గ్రీన్ ఈ ఆపరేషనను చూస్తూ వున్నాడట. ఆయన ఆరోగ్యం బాగా వుందని ఆసుపత్రి అధికారులు చెప్పారు.

కాంగ్రెస్ ఎన్నికల బహిష్కారం

పంజాబ్ కాంగ్రెసు తిరుగుబాటుదార్ల నిర్ణయం

పాటియాల, నవంబరు 8. శాసనసభ కాంగ్రెసు పక్షానికి చెందిన సుమారు 12 మంది సభ్యులు తిరుగుబాటుదారులవర్గానికి చెందిన వారనని తిమక తెలుపు అభివర్ణించుకొని, నేడు ఇక్కడ సమావేశమై ఈ 11 వ తేదీన జరుగనున్న కాంగ్రెసుసంస్థ ఎన్నికలను బహిష్కరించాలని నిర్ణయించుకున్నారు.

వీరిలో ముగ్గురు పార్లమెంటు సభ్యులుకూడా ఉన్నారు.

ఎన్నికలు నిష్పక్షపాతంగా జరిపించేందుకు తెలుపబడిన ప్రయత్నాలు వ్యర్థమనటమేకాక, అధికారంలోఉన్న వర్గం వారు ఇంకా అధ్వాన్నంగా మారిందని తిరుగుబాటుదారులు ప్రకటించారు.

కేరళలో ఎన్నికలు

కేరళ శాసనసభా ఎన్నికలకు కాంగ్రెసు ఏర్పాట్లు గురించి కార్యవర్గం నేడు చర్చించినది. ఆ సమావేశంలో కాంగ్రెసు ఎన్నికల ఉద్యమం నిర్వహణానికి తాత్కాలికంగా ఒక పథకం కూడా తయారు చేసినది.

బొంబాయిరాష్ట్ర విభజన సమస్య నేటి సమావేశంలో చర్చకు రాలేదు. ఈ విషయాన్ని ఇంకా బొంబాయి సంఘం పరిశీలిస్తున్నది.

కాంగ్రెసు కార్యవర్గం రేపు తిరిగి సమావేశం అవుతుంది. బొంబాయి సంఘం కూడా రేపు సమావేశం కానున్నది

కాంగ్రెసు అధ్యక్షుని ఎన్నిక

అభ్యర్థి పత్రాల దాఖలుకు నవంబరు 25 ఆఖరితేది

న్యూఢిల్లీ, నవంబరు 9. కాంగ్రెసు అధ్యక్షుని ఎన్నికకు అభ్యర్థి పత్రాలు అందుకొనడానికి నవంబరు 25 ఆఖరి తేదీగా కాంగ్రెసు కార్యనిర్వాహక వర్గం నేడు నిర్ణయించినది.

అధ్యక్షు పదవికి ఎవరిని అభ్యర్థిగా నిలబెట్టేది ఇంకా తెలియలేదు.

తిరిగి అధ్యక్షు పదవికి పోటీచేయడానికి శ్రీమతి ఇందిరా గాంధీ నిరాకరించినట్లు అధికార వర్గాలవారు చెప్పారు. అందుచేత మరొక పర్యాయం అధ్యక్షు పదవి నిర్వహించడానికి ఆమె సమ్మతించే అవకాశాలేదని వారు అన్నారు.

అనుకున్నట్టుగా తిరిగి పోటీ చేయ శ్రీమతి ఇందిరాగాంధీ అంగీకరించేటట్లు చేయడానికి ప్రయత్నాలు కొనసాగుతున్నవని తెలుస్తున్నాయి.

"చైనావారికంటె మన కమ్యూనిస్టులు హీనులు"

ఇందిర విమర్శ

వాషింగ్టన్, నవంబరు 9: అఖిల భారత కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి ఇందిరాగాంధి "అమెరికా న్యూస్ అండ్ వర్ల్డ్ రిపోర్ట్" అనే అమెరికా వారపత్రిక న్యూఢిల్లి బిలేకరితో జరిపిన ఒక గోష్ఠిలో "ఒక విధంగా మనకే చైనా, సోవియట్ కమ్యూనిస్టులకంటె భారత కమ్యూనిస్టులు హీనులు"ని వ్యాఖ్యానించారు.

"చైనా కమ్యూనిస్టులు చైనావారు, రష్యన్ కమ్యూనిస్టులు రష్యావారు. భారత కమ్యూనిస్టులు భారతీయులేమో నాకు తెలియదు. చైనా కమ్యూనిస్టులు ఏమి చేస్తున్నా అది తమ దేశంకోసం చేస్తున్నారు. వారి విధానం సవ్యమైనదా కాదా అన్నది వేరే విషయం" అని ఆమె అన్నారు.

చైనా-భారత్ సరిహద్దు వివాదం విషయంలో చైనా తన బలం ప్రదర్శించడమే ప్రధాన లక్ష్యంగా పెట్టుకొన్నట్లన్నదన్నారు. భారతదేశంలో పరిలేనామాకు ఆ క్రియ మిశ్రమ టిబెట్‌లో చైనావారి చర్యలపట్ల భారతి ప్రభుత్వం అనుసరించిన వైఖరి చైనా వారిని ఆగ్రహావేశపరులను చేసి వుండవచ్చునని కూడా కాంగ్రెస్ అధ్యక్షులురాలు పేర్కొన్నారు.

లండన్‌లో భారత ఆహారమంత్రి శ్రీ పాటిల్

లండన్, నవంబరు 8. భారత ఆహార, వ్యవసాయమంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ నేడు పారిస్‌నుంచి విమానంమీద ఇక్కడకు వచ్చారు. బ్రిటిష్ ప్రభుత్వం అతిథిగా ఆయన ఇక్కడ మూడు రోజులు వుంటారు. బ్రిటిష్ ప్రధాని శ్రీ మాక్మిలన్‌ను. వ్యవసాయమంత్రి శ్రీ జాన్ హారోను కలుసుకుంటారు. హార్వెస్టన్‌లోని వ్యవసాయ పరిశోధన కేంద్రాన్ని సందర్శిస్తారు. భారత వాణిజ్య మండలి విందులో పాల్గొంటారు. భారత, బ్రిటిష్ జర్నలిస్టుల సమావేశంలో ప్రసంగిస్తారు.

లేఖలు

ఆదాయాన్నిబట్టి తరగతుల నిర్ణయం

ఆర్యా, రాజ్యాంగంలో వెనుకపడిన తరగతుల ఆభ్యున్నతికని కొన్ని ప్రత్యేక సౌకర్యాలు యేర్పాటుచేసిన ఫలితంగా ఉద్యోగాది సౌకర్యాలు పొందడానికని ఆయా కులాలవారు తమను ఇంకా కొంత కాలంపాటు వెనుకపడిన తరగతులుగానే పరిగణించితే బాగుండునని భావించడం ఎక్కువవుతోంది. పెద్దకులాలు అని అనుకునే కోమటి, కమ్మ, బ్రాహ్మణ వర్గాలలో ఆర్థికంగా వెనుకపడే, ఉద్యోగాది సౌకర్యాలేమీ అందక బాధపడుతున్నవారు చాలామంది ఉన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలలో అటువంటివారికి విశ్వాసం పోతోంది. ఇప్పటి పద్ధతిని మార్చి ప్రతి వ్యక్తికీ తగినంతే అవకాశం, ప్రాముఖ్యం ఇచ్చేటు చూడడం అవసరం. వెనుకపడిన తరగతుల నిర్ణయం వ్యవహారాన్ని భారతి ప్రభుత్వం పునః పరిశీలిస్తున్నదని ఇప్పుడు. ఈ విషయంలో బొంబాయి ప్రభుత్వం మూడందవేల సాలుకు రు 900 లదాయం వచ్చే కుటుంబాలను వెనుకపడిన తరగతులుగా నిర్ధరించి ప్రత్యేక సౌకర్యాలు కలిపించనున్నదని వార్తలు వస్తున్నవి. ఇది సమర్థనీయమైనదిగా కనిపిస్తోంది. మన రాష్ట్రంలో కూడా వ్యక్తుల ఆదాయపట్టికలనూ, కుటుంబాల ఆదాయ పట్టికలనూ తయారు చేయించి తక్కువ ఆదాయం వచ్చే వారిని వెనుకపడిన తరగతిగా భావించి, వారి అభ్యున్నతికి తగు సౌకర్యాలు కలుగజేసే బాగుంటుంది.

చేతాపల్లి బత్తుల వెంకటరామిరెడ్డి
శ్రీ శారదా నికేతనమండలి కార్యదర్శి.

బీహారులో నూనెశుద్ధి కర్మాగారం

పాట్నా, నవంబరు 8: బీహారులో ఉద్దేశించిన బరౌనీ నూనెశుద్ధి కర్మాగారాన్ని తిలరాత రైల్వేసైడనుకు వైరుతి దిక్కు నవున్న జిమీగా అనే చోట నాటుకోవాలని స్థలనిర్ణయం జరిగినట్లు తెలియవచ్చింది.

రసాయనిక ఎరువుల కొరత

ఆర్యా, పరిమళ్ళిలో రసాయనిక ఎరువులు వాడకము, దానివల్ల పంట ఎక్కువగా రాడము అందరికీ తెలిసినదే. ప్రభుత్వంకూడా రసాయనిక ఎరువుల వాడకమును ప్రోత్సహించాలని. ఈ సంవత్సరం రసాయనిక ఎరువులకొరకై రైతులు పడ్డున్న బాధ వర్ణనాతీతం. మామూలుగా ఈ రసాయనిక ఎరువుల మూట చిన్నది. గత 19-52 సమయాలయితే, బొకుమార్కెటులో గా 28 మొదలు రు 30 లు వరకూ అమ్ముతున్నారని తెలుస్తున్నది. రైతులు ఇప్పటికి పది పదిహేను రోజులుగా కడప పట్టణంలో ఎగువులకోసం కొచుకు వస్తున్నారు, పల్లెలనుంచి పట్టణానికి, పట్టణమునుంచి పల్లెలకు తిగుగుతూ ఇబ్బందులు చేసుకొంటున్నారు ఈ రసాయనిక ఎరువుల కోసం-ఆపరేటివ్ మార్కెటింగ సొసైటీలద్వారా పంచే ఎరువులు అయినవి గానీ, రైతుకు కొనసేవ ఎరువులో కనీసం నాలుగవ భాగమైనా చిక్కడం లేదు. ఎకరాకు 24 కిలోల ఎరువు కావలసి వుండగా ఎంతో కష్టంమీద రెండు కిలోలమాత్రం ఇస్తున్నారు. అదికూడా గ్రామానుసారం. రెండేళ్ళనుంచి ఎరువుల కేటు తీవ్రతర మవుతూన్నే చేసుకొని సొసైటీ ప్రెసిడెంటులవద్దకు వారే, వారు ఇంకా తెలుకు కోటా రాలేదని, ఎప్పుడొచ్చేది చెప్పలేమనీ, రైతులను అగమ్యగోచర పరిస్థితిలో వుంచుతున్నారు. అదును మారిపోతే పైర్లు చెడిపోతాయని ఎంత ఖరీదేనా పెట్టి కొనడానికి ఏకొద్దిమంది రైతులకో తాహతు ఉంటుంది. తెలుబాధ చేయుకోలేక నానా అవస్థలుపడి ఏకొంచెమో సంపాదించుకొని వుపయోగించుకొంటున్నారు. చిన్నచిన్న రైతులు ఎక్కువ ధర పెట్టి కొనలేక, పరిలయిన ధరకు చిక్కక, అదును మారిపోతుందే, పంట నాలుగవభాగమైనా రాలదే, అని బాధపడుతున్నారు.

జిల్లాకు రావలసిన ఎరువులకోట

వ్యవసాయ అభివృద్ధికి ప్రత్యేక మండలి

ప్రజాసోషలిస్టు పార్టీ సూచన

బొంబాయి విభజన ప్రతిపాదనకు హర్షం: కేరళ ఎన్నికలలో పొత్తుకు సమ్మతి

బొంబాయి, నవంబరు 9: ఆహారం విషయంలో దేశం స్వయంపోషకంగా వుండేటట్లు చేయటానికి కేంద్రప్రభుత్వం ఒక వ్యవసాయ అభివృద్ధిమండలిని ఏర్పాటు చేయాలని ప్రజా సోషలిస్టుపార్టీ నేడు సూచించింది.

అయిదు రోజులనుంచీ ఇక్కడ జరుగుతున్న ఈ పార్టీ రజతోత్సవ మహాసభ నేటిరాత్రి చాలా ప్రొద్దుపోయిన తర్వాత సమాప్తంఅయింది.

వచ్చే సంవత్సరానికి పార్టీ అధ్యక్షుడుగా శ్రీఅశోక్ మెహతా ఏకగ్రీవంగా ఎన్నికైనారు. ప్రధాన కార్యదర్శిగా శ్రీ ఎస్. జి. గోరే తిరిగి ఎన్నికైనారు.

ఇవ్వాళే పదిగంటలసేపు జరిగిన సమావేశంలో బొంబాయిరాష్ట్ర విభజన ప్రతిపాదనను హర్షిస్తూనూ, కేరళలో ప్రజా సోషలిస్టుపార్టీ కాంగ్రెసు, ముస్లిం లీగులతో చేసుకొన్న ఎన్నికల ఏర్పాటును ఆమోదిస్తూనూ, వ్యవసాయ అభివృద్ధిమండలి నొకదాన్ని ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వానికి సూచిస్తూనూ తీర్మానాలు చేశారు.

ఇంకొక తీర్మానంలో చైనా దురాక్రమణవల్ల దేశానికి ఎదురైన కొత్త పరిణామాలనుముఖ్యంగా పేర్కొని, దేశీయ తటస్థగల పార్టీ కార్యక్రమం తా. "మన స్వాతంత్ర్యానికి వాటిల్లుతున్న అపాయాన్ని గురించి జనసామాన్యానికి క్షుణ్ణంగా తెలియచేయటం ప్రధాన కర్తవ్యంగా పెటుకోవాలి"ని కోరారు.

ప్రభుత్వం ప్రస్తుత తాత్సారాన్నీ, తప్పటడుగులనూ వదిలివేసేటట్లు చేయకపోతే ఇంతగా ఇక కొలది వారాలలో ప్రజా సోషలిస్టుపార్టీ ప్రజాభిప్రాయాన్ని బ్రహ్మాండంగా సమీకరించాలనికూడా ఈ తీర్మానంలో వుంది.

వచ్చే యేడాదిలో పార్టీ సభ్యత్వం రెట్టింపు అయేటట్లు (ఇప్పుడువున్నది 3 లక్షలు) చేయాలనీ, కనీసం 2 లక్షల గ్రామాలకైనా పార్టీ పతాకాన్నూ, పంచశీలాన్ని కొనిపోవాలనీ కూడా తీర్మానించారు.

శ్రీ అశోక్ మెహతా తమను అధ్యక్షులుగా ఎన్నుకొన్నందుకు ధన్యవాదాలు తెలుపుతూ, వ్యవస్థాపన దృష్టి పార్టీ 'మంచివూపు'లో వున్నదనీ, రామన్న పరిణామాలలో ధైర్యంతో వ్యవహరించగలదనీ అన్నారు. విభిన్న అంతస్సులలోని కార్యకర్తలు పార్టీ తీర్మానాలను ఆదరణలో పెట్టటానికి కష్టపడి పని చేయాలన్నారు. ప్రజా స్వాస్థ్యవాదం అనే తమ లక్ష్యంకోసం నిస్వార్థంగా పని చేసే సామాన్యజనుల పార్టీ కనుక భవిష్యత్తు ప్రజా సోషలిస్టుపార్టీదేనని కూడా శ్రీ మెహతా అన్నారు.

అచ్యుతపట్వర్ధన్ హితవు

విభిన్న రాజకీయపక్షాల ముఖ్య సంబంధాలంతవ్యాల విషయంలో నేమి, ఒకపక్షానికి చెందిన వివిధవ్యక్తుల పరస్పర సంబంధాలంతవ్యాల విషయంలోనేమి ఈ రోజుల్లో అగ్రగామి నిస్పృహ కనబడిపోతోందనీ, ఇది మంచి పరిణామం కాదనీ శ్రీ అచ్యుతపట్వర్ధన్ నేడు ముంబాయిలో మాట్లాడుతూ అన్నారు.

(గతంలో సామ్యవాదోద్యమ మూల పురుషులలో ఒకడైన శ్రీ పట్వర్ధన్ కొన్నాళ్ళు ఈ పార్టీ అధ్యక్షుడుగా వుండి, ఆ మధ్య ఆ జట్టునుంచి విరమించిన సంగతి తెలిసినదే.)

శ్రీ పట్వర్ధన్ ఇవ్వాళే మహాసభకు హాజరవటానికి వచ్చారు. శ్రీ ఎన్. జి. గోరే ఆయన వెంట వుండి వేదిక మీదకి తీసుకు వెళ్ళారు. ప్రతినిధులూ, ప్రేక్షకులూ అంతా లేచి నిలబడి ఆయనపట్ల తమ భక్తి గౌరవాలను ప్రకటించారు. 'అచ్యుత పట్వర్ధన్ జిందాబాద్' అని నినాదాలు చేశారు. ఆయనను హార్దికంగా ఆహ్వానించారు.

శ్రీ పట్వర్ధన్ తమ ప్రసంగంలో ఇంకా ఇట్లా అన్నారు: మతోన్మాదాన్ని సమర్థించటం గురించి చర్చించేటప్పుడు గానీ, పరోక్షపారీ లేదా ఉదాహరణకు కమ్యూనిస్టు పార్టీని తీసుకొంటే, మీ పైభరినిగురించి చర్చించేటప్పుడుగానీ ప్రగతి శత్రువులనీ దూరంగా వుంచాలి. ఉత్కర్షరహితంగా చర్చలు సాగించాలి.

ఆహారసమస్యపై తీర్మానం

ఆహార సమస్యపై మహాసభ చేసిన తీర్మానంలో ఇంకా ఈడుకున్న అంశాలున్నాయి: ప్రణాళికలలో వ్యవసాయ అభివృద్ధికి ఆర్థిక ప్రాధాన్యం ఇవ్వాలి. ఆహారం విషయంలో స్వయం పోషకత్వాన్ని సాధించటం ప్రణాళిక లక్ష్యాలలో ప్రధానమయినదిగా వుండాలి. పెరుగుతూవున్న తలకిక్కడ్డీపై పరపతి, మంచిరకం విత్తనాలు ఎరువులూ తక్కువధరలకు నీటిపారుదల, గిడంగి సరుపాయాలూ సమకూర్చటం ద్వారా తీవ్రతరమైన సాగుకు రైతును ప్రోత్సహించాలి.

సేవా సహకార సంఘాలను ఏర్పాటు చేయించాలి. సహకార సమష్టి సేద్యాన్ని ప్రోత్సహించాలి. పెద్ద పెద్ద క్షేత్రాలను రైతు సహకార క్షేత్రాలుగా మార్చించాలి. భూపరిమితి నిర్దిష్ట ప్రమాణాన్ని నిర్ణయించే శాసనాలను త్వరలో చేయించాలి. అవిధంగా అదనమైనవిగా తేలే భూములను గ్రామపంచాయతీలకు ఇచ్చి భూములులేని కార్మికుల సహకార సంఘాల ద్వారా వాటిని సాగు చేయించే ఏర్పాట్లు చేయాలి.

కొండచెరియు విరిగిన ప్రమాదం

ఏడుగురు మరణం: అరుగురికి గాయాలు

బొంబాయి, నవంబరు 9: బొంబాయి నగరానికి 15 మైళ్ళ దూరంలో వున్న ఘాట్కోపరి కొండలో చెరియ విరిగి పడినందుగను, అక్కడ త్రివ్వకం పని చేస్తున్న వారిలో ఏడుగురు రాళ్ళ కింద పడి మరణించారు. అరుగురికి గాయాలు తగిలాయి. అందులో ముగ్గురు తీవ్రంగా గాయపడారు. కనిపించని వారికోసం పోలీసులు రాత్రి పొద్దుపోయేవరకు ఇక్కడ గాలిస్తున్నారు. గాయపడిన వారిలో ముగురికి కిట్లు కట్టి పంపించి వేశారు.

శాంతాక్రుజ్ విమానాశ్రయం అభివృద్ధి ఏర్పాట్లలో భాగంగా ఈ కొండ చెరియను పడగొట్టడానికి 80 మంది కూలీలు పని చేస్తున్నారని అక్కడ వున్న పబ్లిక్ కర్మాగారాల ప్రతినిధి ఒకరు చెప్పారు.

పని ప్రారంభించిన కొన్ని నిముషాలలోనే కొన్ని బండలు టన్నుల మట్టి, రాళ్ళు కింద పడిపోగా, వాటిలో డజనుమంది చిక్కుకు పోయారంట.

వెంటనే 150 మంది హోంగార్డులు, అగ్నిమాపకదళం వారు అక్కడికి వచ్చి రాళ్లను మట్టిని తొలగించి, అయిదు శవాలను బయటికి తీశారు. గాయాలు పడినవారిని వెంటనే ఆసుపత్రికి తీసుకు పోయారు. బుల్ డోజర్లు, క్రేనులు రప్పించి, రాళ్ళను, మట్టిని ఎత్తివేయిస్తున్నారు.

వచ్చేనెల ఢిల్లీకి నేపాల్ ప్రధాని రాక

భారత భూభాగంపై చైనా దురాక్రమణ గూర్చి చర్చలు

కలకత్తా, నవంబరు 9: నేపాల్ ప్రధాని శ్రీ బి. పి. కోయిరాలా వచ్చే నెల ప్రారంభంలో అధికారికత్యాత్రకు ఢిల్లీ దర్శిస్తారని ఇక్కడి అభిజ్ఞవర్గాల ద్వారా తెలుస్తున్నది.

ఉభయదేశాలకు సంబంధించిన వ్యవహారాలు గురించి శ్రీ కోయిరాలా ఢిల్లీలో ప్రధాని శ్రీ నెహ్రూతో చర్చలు జరుపుతారని కూడా తెలుస్తున్నది. భారతి భూభాగంపై చైనా దురాక్రమణం కూడా చర్చకురావచ్చు.

ప్రధాని నెహ్రూతో సంబూర్ణానంద్ చర్చ

న్యూఢిల్లీ, నవం 9: కేరళ ప్రభుత్వ మాజీ ముఖ్యమంత్రి శ్రీ ఇ. ఎమ్. ఎస్. సంబూర్ణానంద్, కేరళరాష్ట్ర కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ ఎమ్. ఎస్. గోవిందన్ వారియర్ నేడు ప్రధాని శ్రీ నెహ్రూను కలుసుకొన్నారు.

రాష్ట్రపతి ఆమోదించవలసి ఉన్న కేరళ బిల్లులకోసం చర్చించి వారు ప్రధాని కాంగ్రెస్ చర్చలు జరిపేందుకు ఢిల్లీ వచ్చారని, వాటిని సత్వరమే ఆమోదించవలసిన అవసరం ఉన్నదని నివేదించారని తెలుస్తున్నది.

కీ॥ శే॥ కురుగంటి సీతారామయ్య

మైసూర్ విశ్వవిద్యాలయ తెలుగు సంఘం సంతాపం

హైదరాబాద్, నవంబరు 9:— మైసూరు విశ్వవిద్యాలయం తెలుగు సంఘం ఆచార్యులు కె. సుబ్బరామప్ప అస్వస్థతను సమావేశపరిచి సంతాప తీర్మానం చేసినట్లు మైసూరు నుండి వార్త అందింది. తెలుగు సాహిత్యానికి ఆచార్య కురుగంటి సీతారామయ్య చేసిన సేవను శ్రీ సుబ్బరామప్ప అభినందనలు తెలిపారు.

చౌకదుకాణాలు

గుంటూరుజిల్లా వ్యవసాయ కూలీ కార్యవర్గం వినతి

గుంటూరు, నవంబరు 8: వ్యవసాయ కూలీల సహకార సంఘాల యాజమాన్యాన చవక గుడ్డకొట్టులను ఏర్పాటు చేయించి చవకగా ఆహారధాన్యాలను సప్లయి చేయించవలసినదిగా ప్రభుత్వానికి గుంటూరుజిల్లా వ్యవసాయ కూలీ కాంగ్రెసు కార్యవర్గం విజ్ఞప్తి చేసింది. కిందటి నెల 31 వ తేదీన జరిగిన ఈ సమావేశానికి శ్రీ గొట్టిపాటి ఆనందరావు అధ్యక్షత వహించారు.

క్రియుతులు అళ్ళి రామకోటయ్య, కొక్కిలిగడ్డ కనకయ్య, బోరుగడ్డ బందెనం, జి. లాజరస్, బత్తుల కోటయ్య, వేముల కేశవదాసు మొదలైన వారు సమావేశానికి వచ్చారు.

వ్యవసాయకూలీల సమస్యలను క్రియుతులు ఆనందరావు, రామకోటయ్యగారలు వివరించారు. వ్యవసాయ కూలీల కనీసవేతనాల నివేదికను త్వరగా ప్రచురించి వలసినదిగా ప్రభుత్వానికి ఒక తీర్మానంలో విజ్ఞప్తి చేశారు.

హైదరాబాదు కౌలుదారీ చట్టం

పరంగల్లు న్యాయవాదుల సూచన

వరంగల్లు, నవంబరు 5: హైదరాబాదు కౌలుదారీ, వ్యవసాయ భూముల బట్టాఅధికారాలు ప్రసుతం తివాసీల్ జార్ల కూ ట్రిబ్యునల్సుకూ ఉన్నవి. ఆ అధికారాలను జిల్లా మున్సిఫ్ లకు ఇచ్చి, అందుకు సంబంధించిన అప్పీళ్ళను విచారించే అధికారం సబ్ కోర్టులకు ఇవ్వడానికి వీలుగా చట్టాన్ని సవరించవలసినదిగా ప్రభుత్వానికి వరంగల్లు న్యాయవాదుల సంఘం సూచించింది.

భవనాల అద్దెలను అదుపులో పెట్టే అధికారిగా జిల్లా మున్సిఫ్‌ను నిర్ధారించడానికి వీలుగా హైదరాబాదు భవనాల కంట్రోలు చట్టాన్ని సవరించవలసినదిగా కూడా సూచించారు.

సభలు-సమావేశాలు

ఆంధ్రప్రదేశ్ వనుకబడిన తిరుగుబాటు ప్రత్యేక మహాసభలు జనవరి 1, 2 తేదీలలో జరపాలని ఆహ్వాన సంఘం నిశ్చయించినట్లు కార్యదర్శి శ్రీ జె. బి. ఎస్. రావు ప్రకటిస్తున్నారు. విరాళాలు తమ పేర, జవహర్ కాలేజి, గుంటూరు, చిరునామాకు పంపుతున్నందుగా కోరుతున్నారు.

హైదరాబాదు, నవంబరు 10: — కొయిలకుంట్ల సబ్ జైలునుండి నవంబరు 6-వ తేదీన పరారీ అయిన బోయవెంకటయ్యను తుంగతుర్తి గ్రామంలో బ7- తేదీన పట్టుకొన్నారు.

'పశువులలో పారుడు వ్యాధి నిర్మూలించాలి'

అఖిలభారత ఉద్యోగుల సమావేశంలో రాష్ట్ర వ్యవసాయమంత్రి హెచ్చరిక

హైదరాబాద్, నవంబరు 10: దేశంలో ప్రతి రెండు నిమిషాలకు ఒక పశువు పారుడువ్యాధికి బలి అవుతున్నట్లు పరిశీలనద్వారా తెలుస్తోందని వ్యవసాయమంత్రి శ్రీ పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి చెప్పారు. ఈ వ్యాధి పశువుల ఎగుమతివ్యాపారం పైనకూడా దెబ్బతీసిందని అన్నారు.

జూబ్లీ హాల్లో అఖిలభారత పారుడు వ్యాధి నిర్మూలనా ఉద్యోగుల సమావేశాన్ని ప్రారంభిస్తూ శ్రీ తిమ్మారెడ్డి ఇంకా ఇలా చెప్పారు:

ఈ వ్యాధివలన సంభవిస్తున్న తీవ్ర నష్టమును గూర్చి పార్లమెంటు సభ్యులకు, శాసనసభా సభ్యులకు తెలియజెప్పి, ఈ వ్యాధి వ్యాప్తిని నిరోధించటం అవసరం. వ్యవసాయంలో సగం పని పశువులే చేస్తాయి. ఈ నాటికి గ్రామాల పంటలలో నూటికి 90 శాతంలు పశువుల సహాయంతో పనరనాణా అవుతోంది. దినినిబట్టి జాతీయ సంపదలో పశువులకు గల ప్రాధాన్యమును అర్థం చేసుకోవచ్చును" అని వ్యవసాయ మంత్రి చెప్పారు.

పశువులను ఆరోగ్యవంతంగా వుంచటం అవసరమనీ, ఆరోగ్యవంతమైన పశువులవలన ఉత్పత్తి పెరిగి ఆహార సమస్య పరిష్కారం కాగలదని శ్రీ తిమ్మారెడ్డి అన్నారు.

పశువ్యాధులు గూర్చి చెపుతూ మనుష్యులకు కలరా, ప్లేగు ఎంతో భయంకరమైన వ్యాధులుగా పశువులకు పారుడు వ్యాధి అంతే భయంకరమైన వ్యాధి అనీ, ప్రతి సంవత్సరం ఈ వ్యాధివలన 30 లక్షలకు పైగా పశువులు మరణిస్తున్నాయనీ వ్యవసాయ మంత్రి తెలియజేశారు. ఇదేగాక ఇంకా ఇతర వ్యాధులు కూడా వున్నాయని వాని నిర్మూలన కూడా జరగాలన్నారు.

ఈ వ్యాధుల పుటుక వ్యాప్తి గూర్చిన వివరాలను సేకరించవలసిందిగా పశుసంవర్ధక శాఖకు సలహాఇచ్చారు.

"దేశ భవిష్యత్తును నిర్ణయించేవారు పశు సంపదను రక్షించవలసిన అవసరాన్ని గుర్తించటంలేదు. మన వ్యవసాయదార్లకు నోరు, వాయి లేదు. ప్రభుత్వం ఏమి చేస్తోందోకూడా వారికి తెలియదు. తాము ఈ విషయంలో ఏమి చేస్తున్నది వ్యవసాయదార్లకు తెలియజేయవలసిన విధి ప్రభుత్వం వారిపైన వుంది. గ్రామస్థులు, అందులో ముఖ్యంగా వ్యవసాయదార్లు సమస్యలను గమనించి ఈ సభవారు పశువులరక్షణకు తగు సూచనలు ఇవ్వగలరని ఆశిస్తున్నాను" అని శ్రీ తిమ్మారెడ్డి చెప్పారు.

పశుసంవర్ధక డైరెక్టరు డాక్టరు పి. యం. యస్. నాయుడు అధ్యక్షోపన్యాసంలో పశుసంపదలో పారుడువ్యాధి నూటికి 60 ఇంటికి పారుడువ్యాధియే కారణమన్నారు. ఈ వ్యాధి నివారణకు అనుసరిస్తున్న కార్యక్రమాన్ని వివరించారు. కృష్ణానది దక్షిణాన 56 వేల చదరపుమైళ్లలో 69 లక్షల 50 వేల పశువులకు, ఉత్తరాన 88 వేల చదరపు మైళ్లలో 55 లక్షల 50 వేల పశువుకు ఈ వ్యాధి సోకుండా టీకాలు వేయటం జరిగింది. కృష్ణాప్రాంతంలో ఈ వ్యాధి పోయింది. 1954 కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన ఈ కార్యక్రమము రాష్ట్రంలోని ప్రతిగ్రామంలో అమలు జరుగుతుంది" అని పశువుల డైరెక్టరు చెప్పారు.

అంతకు పూర్వం శ్రీ నిరాజ్ మంత్రికి, ప్రతినిధులకు స్వాగతం చెప్పారు. కేంద్ర పారుడువ్యాధి నిర్మూలనసంఘం కార్యదర్శి డా॥ హెచ్. ఎస్. బావా ఇంతవరకు జరిగిన పనిని వివరించారు.

చైనా దురాక్రమణ: కాంగ్రెస్ తీర్మానం

(1 వ పేజీ తరువాయి)

చైనా పరిహద్దు వివాదాన్ని తెచ్చి పెట్టినప్పటికి, ఏ అగ్రరాజ్యకూటంలోను చేరకుండా భారతదేశం అనుసరిస్తున్న వైదేశిక నీతిని శ్రీ నెహ్రూ గట్టిగా సమర్థించారట. ఈ సందర్భంలో చైనా భారతి పరిహద్దు వివాద పరిష్కారంలో సోవియట్ రష్యా "సహాయక ధోరణిని" ప్రత్యేకంగా ఉదాహరించారట కూడా.

చైనాతో వివాదంపై దేశంలోని ప్రతిపక్షాలు రంగం ప్రజలను తికమక చేస్తున్నదని ప్రభుత్వ వ్యతిరేక ప్రచారం చేస్తున్నవి ఆరోపించారట. భారతదేశంలోని పత్రికలు "సహాయ నిరాకరణ దృష్టి"కి విచారం వ్యక్తం చేశారట.

భారత-చీనాల మధ్య పూర్వ కాలంనుంచీ వున్న సాంప్రదాయసిద్ధమైన పరిహద్దులకు భారతి ప్రభుత్వం కట్టుబడి వుండగలదని, విశాలమైన ఆక్రమిత భూభాగాలను వదులుకోనే ప్రతిపాదికి పై చైనాతో సమాలోచనలు కొనసాగించే అవకాశాలు ఎంతో మాత్రం వుండవని కూడా ప్రధాని నెహ్రూ ఈ చర్చలలో నొక్కి వక్కాణించినట్లు తెలిసింది.

దానిమీద కార్యవర్గ సభ్యులలో కొంతమంది, చైనాతో చర్చలకు ముందు అది ఆక్రమించిన భూభాగాల నుంచి వెంటనే వైదొలగాలనే సూచనలు చేశారు.

చైనా తెచ్చిన పరిహద్దు వివాదాన్ని గురించి శ్రీ నెహ్రూ దాదాపు గంటన్నరసేపు కాంగ్రెస్ కార్యవర్గంలో ప్రసంగించారు. చైనా దురాక్రమణ పట్ల భారతి ప్రజలలో ఒర్మితో, ప్రశాంతమైనదృక్పథంతో ఆలోచించి వ్యవహరించాలని ఎలాగ చెప్పారట.

డిసెంబర్ 2 వ వారంలో మొదలు

షిల్లాంగ్, నవంబరు 9: కరీంగంజ్ - చేణీబజార్ లంగ్లర్ పథారియా రిజర్వు అడవిలోనూ, తుకేర గాంధర్వా భారత పాకిస్థాన్ పరిహద్దును వేలమీద విడగొట్టుకొనే పని డిసెంబరు 2 వ వారంలో ప్రారంభమవుతుందని ఇవ్వాళే అధికారికత్యా ప్రకటించారు.

కృష్ణమీనన్ స్వస్థత: స్వదేశానికి ప్రయాణం

న్యూయార్కు, నవంబరు 10: భారతి రక్షణమంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్‌కు స్వస్థత చేకూరింది. గతరాత్రి బయలుదేరి ఆయన లండన్ వెళ్ళారు. అక్కడి నుంచి బుధవారం ఢిల్లీ బయలుదేరుతారు.

చైనా సూచన ఆమోదిస్తే దెబ్బ

(1 వ పేజీ తరువాయి)

లను అప్పగింతపెట్టడానికి చైనా చూపుతున్న పాకు ఇక్కడివారికి సంతృప్తిని కలిగించలేదు. బహుశా బందీ చేసిన భారతి పోలీసులమీద రకరకాల పద్ధతిని ప్రయోగించడానికి చైనా అధికారులు ఇలా ఆలస్యం చేస్తున్నారనే అందోళన కూడా ఇక్కడ రాజకీయ వర్గాలలో కానవస్తున్నది.

సరిహద్దులో గస్తీ తిరుగుతూవుండగా పట్టుకొని, బందీచేసిన భారతి పోలీసులను వెంటనే విడుదలచేసివున్నా, ఉభయ దేశాల మధ్య సంబంధాలు ఇంతగా విషమించేవికావు. చివరకు ఇలా చేయాలనేయోచన, క్రిందకూడా కమ్యూనిస్టు చైనాకు లేకపోవడం, కేవలం నిర్దిష్టత్వంగాను, బిరుసుతనంగా వుండడం అభిజ్ఞవర్గాలను గురించాయి.

మొత్తంమీద చైనాప్రధాని వ్రాసిన కొత్తలేఖపట్ల భారతిప్రభుత్వం వైఖరి దానిని సమగ్రంగా పరిశీలించిన పిమ్మటనే ప్రధాని శ్రీ నెహ్రూ నుంచి రాగలదని తెలుస్తున్నది. కేంద్ర మంత్రివర్గంలోని విదేశీ వ్యవహారాల ఉపసంఘం రేపు సమావేశమైనప్పుడు ఈ లేఖమీద ప్రాథమిక పరిశోధనలు జరగవలసి వస్తుందని చెప్పబడుతున్నది. అయినప్పటికి ప్రధాని శ్రీ నెహ్రూ ఇదివరకే చేసిన ప్రకటనలలోని ఈ కింది అంశాలను అభిజ్ఞవర్గాలు తిరిగి ఉదాహరిస్తున్నాయి (1) మెక్ మహన్ రేఖను సమాజ పరిహద్దుగా అంగీకరించినప్పుడు, ఉత్తరాన, ఈశాన్యాన (లడక్ లో) వున్న ప్రాచీనమైన హద్దులను పాటించినప్పుడు మాత్రమే ఉభయదేశాల మధ్య సమాలోచనలకు అవకాశం వుంటుంది. (2) విశాలమైన భూభాగాలను వదులుకోవడానికి భారతదేశం ఎంతమాత్రం యిష్టపడదు. కాగా అక్కడొక కొండ ఇక్కడొక చెక్క అటూ ఇటూ మార్పు కొనడంకోసం చర్చలు కొనడానికి సిద్ధపడుతుంది.

కేంద్ర మంత్రివర్గం చర్చ

నేడు జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశంలో, సెప్టెంబరు 26 వ తేదీన భారతి ప్రధాని వ్రాసిన లేఖకు చైనా ప్రధానినుంచి నేడు వచ్చిన సమాధానపు లేఖను గురించి చర్చ జరిగినట్లు తెలుస్తున్నది. ఉన్నతస్థాయిలో పరిశీలనలు జరిగేవరకు తాను చెప్పగలిగినదేమీ లేదని అధికార ప్రతినిధి ఒకరు అన్నారు: చైనా ప్రధాని వ్రాసిన లేఖకు శ్రీ నెహ్రూ సమాధానం వ్రాయడానికి కొంత వ్యవధి పట్టవచ్చునని భావిస్తున్నారు

విదేశాంగశాఖ ఉన్నతాధికారులు నేడు సమావేశమై చైనా ప్రధాని వ్రాసిన కొత్తలేఖను సమగ్రంగా పరిశీలించారు.

టెండరు నోటీసు

పశ్చిమ గోదావరిజిల్లా, నర్సాపురం తాలూకా, పెనుమంచిలి గ్రామపంచాయితీ ఏరియాలో పంచాయితీ తాలూకు ఆదాయం, పాకొట్లు రోడ్డు జంక్షను దగ్గరనుంచి పెనుమంచిలి గ్రామరోడ్డు రిపేరి (Remetalling) చేయుటకు సీలు వేసిన టెండర్లు ది 20-11-59 సం॥ రం॥ తేది మధ్యాహ్నం 4 గంటలవరకు పంచాయితీ ఆఫీసువద్ద శ్రీ పెసి డెంటు గారిచే తీసుకోబడును.

ఎస్టిమేటు మొత్తం: రు. 9750.00
డిపాజిట్టు మొత్తం: రు. 490.00

కడియాల వెంకటసత్యనారాయణమూర్తి
పెనుమంచిలి పంచాయితీ.

వేలము నోటీసు

1959 ఆగస్టు 7 వ తేదీగల బిస్సా గజట్ 831 వ పేజీలో ప్రకటించిన జగన్నాథపురం డివిజను తాలూకు 1959-60 సంవత్సరము కలపు, వెదురు, చిల్లర అడవి ఘాసాయముల వేలము అమ్మకములో, వేలములు కాక నిర్వయంగా పోయిన లాట్ నెంబర్లు, 11, 25, 26 29 30. 37 38, 50, 51, 52, 58, 69 70, 75, 76. 77 80 83, 84, 86 87, 94, 95, 96, 97, 98 100 101, 121, 127 నుండి 136 వరకు. 138, 139, 140, 143 144, 147 నుండి 150 వరకున్నూ, మరొక వాలుగు లాట్లు కలపు లాట్లున్నూ, బహిరంగ వేలములో 1959 నవంబరు, 25 వ తేదీన ఉదయం 11 గంటలనుండి జయపూరాలు, డివిజనల్ ఫారెస్టుఆఫీసునందు విక్రయింపబడును.

ఇతర వివరములకు క్రింది సంతకము దారునికి వ్రాసి తెలిసికొనవచ్చును.

ఎస్. బి. దాస్,
డిస్ట్రిక్టు ఫారెస్టు ఆఫీసరు, జయపూరు డివిజను. జయపూరుపోస్టు, కొరాపుట్ జిల్లా, ఒరిస్సా స్టేట్.

మద్రాసు కార్పొరేషన్

రెవిన్యూ (ఎలెక్షన్సు) డిపార్టుమెంటు ప్రకటన

విషయం: ఎన్నికల జాబితాలు-మద్రాసు లెజిస్లేటివ్ అసెంబ్లీ-సాంవత్సరిక సవరణ 1959-మద్రాసునగరం పెరంబూరు, ఎగ్మూరు, తిరువళ్ళిక్కేణి నియోజకవర్గ ప్రదేశముల సవరణ-ప్రాథమిక ప్రకటన.

పెరంబూరు, ఎగ్మూరు, తిరువళ్ళిక్కేణి. నియోజకవర్గములకు చెందిన ఎన్నికల జాబితాలు యీ సంవత్సరం ఎక్కువగా సవరింపబడి, ఒక ప్రాథమిక ఎన్నికల జాబితా తయారుచేయబడినది. ఎన్నికల జాబితా పెరియమెట్ రిప్పన్ బిల్డింగ్సులోను, క్రింద అనుబంధము I లో తెలిపిన చోటలోను, ఆఫీసుపని చేయు గంటలలో చూచుకొనుటకు లభించును. పైపేర్కొన్న నియోజకవర్గములలో నున్న రిజిస్ట్రేషన్ ఆఫీసులలోను, అనుబంధము II లో తెలిపినచోట్లలోను ఆఫీసు లేక న్యాయాలు పనిచేయుగంటలలో సదరు జాబితాలు చూచుకొనుటకు లభించును.

పేర్లు చేర్చుటకు, లేక ఏ పేర్లకైన ఆక్షేపణలు నిర్ణీత ఫారములలో 11-12-1959 తేదీన గాని లేక ఆ తేదీకి పూర్వముగాని రివైజింగ్ అథారిటీ, (కమిషనర్, కార్పొరేషన్ ఆఫ్ మద్రాసు) వారికి వ్రాసుకొనవలెను. దరఖాస్తులు రివైజింగ్ అథారిటి వారికి గాని లేక ఎలెక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ (రెవిన్యూఆఫీసర్. మద్రాసు కార్పొరేషన్) వారికిగాని యివ్వవచ్చును. లేక రిజిస్టర్ పోస్టుద్వారా రివైజింగ్ అథారిటివారికి పంపవచ్చును.

(సం) కె. ఎ. కన్నయ్యనాయుడు.
ఎలెక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్.

అనుబంధము I

పెరంబూరు	సబ్-రిజిస్ట్రార్ ఆఫీసు సెంబియం, నెం. 8, పేపర్ మిల్సురోడ్డు.
ఎగ్మూరు తిరువళ్ళిక్కేణి	రిప్పన్ బిల్డింగ్స్, పెరియమెట్, మద్రాసు-8. కార్పొరేషన్ బాలుర స్కూలు, 55, టెల్సు రోడ్డు, చేపాక్, మద్రాసు-5.

అనుబంధము II

తేది 11-11-1959న ప్రాథమిక ప్రకటనజేయు స్థలముల జాబితా.

వార్డు నెం	డివిజన్ నెం		ప్రకటనజేయు బిల్డింగు పేరు అడ్రసు.
1	31	కార్పొరేషన్	హైయర్ ఎలిమెంటరి స్కూలు, 20, మూడ్ వరం హైరోడ్డు.
2	32	,,	,, 1, మూర్తింగ అయ్యర్ వీధి.
3	33	,,	ఎలిమెంటరి స్కూలు, 25 అమైయమ్మాళ్ వీధి
4	34	,,	హైయర్ ఎలిమెంటరి స్కూలు, 4, సాహ్రి హౌస్సు రోడ్డు.
5	35	,,	,, ,, 26, కర్నల్ రోడ్డు.
6	36	,,	,, ,, 107, అంగాళమ్మన్ కోయిల్ వీధి.
7	37	,,	ఎలిమెంటరి స్కూలు, అంగాళమ్మన్ హాటింగ్ గ్రౌండ్, పాత స్టాటర్ హౌస్ రోడ్డు.
8	38	,,	,, ,, కేశవప్రెసిడెంట్ రోడ్డు.
9	39	,,	,, ,, 25, అవధానం పయ్యర్ రోడ్డు.
10	40	,,	హైయర్ ఎలిమెంటరి స్కూలు, రట్లర్ వీధి.
11	41	,,	,, కన్నయ్యచెట్టి గార్డెన్.
12	42	,,	డివిజనల్ ఆఫీసు, 22/23, పేపర్ మిల్సు రోడ్డు, సెంబియం.
13	43	,,	హైయర్ ఎలిమెంటరి స్కూలు. 24, రంగపొయి పాయుడు వీధి.
14	44	,,	ఎలిమెంటరి స్కూలు, 26/27 మైలప్పగారు వీధి.
15	45	,,	హైయర్ ఎలిమెంటరి స్కూలు, వాట్సు ముత్యాల్ నాయక్ వీధి.
16	46	,,	ఎలిమెంటరి స్కూలు, 26, చిన్నబాబు పేస్ట్రీ వీధి.
17	47	,,	,, ,, 88, చెల్లప్పముదలి వీధి.
18	48	,,	,, ,, 67-A, సత్రి తానంవీధి.
19	49	,,	హైయర్ ఎలిమెంటరి స్కూలు, 1, వైక్కా కారన్ వీధి.
20	50	,,	,, ,, 12, సుందరంబిళై వీధి.
21	61	,,	ఎలిమెంటరి స్కూలు, 29 A, గంగాధీశ్వరర్ కోయిల్ వీధి.
22	62	,,	,, ,, 1-A, సేవలీ హాస్పిటల్ రోడ్డు.
23	63	,,	హైయర్ ఎలిమెంటరి స్కూల్, 2/19, వాడ్డి యార్ కందప్పిళై వీధి.
24	64	,,	ఎలిమెంటరి స్కూలు, 507, మింట్ వీధి,
25	65	,,	,, ,, నెం. 16, వెస్టు కూవం రివర్ రోడ్డు.
26	66	,,	హైయర్ ఎలిమెంటరి స్కూలు, 43, అరుణాచల నాయకన్ వీధి.
27	67	,,	,, ,, 21, వీరాస్వామిప్పిళై వీధి.
28	68	,,	ఎలిమెంటరి స్కూలు, 51, లాంగ్స్ గార్డెన్ రోడ్డు.
29	69	,,	హైయర్ ఎలిమెంటరి స్కూలు, 24, వాగప్పు మొదలి వీధి.
30	70	,,	ఎలెక్ట్రికల్ సూపర్ వైజర్స్ ఆఫీసు, 4, రిచ్చి వీధి.
31	71	,,	ఎలిమెంటరి స్కూలు, 3, తియారీ సాహెబ్ వీధి.
32	72	,,	,, ,, నెం. 14, వల్లభి అగ్రహారం వీధి.
33	73	,,	ముస్లిం బాలుర స్కూలు, 33, అరుణాచల ఆచారి వీధి.
34	74	,,	హైయర్ ఎలిమెంటరి స్కూలు, 157. నంకటరంగం పిళ్లై వీధి.
35	75	,,	,, ,, 78, వీరరాఘవ ముదలి వీధి (పెద్దవీధి)
36	76	,,	,, ,, 1&2 నూరప్పముదలి వీధి.
37	77	,,	ఎలిమెంటరి స్కూలు, 83-A, డాక్టర్ లెనంట్ రోడ్డు.
38	78	,,	,, ,, 2/20, రాయపేట హై

విశాఖపట్టణం, రాజమండ్రి, ఏలూరు, బెజవాడ, గుంటూరు, నెల్లూరు, కడప, చిత్తూరు, బెంగుళూరు, మద్రాసు పిలుపు ననుసరించి రాక!

మీ జబ్బులకు కవిరాజ్ పండిట్ దుర్గాదత్త శర్మ వైద్య వాచస్పతితో సంప్రదించండి

1 విశాఖపట్టణం: ప్రతినెల 11 (మం॥ 2-00 నుండి సా॥ 7 వరకు) హోటల్ ఊటి, దాబా గార్డన్సు, ఫోన్: 493.

2 రాజమండ్రి: ప్రతినెల 12 (ఉ॥ 7-30 నుండి సా॥ 5-00 వరకు) శాంతి నివాస్ ఫోన్: 22-A.

3. ఏలూరు: ప్రతినెల 18 వ తేదీ (ఉ॥ 7-00 నుండి 11 వరకు) వసంత్ మహాలక్ష్మి, ఫోన్: 90-A.

4 బెజవాడ: ప్రతినెల 18 వ తేదీ (మ॥ 12-30 సా॥ 4-00 వరకు) పెరీకం హోటల్. సుమతి బిల్డింగ్స్, గాంధీనగర్, ఫోన్: 286.

5. గుంటూరు ప్రతినెల 13 (సా॥ 5-00 నుండి 7-30) వరకు ఉడిపి శ్రీ కృష్ణభవన్ సేవా రోడు. ఫోన్ 181.

6 నెల్లూరు: ప్రతినెల 14 వ తేదీ (ఉ॥ 7-30—సా॥ 4-00) హోటల్ అజంతా. ట్రంకు రోడు ఫోన్: 100

7 కడప. ప్రతినెల 15 తేదీ (ఉ॥ 7-30 12-00) వరకు త్రావెలర్సుబంగాళా, రైల్వే స్టేషన్ రోడు, ఫోన్: 72.

8 చిత్తూరు ప్రతినెల 15 వ తేదీ (సా॥ 4 నుండి 6-30 వరకు) ఓరియంటల్ లాడ్జ్ బోర్డింగ్ & లాడ్జింగ్, బస్టాండు ఎదుట

9. బెంగుళూరు: ప్రతినెల 16 వ తేదీ (ఉ॥ 7-30—12-30; 27 తేదీ (సా॥ 3—7-30) 28వ తేదీ (ఉ॥ 7-30—12-30) మద్రాసు ఉడిలాండ్సు హోటల్ నెం. 5 సంపంగిలాంకో రోడ్, ఫోన్: 2161.

10. మదరాసు: ప్రతినెల 28వ తేదీ (సా॥ 5 నుండి 7-30) 29 వ తేదీ (ఉ॥ 7-30 నుండి 12-30; సా॥ 4—7-30) ఉడిలాండ్సు హోటల్, ఎడ్వర్డ్ ఎలియట్స్ రోడ్, మైలాపూర్, ఫోన్: 86461.

వేళలు తప్పకుండుటకు వీరు విమానంలో వెళ్లుదురు. క్రింది వ్యాధులకు వీరి విధానపై వైద్యసలహా పొందుటకు పై వేళలను గమనింపుడు. మూలశంఖ, గుండెజబ్బు. మతిభ్రమ, అజీర్ణవ్యాధులు, శ్వేతకుష్ఠు. నరముల బలహీనత, బోదకాలు, భగందరం ఉపవుల మూర్ఛ, అతిమూత్రం వాతరోగము. రక్తదోషాలు.

Navratna kalpa Pharmacy.
Jullundur City (India)

ఉద్యోగులు కావలెను

వెలకు 70+30 పై 18-35 వయస్సు. మెట్రిక్ వారు, కొద్ది డిపాజిట్ తో కావాలి. చిత్రరంజని ఎంటర్ప్రైజెస్, హైదరాబాద్-1 కు M. O. రు 2. పంపి పారము, రూల్సు పొందుడు. విరుద్యోగులెత్వరపడండి. హైదరాబాదుకు ఇండర్ వ్యూ దాట్టీలివ్వబడును.

డాక్టర్ డిగ్రీ పొందండి!

ఇంటిలో తీరికగా కూర్చొని వుండే వృద్ధులు, పోస్టల్ ట్యూషన్ పొంది, ప్రభుత్వ రిజిస్ట్రేషన్ పొందిన కాలేజి ద్వారా మీరు డిప్లొమా పొందవచ్చును. ఉచిత ప్రాస్ పెక్టస్‌కు వ్రాయండి.

Indian Homeopathic College,
(AM) Jullundur City.

ఆగ్నేయ రైల్వే

తేదీ 1-12-59 నుండి 31-12-1960 తేదీవరకు గార్డన్ రీచి, ఖరగ్‌పూరు, ఆంధ్ర, బిలాస్‌పూరు, వాల్తేరునందలి రైల్వే ఆసుపత్రులకు పథ్యపు ఆహారమునకై సోర్సు సప్లయిదారులకు, ఒక్కొక్క ఆసుపత్రికి వేరువేరుగా, నిర్ణయించిన ఫారములో టీలు వేసిన టెండర్లు దాఖలు చేయకోరబడుచున్నవి.

డిస్ట్రిక్టు మెడికల్ ఆఫీసరు, ఆగ్నేయ రైల్వే గార్డన్ రీచి, ఖరగ్‌పూరు, ఆంధ్ర, బిలాస్‌పూరు, వాల్తేరు, వర్క్ ఆఫీసులో యిందుకై నియమింపబడియున్న టీలు వేసిన పెట్టెలో ఒక్కొక్క అసుపత్రి కంట్రాక్టుకు వేరువేరుగా టెండర్లు 1959 నవంబరు 25 తేదీ మధ్యాహ్నం 3 గంటలలోగా పూర్తి చేయవలెను. సరిగా అదేదినము మ॥ 3 గంటలకు బహిరంగముగా టెండర్లు తెరువబడును. టీలు వేసినవారు టెండరు పెట్టెలో వేయుటకుయందు, వారికి ఆసుపత్రి పథ్యపు ఆహారము సరఫరా చేయుటకు "సోర్సు సప్లయిర్ టెండర్లు" అని వ్రాయవలెను.

టెండరు పరతులు వివరములతో నున్న టెండరు దరఖాస్తు ఫారములను, కావలసినవారు ఒక్కొక్క కంట్రాక్టుకు, ఒక్కొక్క సెట్టుకు రు. 2 (యీ సొమ్ము తిరుగు జమురాగు) వంతున చెల్లించి, గార్డన్ రీచి. ఖరగ్‌పూరు, ఆంధ్ర, బిలాస్‌పూరు, వాల్తేరునందలి డిస్ట్రిక్టు మెడికల్ ఆఫీసర్ల ద్వారా పొందవచ్చును. ప్రతి టెండరుకువంట రొక్కము గా రు. 500 చెల్లించవలెను. ఈ సొమ్మును చీఫ్ క్యాషియర్, ఆగ్నేయ రైల్వే, గార్డన్ రీచ్ వారిపేర చెల్లించవలెను. విజయము పొందని టెండరర్లకు డిపాజిటు తిరుగు జమ యివ్వబడును. విజయము పొందిన టెండరరు, పనిని, స్వల్పవ్యవధి నోటీసు పై 1-12-59 తేదీ నుండి ప్రారంభింపవలసి యుండునని హామీ యివ్వవలసి వుండును.

చీఫ్ మెడికల్ ఆఫీసరు.

వర్ణాంతర వివాహాలు

పూర్వం జరిగినవి చెలగలవని తీర్పు

అలహాబాదు, నవంబరు 9: 1955 లో జరిగిన హిందూ వివాహాల చట్టంలోని 29 వ సెక్షన్ "గతంలో జరిగిన అంతర్వర్ణ వివాహాలను కూడా చట్టబద్ధం చేస్తున్నది" అని అలహాబాదు హైకోర్టు న్యాయమూర్తి శ్రీ భావన్ మొన్న తీర్పు చెప్పారు. ఈ తీర్పులో ఆయన ఇలా అన్నారు:—

"ఈ సెక్షన్‌లో వివాహం అనే పదంలో ఒక హిందువు తొలిగా చేసుకున్న వివాహం, ఆతరువాత చేసుకొన్న వివాహం అనే వ్యత్యాసాన్ని చూపలేదు. పునర్వివాహాన్ని కూడా వివాహం కిందనే జమకట్టారు.

"అంతేకాదు. అంతర్వర్ణ వివాహాలు చెల్లవనే సూత్రం లేదా సంప్రదాయం ఒక వేళ హిందూ శాసనంలో వున్నా, దానిని రద్దుచేసే బలం కూడా ఈ 29 వ సెక్షన్‌కు వుంది.

"1955 లో ఈ చట్టం జరిగినా, అంతకుపూర్వమే హిందు స్మృతుల ప్రకారం సమ్మతమైనవానికి, తిప్పుకు వచ్చిన శ్రీకి మధ్య జరిగే వివాహాలను అసలైన వివాహాలుగా అంగీకరించిన సంప్రదాయం వుంది."

ఈ దావాకు సంబంధించిన పూర్వ చరిత్ర ఇది:—

రాంపూర్‌కు చెందిన శ్రీమతి కస్తూరి దేవి శ్రీ చిరంజిలాల్ అనే వారికి 20 సంవత్సరాలు భార్యగా వుంది. ఇది వర్ణాంతర వివాహం. ఈ వివాహం జరిగే నాటికి శ్రీమతి కస్తూరిదేవి వితంతువు. 1954 లో చిరంజిలాల్ మరొకరిని వివాహం చేసుకున్నాడు. శ్రీమతి కస్తూరిదేవిని ఇంటినుంచి గెంటి వేశాడు. గ్రామంలో కుల పంచాయతీ జరిగింది. మనోవర్తిగా నెలకు 30 రూపాయల చొప్పున ఇవ్వడానికి భర్తామూలకంగా శ్రీ చిరంజిలాల్ అంగీకరించాడు. కాని ఆ ఒడంబడికను అతడు జరపలేదు.

దానిమీద ఆమె రాంపూర్ సివిల్ జడ్జి ముందు అర్జీ పెట్టుకుంది. ఒక బ్రాహ్మణ భక్తుడు, ఒక భార్యకు మధ్య జరిగిన వర్ణాంతర వివాహం నెల్లదంటూ ఆ జడ్జీ ఈమె అర్జీని త్రోసి వేశాడు. దానిమీద హైకోర్టుకు అప్పీలు చేయగా కింది కోర్టు తీర్పును కొట్టివేస్తూ న్యాయమూర్తి శ్రీ భావన్ పై తీర్పు చెప్పారు.

స్వశక్తిపై ఆధారపడండి

గ్రామీణులకు ప్రధాని హితవు

న్యూఢిల్లీ, నవంబరు 8: గ్రామీణులు ప్రతిరంగంలోను ప్రభుత్వ సహాయం కోసం ఎదురుచూడకుండ, స్వశక్తిపై ఆధారపడాలని ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ నేడు తమ ఇంటివద్ద "గ్రామ సహాయక సమాజ" సభ్యులనుద్దేశించి మాట్లాడుతూ హితవు చెప్పారు.

గ్రామాలను ఉద్ధరించేందుకు ఈ సంస్థ నూతనంగా ఏర్పాటయింది.

దేశ పురోభివృద్ధికోసం ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేసాందనీ, కాని ప్రజలకు తమను తాము అభివృద్ధి పరుచుకోవలసిన శక్తి ఉంటేనే వీటివల్ల ప్రయోజనం ఉంటుందనీ ప్రధాన మంత్రి అన్నారు. శక్తివంతులైన వారికే ప్రభుత్వ సహాయం ఉపకరిస్తుందనీ, బలహీనులు తమకు, దేశానికి చెందిన సంపదలను వృథాచేసుకుంటారనీ తెల్పారు.

"కొత్త సంస్థలు ఎప్పుడు వస్తుంటాయి కలుగుతుంది. ఇవి ఎలా పరిణమిస్తాయో తెలియకనే ఆందోళన. పూర్వపు సంస్థలకు పట్టిన గతే వీటికి కూడా పట్టి, వీటి సభ్యులు కూడా తమలో తాము కీచులాడుకుంటే, దేశానికి మేలు కంటే కీడు ఎక్కువగా జరుగుతుంది. అంగీకరించిన సంస్థలో అనైక్యతకు దారితీసే వారు ఎవరైనా ఉంటే వారిని వారించుట, మీరే వారిలో స్వశక్తిపై ఆధారపడాలనే భావాన్ని కలిగించటం అవసరం. ప్రతిసంస్థా ఆడంబరం నేర్చుకుండా పని చెయ్యాలి. లేని పోని ఆడంబరాలకు పోయి అనేక సంస్థలు కొరగాకుండా పోయాయి. నిశ్శబ్దంగా పని చేసుకుపోయే కార్యకర్తలు నికరమైన పని చేస్తారనే మీకు చెప్పగలను" అని శ్రీ నెహ్రూ అన్నారు.

లావోస్‌కు సమితి కార్యదర్శి ప్రయాణం

పరిస్థితులను స్వయంగా తెలుసుకొనడానికి

న్యూయార్క్, నవంబరు 8: ఐక్యరాజ్య సమితి కార్యదర్శి శ్రీ డాగ్ హామర్ షెల్డ్, లావోసులోని పరిస్థితులను స్వయంగా తెలుసుకొనడానికి గాను మంగళవారంనాడు ఇక్కడ నుంచి బయలుదేరివెడుతున్నారని వేరు అధికారప్రకటన జరిగింది. ఆయన వచ్చే వారం చివరకు న్యూయార్క్ తిరిగి రాగలరని సమితి అధికారప్రతినిధి ఒకరు చెప్పారు.

తూర్పుగోదావరిజిల్లా కపిలేశ్వరపురం పంచాయతీ సమితిసభ్యులు. ఏకగ్రీవంగా ఎన్నిక అయిన అధ్యక్షుడు శ్రీ ఎస్. బి. పి. బి. కే. సత్యనారాయణరావు మధ్య ఆసీనులై వున్నారు.

ఆంధ్ర ఇంజనీరింగు పరీక్షా ఫలితాలు

వాల్తేరు, నవంబరు 9: ఆంధ్ర విశ్వవిద్యాలయం గత సెప్టెంబరు-అక్టోబరులో నిర్వహించిన ఇంజనీరింగు పరీక్షలో ఉత్తీర్ణులైనవారి జాబితా దిగువ ప్రచురిస్తున్నాము.

మొదటి పరీక్ష

పార్టు-1

పూర్తి పరీక్ష: లేరు.

గణితం I: 4 8 19 31 35 38 40 62 66 75 76 78 82 84 87 91 99 101 106 107 110 113 115 117 118 120 122 124 125 128 130 131 133 134 136 137 142 143 146 149 151 153 157 163 164 168 169

గణితం II: 4 7 8 10 13 18 24 25 31 34 35 40 41 42 43 48 59 70 74 76 78 81 83 86 87 97 100 101 109 111 114 130 134 137 144 147 161 163 166 169.

ఫిజిక్స్: 1 4 6 7 8 10 13 16 17 21 22 23 24 28 29 33 35 37 40 54 55 56 63 64 67 68 70 73 tu 76 79 80 91 96 102 103 112 121 123 124 129 131 134 tu 140 142 144 145 146 151 155 160 163 166 169

కెమిస్ట్రీ: 1 4 6 tu 9 20 26 28 32 34 35 36 52 tu 55 58 59 61 62 84 88 90 91 94 95 103 113 114 119 124 141 147 166.

అప్లయిడ్ మెకానిక్స్ I: 24 27 31 32 34 38 39 51 53 56 57 66 75 77 87 96 102 109 115 116 118 120 121 123 127 142 144 148 151 154 162 167.

సివిల్ ఇంజనీరింగు I: 4 6 tu 9 28 33 34 110 113 121 159 166.

మెకానికల్ ఇంజనీరింగు-I అండ్ ఎలెక్ట్రికల్ ఇంజనీరింగ్ I: 4 7 8 55 61 103 114 126 137 138 139 147 150 165.

ప్రాక్టికల్ జామెట్రీ: 1 4 6 tu 9 30 93 113 137 161.

కిలింగ్ డ్రాయింగు: 4 6 7 8 9 25 31 34 38 48 54 61 76 79 83 85 102 104 105 113 134 142.

మెషీన్ డ్రాయింగు: 1 4 6 7 8 9 32 56 79 102 113.

సర్వేయింగు: 1 4 6 7 8 9 113.

వర్క్‌షాప్స్: 1 4 6 7 9 23 31 32 34 45 50 56 57 59 69 71 72 75 76 78 87 89.

పార్టు-II

ప్ర. శ్రే: లేరు.

ద్వి. శ్రే: 170.

గణితం III 178 179 184 185 186 191 192 193 194 195 196 198 200 201 209 212 213 214 215 218 221 222 229 230 231 238 241 242 244 245 246 248 250 251 252 254.

అప్లయిడ్ మెకానిక్స II: 176 177 181 191 195 201 202 204 214 216 228 231 234 235 237 238 240 243 247 248 249 251 254.

సివిల్ ఇంజనీరింగు II: 173 253

మెకానికల్ ఇంజనీరింగు II: 173 214 251 253

ఎలె. ఇంజనీరింగు II: 175 176 179 180 181 182 187 188 189 190 194 199 201 207 210 211 213 217 218 220 230 232 233 235 238 241 245 248 250.

సర్వేయింగు: 173 176.

సివిల్ ఇంజనీరింగు డ్రాయింగు: 173 183 202

మెషీన్ డ్రాయింగు: 173 187 203 227 231 238 241 243 250.

ఎనిమేటింగు: 173 219.

వర్క్‌షాప్స్: 173 179 199 205 206 208 216 224.

బి. ఇ. డిగ్రీ

పార్టు I.

సివిల్ ఇంజనీరింగ్

పూర్తి పరీక్ష: 259 260 262 279

గణితం: 257 264 267 268 269 271 280 284 285 287.

స్ట్రెంగ్, ఆఫ్ మెటీరియల్స్ అండ్ థియరీ ఆఫ్ స్ట్రక్చర్స్ I 255 256 257 263 280 288.

హైడ్రాలిక్స్ I: 255 256 257 263 265 268 269 280

జియాలజీ I 255 257 263 280 283 286.

సివిల్ ఇంజనీరింగు I: 255 256 257 264 266 268 269 270 271 280 282 284.

సివిల్ ఇంజనీరింగు II 255 256 257 263 280 281.

సర్వేయింగు I: 255 256 257 263 280.

స్ట్రక్చరల్ ఇంజనీరింగు డిజైను అండ్ డ్రాయింగు I: 263.

ఎనిమేటింగు, క్వాంటిటీ, సర్వేయింగు అండ్ స్పెసిఫికేషన్సు 255 256 257 263 280.

నెం. 272 273 274 275 276 277 278 ఫలితాలు తరువాత ప్రకటిస్తారు.

మెకానికల్ ఇంజనీరింగు

పూర్తి పరీక్ష: 290 293 295 296 297 318 319.

గణితం: 299 301 304 313 315 321 326.

స్ట్రెంగ్ ఆఫ్ మెటీరియల్స్ అండ్ థియరీ స్ట్రక్చర్స్ I: 292 299 303.

హైడ్రాలిక్స్-I. 291 292 294 299

హీట్ ఇంజన్స్-I: 291 292 294 299 301 302 303 305 308 312 320 321 322 323 326 327.

థియరీ ఆఫ్ మెషీన్స్-I: 291 292 294 299

పూయల్స్, గ్యాస్, పాన్స్ అండ్ బాయిలర్సు: 291 292 294 299 301 309.

ఎలె. టెక్నాలజీ-I: 292 294 301 302 303 307 310 311.

మెటలర్జీ: 292 299 302 303 306 309

మెషీన్ డ్రాయింగు అండ్ డిజైన్ I: 291 292 294 304 307 309 312 324 328.

వర్క్‌షాప్ I: 291 292 294 299.

నెంబర్ 316 317 ఫలితాలు తరువాత ప్రకటిస్తారు

ఎలెక్ట్రికల్ ఇంజనీరింగు

పూర్తి పరీక్ష: 330 331 333.

గణితం: 332 337 339 340 341.

స్ట్రెంగ్త్ ఆఫ్ మెటీరియల్స్ అండ్ థియరీ ఆఫ్ స్ట్రక్చర్స్ I: 332 343.

హైడ్రాలిక్స్ I: 332.

మెకా. టెక్నాలజీ I: 332 341.

ఇంజ. ఎలెక్ట్రానిక్స్: 337 339 340 341 342 344 346 347.

ఎలె. మెషినరీ I 332 335 336.

మెటలర్జీ: 332 337 343 344.

ఇండస్ట్రియల్ ఎకనమిక్స్ అండ్ అడ్మినిస్ట్రేషన్. 332 337 338 345.

ఎలె. డిజైన్ అండ్ డ్రాయింగ్ I: 332.

వర్క్‌షాప్స్: I: 332.

టెలె - కమ్యూనికేషన్ ఇంజనీరింగు

పూర్తి పరీక్షి: 348 349 350.

గణితం: 351 352.

స్ట్రెంగ్ ఆఫ్ మెటీరియల్స్ అండ్ థియరీ ఆఫ్ స్ట్రక్చర్స్ I. 351 352.

ఎలెక్ట్రానిక్ ఇంజనీరింగు I: 351 352.

మెకానికల్ టెక్నాలజీ I: 351 352.

ఎలె టెక్నాలజీ I: 351 352 354

వర్ కమ్యూనికేషన్ I (టెలిగ్రాఫ్) 351 352.

మెటలర్జీ: 351 352 355.

ఎలె. డిజైన్ అండ్ డ్రాయింగు I. 351 352 353.

ఇండస్ట్రియల్ ఎకనమిక్స్ అండ్ అడ్మినిస్ట్రేషన్: లేరు.

వర్క్‌షాప్స్ I: 351 352.

పార్టు II

సివిల్ ఇంజనీరింగు

ప్ర. శ్రే (ఆనర్సులో). లేరు

ప్ర. శ్రే. లేరు

ద్వి. శ్రే. 363.

స్ట్రెంగ్ ఆఫ్ మెటీరియల్స్ అండ్ థియరీ ఆఫ్ స్ట్రక్చర్స్ II: 359 360 365.

హైడ్రాలిక్స్ అండ్ హైడ్రాలిక్ మెషినరీ: 359 361 364

సర్వేయింగు-II: 364.

ఇరిగేషన్: 364.

శానిటరీ ఇంజనీరింగు: 364.

బడిపిల్లలకు దంత చికిత్స

మూడవ ప్రణాళికలో 500 కేంద్రాల ఏర్పాటు

న్యూఢిల్లీ, నవంబరు 8: పాఠశాలలకు వెళ్ళే 5 మొదలు 14 సంవత్సరాలలోపు వయస్సుగల బాలబాలికలకు ఉచితంగా దంతచికిత్స చేయడం కోసం, తృతీయ పంచవర్ష ప్రణాళికా కాలంలో 500 చిన్న కేంద్రాలు ఏర్పాటు చేయాలని యోచిస్తున్నట్లు. కేంద్ర ప్రభుత్వ దంతవైద్య సలహాదారుడు కర్నల్ ఎన్. బెరీ నిన్న ఇక్కడ భారత దంతవైద్య మండలి సమావేశానికి అధ్యక్షత వహిస్తూ తెల్పారు.

దంతవైద్య మండలి సిఫారసు ననుసరించి అఖిలభారత స్థాయిలో దంతవైద్య అధ్యాపకుల కేడర్‌ను ఒకటి ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా ఆలోచిస్తున్నట్లు ఆయన చెప్పారు.

దేశంలోని వివిధ జిల్లా ఆస్పత్రులకు అనుబంధంగా నెలకొల్పదలచిన 250 దంతచికిత్సా కేంద్రాలలో 40 కేంద్రాలను అప్పుడే ఏర్పాటు చేయటం జరిగిందనీ, 50 కేంద్రాలు త్వరలో ఏర్పడగలవనీ కర్నల్ బెరీ తెల్పారు. ద్వితీయ పంచవర్ష ప్రణాళికక్రింద మద్రాసు, పంజాబ్, లక్నో, కలకత్తా, బొంబాయిలలోని దంతవైద్య కళాశాలలను అభివృద్ధిపరచటం, తిరువేంద్రం, హైదరాబాదు, బెంగుళూరు, నాగపూరు పట్టణాలలో కొత్తగా కళాశాలలు నెలకొల్పటం జరగేటట్లు చేస్తామన్నారు. దంతవైద్య పరిశోధనలను దేశంలో ఉత్పత్తి చేయడానికి, ఉత్పత్తి ఉపసంఘం తరుపు అభివృద్ధిని సాధించిందన్నారు. మండలి సిఫార్సు ననుసరించి బొంబాయి విశ్వవిద్యాలయం దంతవైద్యంలో "మాస్టర్స్ డిగ్రీ" కోర్సు ప్రారంభించిందని ఆయన తెల్పారు.

దేశసమైక్యతకు విద్యతోడ్పడాలి

విద్యావేత్తలకు రాష్ట్రపతి హితవు

కటక్, నవంబరు 9: దేశప్రజలందరిలో సమైక్యతా భావాన్ని కలిగించటం సామరస్యం సిద్ధించిన తరువాత విద్యావిధాన ఆశయాలలో ఒకటిగా నుండాలని, రాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాద్ నిన్న ఇక్కడ గిజ్ ఉన్నతపాఠశాల స్వర్ణోత్సవాలను ప్రారంభిస్తూ హితవు చెప్పారు.

డా॥ ప్రసాద్ విద్యావేత్తలను నుద్దేశించి మాట్లాడుతూ ఇలా అన్నారు: "భారతదేశం ఒక కంఠహారం వంటిది. ఈ హారంలోని వివిధ భాగాలను జాతీయ సమైక్యత అనే దారం ఒకచోట కుట్టి చేర్చి ఉంచింది. దారం కనుక తెగితే కంఠహారం యావత్తూ ఛిన్నాభిన్నం అయిపోతుంది."

ఈనాడు దేశంలో విద్యా సదుపాయాలు బాగా అభివృద్ధి చెందాయనీ, పూర్వం వాటిలో కళాశాలలు మాత్రమే ఉన్న బీహార్‌లో ఒప్పుడు ప్రతి పట్టణంలోను కళాశాల ఉన్నదనీ రాష్ట్రపతి చెప్పారు.

సభా ప్రారంభంలో పురపాలక సంఘాధ్యక్షుడు శ్రీ యజ్ఞాంతిపాయ్ రాష్ట్రపతికి స్వాగతం చెప్పారు.

విద్యార్థులకు ధనార్జనావకాశం

కాశీ, నవంబరు 8: హిందూ విశ్వవిద్యాలయంలో చెయ్యిమందికి పైగా విద్యార్థుల సహాయార్థం విశ్వవిద్యాలయాధికారులు వచ్చేవారం నుంచి ఒక పథకాన్ని అమలుజరపుతున్నారు. ఈ పథకాన్ని అనుసరించి విద్యార్థులు చదువుకుంటూనే ధనార్జన చెయ్యవచ్చు.

పథకం అమలుకు తొలిదశ రు 33 వేలు ఖర్చుకావలదని అంచనా. విశ్వవిద్యాలయాన్ని అలంకరించటంలో విద్యార్థులు కాయకష్టం చేయవలసి ఉంటుంది. దీనికి ప్రతిఫలంగా వీరికి కొంత డబ్బు లభిస్తుంది.

బహిరంగ ప్రదర్శన మందిరాన్ని నిర్మించటం, తలుపులకు, కిటికీలకు రంగులు వేయటం, గ్రంథాలయంలోని పుస్తకాలకు కవరులను తయారుచేయడం వంటి పనులను ఈ విద్యార్థులు చేయాలి.

ప్లాస్టికల్ ఇంజనీరింగు: 359 462 364 367.

స్ట్రక్చరల్ ఇంజనీరింగు డిజైన్ అండ్ డ్రాయింగు II: 364.

డిజైన్ అండ్ డ్రాయింగు (ఇరిగేషన్ అండ్ శానిటరీ ఇంజనీరింగు) 364.

ప్రాజెక్టు: 364

నెం 366 ఫలితంతరువాత ప్రకటిస్తారు.

మెకానికల్ ఇంజనీరింగు:

ప్ర. శ్రే. (ఆనర్సులో): లేరు.

ప్ర. శ్రే: లేరు.

ద్వి. శ్రే: 368 369 370.

హైడ్రాలిక్ మెషినరీ: 376 377 380.

హీటు ఇంజన్స్-II: 371 373 381.

ఆటో మొబైల్ ఇంజనీరింగు: 371 373.

ఎలె. టెక్నాలజీ-II: 371 372.

వర్క్‌షాప్ ప్రాక్టికల్ అండ్ మెషీన్ టూల్స్: లేరు.

థియరీ ఆఫ్ మెషీన్స్-II: 371.

ఇంజనీరింగు ఎకనమిక్స్: 371.

అప్లయిడ్ ఎలెక్ట్రానిక్స్: 371 374.

డిజైన్ అండ్ డ్రాయింగు-II: 371 373 374 375 377 378 379 382.

వర్క్‌షాప్-II: 371.

ఎలెక్ట్రికల్ ఇంజనీరింగు

ప్ర. శ్రే: (ఆనర్సులో) లేరు.

ప్ర. శ్రే: లేరు.

ద్వి. శ్రే: లేరు.

మెకానికల్ టెక్నాలజీ-II: 384 86 87 88 90 tu 95.

హైడ్రాలిక్ మెషినరీ: 389 90 91 395.

ఎలె. మెషినరీ II: 389 390.

ఎలె పవర్-I: 385 389 390.

ఎలె. పవర్-II: 390 393.

వాటర్ పవర్ ఇంజనీరింగు: 389 90.

ఎలె. మెజర్ మెంట్సు: 389 90 91.

ఇంజనీరింగు ఎలెక్ట్రానిక్స్-II: 389 390

ఎలె. డిజైన్ అండ్ డ్రాయింగు-II: లేరు.

వర్క్‌షాప్-II: 390.

త్వరపడండి! అందరూ దూరాంతరాలు నుండి ముక్కోటికి శ్రీరంగం 6వ మంగళ కూర్చు నే జనతా పెట్టె 40 నుండికి మాత్రమే!

శ్రీమతే రామానుజాయనమః

ది 9-12-59 న బెజవాడనుంచి శ్రీశైలం, పంపి, గోకర్ణం, బెంగుళూరు, మైసూరు, లేపాక్షి, తిరుపతి, అగస్త్యవనం. చిదంబరం, తంజావూరు, కన్యాకుమారి, రామేశ్వరం, మధుర, కుర్తాలం, పళని, శ్రీవిల్లిపుత్తూరు, మద్రాసులతో

సంపూర్ణ దక్షిణ దేశయాత

40 రోజులు! 3500 మైళ్ళు! ఎన్నెన్నో క్షేత్రాలు! ఇంతపెద్ద యాత్ర ఎవరూ చేయలేదు. టిక్కెట్ 1-కి రు. 210/-లు, అడ్వాన్సు రు. 35/- పంపి రిజర్వుచేసుకోండి!

కొద్ది టిక్కెట్లు మాత్రమే వున్నాయి. త్వరపడండి.

వివరాలకు: గీతా టూరిస్ట్ సర్వీసు (రిజిష్టర్డు)
పప్పుబజారు, విజయవాడ-1.

PRASADS

4 వ వారం



ఆంధ్రప్రదేశ్ అంతటా ఆబాలగోపాలము ఆనందించుచున్న అద్భుతచిత్రము

సుధాకర్ పిలిమ్సువారి

వచ్చిన కోడలు నచ్చింది

-చిత్రియా రిలీజ్-

టైరురీట్రెడింగ్ కొత్తపళ్లు కట్టించుకోడం వంటిది

నిపుణులే మీకు చిర సంతృప్తిని కలిగిస్తారు

నేడు క్రొత్త టైరులకు ఎద్దడి. మీ ప్రస్తుత టైరులను టివియస్ వారిచే రిట్రెడ్ చేయించి కల్పసిద్ధిని పొందించండి.

టివియస్ రీట్రెడ్‌లు కొత్త టైరుల మైలేజీని ఇస్తాయి

ఇంతకంటే-ఒక క్రొత్త టైరు వెలకు మూడు ట్రక్కు టైరులను రిట్రెడ్ చేయించుకోవచ్చు

టివియస్ వారు ఉపయోగించే దట్టమైన రబ్బరు అదనపు మైలేజీని ఇస్తుంది.

పైరు కోరలు-ఇతర దెబ్బలు ప్రత్యేక యంత్రాలమీద శాస్త్రీయ పద్ధతిలో జరపబడతాయి. ఈ విధానం దగ్గర దగ్గర మొదటి శక్తివంతా తిరిగి కలిగిస్తుంది.

అతుకులు లేకుండా పూర్తి వర్తులము లో రిడ్.



"కామెల్‌బ్యాక్" (రిట్రెడ్ రబ్బరు) సాధారణ ఉష్ణోగ్రతలకు చెడిపోతుంది. టివియస్‌లో దానిని ఎయిర్ కండిషన్డ్ గదులలో ఉంచుతారు.

టివియస్ వారు రీట్రెడ్ చేసిన పదరన్ రోడ్‌సేవ్ స్టేషనులకు రానుపోను రవాణా చార్జీలు లేకుండా మీ టైరులు మీకు అందజేస్తారు.

గమనించండి సకాలంలో చేయిస్తే మీరు మీ టైరును మమ్మారు రిట్రెడ్ చేయవచ్చు. ట్రెడ్ అరిగి నున్నగా అయినే రిట్రెడ్ చేయించండి.

TVS సుందరమ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్
(టివిఎస్ యూనిట్)
పుదుక్కోటై - మద్రాసు.

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by Sri Radha Krishna at The Andhra Patrika Press 6 & 7 Thambu Chetty St. Madras-1. Editor: S. Sambha Prasad. Phone: Madras 2544 & 21747; Hyderabad 5703.